

నిష్పక్షపాతం.. సత్యనిష్ఠ..
అంకితభావం..
ప్రజల మేలు కోసం చూపే తెగువ
పత్రికలకు అవశ్యం.

# ఆంధ్రపత్రిక

స్వాతంత్ర్య సమరానికి అక్షరాయుధాలు అందించిన ఏకైక దినపత్రిక - స్థాపితం 1914

విజయవాడ సంపుటి : 60 సంచిక : 338 • పేజీలు : 12 • శుక్రవారం 30 ఆగస్టు 2024 • వెల : రూ. 5.00 Published from : Vijayawada| Visakhapatnam |Srikakulam | Rajahmundry|Kurnool|Guntur|Ongole| Nellore Tirupati


- ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సిటీగా అమరావతి
- అందుకు అనుగుణంగా రాజధాని లోగో రూపకల్పన
- అమరావతి అంటే దేవతల రాజధాని
- ఆ దిశగా ప్రణాళికలు రూపొందించాలి
- పనుల విషయంలో ఎక్కడా రాజీవద్దు
- 90 రోజుల్లో సీఆర్డీఏ కార్యాలయ నిర్మాణం పూర్తి కావాలి
- రాజధాని ప్రాంతంలో త్వరితగతిన జంగిల్ క్లియరెన్స్ పనులు పూర్తి చేయాలి
- రాజధానిలో ఎటు చూసినా సాంకేతిక సౌలభ్యత ఉట్టిపడాలి
- అమరావతిలో ఇంకా 3,550 ఎకరాలు సేకరించాల్సి ఉంది
- సెప్టెంబర్ 15లోగా అమరావతి రైతులకు వార్షిక కౌలు చెల్లిస్తాం



# వేగంగా రాజధాని పనులు జరగాలి

## ఉన్నతస్థాయి సమీక్షలో సిఎం చంద్రబాబు నాయుడు ఆదేశం

**అమరావతి,ఆగస్టు 29 (ఆంధ్రపత్రిక):** ఏపీ రాజధాని అమరావతిని ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ సిటీగా తీర్చిదిద్దాలని.. ఆ దిశగా ప్రణాళికలు రూపొందించాలని సీఎం చంద్రబాబునాయుడు అధికారులను ఆదేశించారు. రాజధాని అమరావతిపై పురపాలక శాఖ మంత్రి నారాయణ, సీఆర్డీఏ అధికారులతో ఆయన గురువారం సచివాలయంలో సమీక్ష నిర్వహించారు. ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ గుర్తుకు వచ్చేలా అమరావతి లోగో ఉండాలని.. రాజధాని పేరులో ఆంగ్లంలో మొదటి అక్షరం చివరి అక్షరం కలిసేలా ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ సిటీ మిగతా 7లో

# 3 ఆడియోలు బయటకు!

- కోల్‌కతా వైద్యవిద్యార్థిని హత్యాచార ఘటన..
- ఆసుపత్రి సిబ్బంది తీరు ఆది నుంచీ అనుమానాస్పదమే..
- ఆసుపత్రి సిబ్బంది..వాస్తవాలను దాచేందుకు యత్నాలు
- 30 నిమిషాల్లో మూడు సార్లు ఫోన్..3 రకరకాల సమాధానం
- సీబీఐ చేస్తున్న దర్యాప్తులోనూ సహకరించని ఆసుపత్రి సిబ్బంది
- ప్రస్తుతం వైరల్‌గా మారిన మూడు ఆడియో క్లిప్పులు..




**కోల్‌కతా,ఆగస్టు 29 :** వైద్యవిద్యార్థిని హత్యాచార ఘటనలో ఆర్‌జీ కర్ ఆసుపత్రి సిబ్బంది స్పందించిన తీరు ఆదినుంచి అనుమానా స్పదంగానే ఉన్నట్లు తెలుస్తోంది. విద్యార్థిని హత్యకు గురైన తర్వాత ఈ విషయాన్ని కుటుంబీకులకు చెప్పేందుకు ఫోన్ చేసిన ఆసుపత్రి సిబ్బంది.. వాస్తవాలను దాచేందుకు యత్నించినట్లు కనిపిస్తోంది. తమ కుమార్తెకు ఏమైందని మిగతా 7లో

# ఓటుకు నోటు కేసు..

## - కేసు బదిలీని కొట్టేసిన సుప్రీంకోర్టు



**న్యూఢిల్లీ,ఆగస్టు 29 :** ఓటు నోటు కేసును మధ్యప్రదేశ్‌కు బదిలీ చేయాలన్న బీఆర్ఎస్ నేత జగదీష్ రెడ్డి పిటిషన్‌ను సుప్రీంకోర్టు తిరస్కరించింది. కేసు విచారణ తెలంగాణ నుంచి మధ్యప్రదేశ్‌కు బదిలీ చేయాలని కోరుతూ చాలా రోజు క్రితం జగదీష్ రెడ్డి సుప్రీంకోర్టులో పిటిషన్ వేశారు. పిటిషన్‌పై విచారణ మిగతా 7లో

# త్వరలో 'భారత్ డోజో యాత్ర'

## - రాహుల్ గాంధీ మరో యాత్రకు సిద్ధం



**న్యూఢిల్లీ,ఆగస్టు 29 :** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ మరో యాత్రకు సిద్ధమయ్యారు. గతేడాది సార్వత్రిక ఎన్నికలకు ముందు భారత్ జోడో న్యాయ యాత్ర చేసిన రాహుల్..త్వరలో భారత్ డోజో యాత్ర చేసేందుకు సిద్ధమయ్యారు.ఈ మేరకు ఆయన ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. మార్షల్ ఆర్ట్సులో శిక్షణనిచ్చే కేంద్రాలను డోజో అని పిలుస్తారు.ఈ సందర్భంగా.. 'గత ఏడాది భారత్ జోడో మిగతా 7లో

# ఆఫ్ఘనిస్తాన్‌లో భూకంపం

## - తీవ్రత 5.7గా నమోదు..భారత్‌లోనూ ప్రకంపనలు



**న్యూఢిల్లీ,ఆగస్టు 29 :** ఉత్తర భారతదేశంలోని పలు రాష్ట్రాల్లో భూ ప్రకంపనలు సంభవించాయి. ఆఫ్ఘనిస్తాన్ లో భూకంపం కారణంగా.. పాకిస్తాన్, ఉత్తర భారతదేశంలోని చాలా ప్రాంతాలలో ప్రకంపనలు మిగతా 7లో

# కొత్త మద్యం పాలసీకు రూపకల్పన

- ఐదుగురు మంత్రులతో కేబినెట్ సబ్ కమిటీ
- కేబినెట్ సబ్ కమిటీని నియమిస్తూ ప్రభుత్వం నిర్ణయం



**అమరావతి, ఆగస్టు 29 (ఆంధ్రపత్రిక):** ఏపీలో మద్యం పాలసీ రూపకల్పనకు కేబినెట్ సబ్ కమిటీని నియమిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఐదుగురు మంత్రులతో మద్యం విధానంపై కేబినెట్ సబ్ కమిటీ ఏర్పాటైంది. ఈ కమిటీలో సభ్యులుగా మంత్రులు కొల్లు రవీంద్ర, మిగతా 7లో

# బెదిరించి భూములు దోపిడీ



- భూ కుంభకోణాలపై సిసోడియా నివేదిక
- ఆర్టిఫియల్ ఇంటిలిజెన్స్ కేంద్రంగా విశాఖ
- విశాఖలో మంత్రి నారా లోకేశ్ వెల్లడి

7లో

# చట్టం ముందు అందరూ సమానమే..

- అక్రమ కేసులు బనాయించి వేధించిన వారిపై చర్యలు - ఎంతటి వారు ఉన్నా చట్టపరంగా శిక్షిస్తాం.. - సినీ నటి జత్వాని కేసుపై హోంమంత్రి స్పందన



**అమరావతి,ఆగస్టు 29 (ఆంధ్రపత్రిక):** అక్రమంగా కేసులు బనాయించి వేధించిన వారిపై చర్యలు తప్పవని ఆంధ్రప్రదేశ్ హోంశాఖ మంత్రి అనిత హెచ్చరించారు. ముంబయి మిగతా 7లో

# ఏపి రాజకీయాల్లో కలకలం

- ముంబైకి చెందిన నటి కేసు..
- విచారణకు కమిషన్ ఏర్పాటు
- వాస్తవాలు నిగ్గుతేల్చాలని ఆదేశాలు జారీ




**విజయవాడ,ఆగస్టు 29 (ఆంధ్రపత్రిక):** ముంబైకి చెందిన హీరోయిన్ కాదంబరీ జెత్వానీ పై పోలీసులు చేసిన వేధింపుల వ్యవహారం ఏపీ రాజకీయాల్లో అత్యంత మిగతా 7లో

# బిల్లుల చెల్లింపులో అవకతవకలు

- మంత్రి అనుమతి లేకుండానే బిల్లుల చెల్లింపు
- జగన్ ప్రభుత్వ హయాంలో నిర్వాకంపై ఆరా
- తప్పు చేసిన వారిపై చర్యలు ఉంటాయి..
- లెక్కలు తేయాలని ఆదేశించిన ఆర్థికమంత్రి కేశవ్..



**అమరావతి,ఆగస్టు 29 (ఆంధ్రపత్రిక):** వైకాపా హయాంలో ఆర్థికశాఖ మంత్రి ఆమోదం లేకుండా జరిగిన బిల్లుల చెల్లింపుపై మిగతా 7లో

# వైసిపికి ఇద్దరు ఎంపీలు రాజీనామా



- రాజ్యసభకు మోపిదేవి,బీద మస్తాన్‌రావు రాజీనామా
- ఛైర్మన్ దన్‌కడ్‌ను కలిసి రాజీనామాలు సమర్పణ
- పార్టీకి కూడా రాజీనామా చేస్తున్నట్లు ప్రకటన
- స్వచ్ఛందంగా మా పదవులను వదులుకున్నాం
- త్వరలోనే టిడిపిలో చేరుతామని వెల్లడి..

**న్యూఢిల్లీ,ఆగస్టు 29 :** రాజ్యసభ సభ్యత్వానికి వైకాపా ఎంపీలు మోపిదేవి వెంకటరమణ, బీద మస్తాన్‌రావు రాజీనామా చేశారు. ఢిల్లీలో రాజ్యసభ ఛైర్మన్ జగదీప్ దన్‌కడ్‌కు రాజీనామా పత్రాలు సమర్పించారు. వైకాపాకు కూడా రాజీనామా చేస్తున్నట్లు వారు మిగతా 7లో

# ఆ అపోహలు నమ్మొద్దు

- సామాన్య భక్తులకు మేలు చేసే విధంగా లడ్డూ విక్రయ విధానం
- లడ్డూ విక్రయ విధానంలో ఎలాంటి మార్పు లేదు
- తితిదే అదనపు ఈవో వెంకయ్య చౌదరి



**తిరుమల,ఆగస్టు 29 (ఆంధ్రపత్రిక):** శ్రీవారి లడ్డూ ప్రసాదం విక్రయ విధానంపై కొన్ని మీడియా ఛానళ్లు దుష్ప్రచారం మిగతా 7లో

# ఎపిలో పింఛన్‌దారులకు శుభవార్త



- 31నే పింఛన్లు పంపిణీ..1వ తేదీ ఆదివారం రావడంతో ఈ నిర్ణయం
- పింఛన్‌దారులకు ఇబ్బంది కలగకుండా చూడటమే ప్రభుత్వ విధి
- పెన్షన్ తీసుకోని వారు ఉంటే వారికి 2న పెన్షన్ ఇవ్వడం ఇస్తాం..
- ఈ రెండు రోజుల్లో ఏదో ఒక రోజు పెన్షన్ తీసుకునే అవకాశం

**అమరావతి,ఆగస్టు 29 (ఆంధ్రపత్రిక):** పింఛనుదారులకు ఏపీ ప్రభుత్వ శుభవార్త తెలిపింది. ఈ నెల 31వ తేదీ నాడే పింఛ నుదారులకు పింఛన్లు పంపిణీ చేయనున్నట్లు ప్రకటించింది. సెప్టెంబర్ 1వ తేదీ ఆదివారం రావడంతో వృద్ధాప్య, వితంతువు, ఇతర పింఛన్లను ఈ మిగతా 7లో



ఒరులేయవి యొనరించిన నరవర యప్రియము తన మనంబున కగు దా నొరులకు నవి సేయకునికి పరాయణము పరమ ధర్మపథములకెల్లన్

# ఆంధ్రపత్రిక

వ్యవస్థాపకులు: దేశోద్ధారక విశ్వదాత శ్రీ కాశీనాథుని నాగేశ్వరరావు పంతులు


# రాబోయే 30ఏళ్ళలో !

భూతాపం కారణంగా తీవ్రమైన కరువును ఎదుర్కోవాల్సిన దేశాలలో భారత్ కూడా ఉంది.రాబోయే 30 ఏళ్ళల్లో ఈ తీవ్రత మరింతగా పెరుగుతూ ఉంటుందని శాస్త్రవేత్తలు అంచనా వేస్తున్నారు. భారతదేశంలోని 50 శాతం మందిపైకరువు బరువు పడే సూచనలు కనిపిస్తున్నాయి.భూతాపం 3డిగ్రీల సెల్సియస్ పెరిగితే చాలుభారీ మూల్యాన్ని చెల్లించుకోవాల్సి వస్తుందని నివేదికలు చెబుతున్నాయి.1.5 డిగ్రీల సెల్సియస్ పెరిగినా పరిణామాలు తీవ్రంగానే ఉండనున్నాయి.ముఖ్యంగా వ్యవసాయభూమి దాదాపు సగానికి పైగా కరువుక్షేత్రంగా మారిపోతుందని పరిశోధకులు చెబుతుంటే ఒళ్ళు గగుర్పొడు స్తోంది.ప్యారిస్ ఒప్పందంలో చెప్పినట్లుగా ఉష్ణోగ్రతలను పారిశ్రామిక యుగం నాటికి తీసుకురాగలిగితే చాలా వరకూ ముప్పును తప్పించుకో గలుగుతాం.ఆచరణలోఅది జరిగేపనేనా? అన్నది పెద్దప్రశ్న. భూమి వేడెక్కిపోతోందిరా! బాబూ..అంటూ శాస్త్రవేత్తలు నెత్తినోరు మొత్తుకుంటూనే ఉన్నారు.పర్యావరణ పరిరక్షణకైఎప్పటి నుంచో ఎన్నో ఉద్యమాలు జరుగుతున్నాయి.అంతర్జాతీయ వేదికలపై దేశాధినేతలు కలుసుకున్నప్పుడల్లా చర్చించే అంశాల్లో ఇదొకటి.ఉపన్యాసాలు, ఒప్పందాలు,నినాదాలు తప్ప అంతటా ఆచరణ శూన్యం.భూమి వేడెక్కిపోతున్న ప్రభావంతోశీతోష్ణస్థితుల్లో తీవ్రమైన మార్పులు చోటుచేసు కుంటున్నాయి.ఈ ఉష్ణోగ్రతలను కొలవడం ద్వారా దుష్ప్రభావాలను ఎప్పటికప్పుడు అంచనా వేస్తు న్నారు.ఆ వివరాలను సంబంధిత విభాగాలు ప్రపంచానికి తెలియజేస్తూనే ఉన్నాయి.వాతావరణంలో మార్పులు చేర్పులు అన్నది అనాదిగా జరిగే పరిణామం.శీతోష్ణస్థితుల ప్రభావం ప్రపంచంపై,మానవుల మనుగడపై ఎంతో శక్తివంతంగా పనిచేస్తూ ఉంటుంది.ముఖ్యంగా,20 వ శతాబ్దం మధ్యకాలం నుంచీ ఉష్ణోగ్రతల్లో పెరుగుదల అసాధారణ స్థితికి చేరిపోయింది.ఈ ప్రభావంతో రుతువుల ప్రయాణం కూడా గతితప్పింది.అకాల వర్షాలు,ప్రకృతి భీభత్సాలు, కరువుకాటకాలు,వింత వింత జబ్బులు అన్నింటికీ భూమి వేడెక్కిపోవడమే ప్రధాన కారణం.పారిశ్రామికం వెర్రితలలు వేసి,ఆర్థిక స్వార్థం ప్రబలి,హరిత చైతన్యం అడుగంటడం వల్ల అనర్థాలు జరుగుతున్నాయి.ఆరోగ్యకరమైన అభివృద్ధికి అవరోధాలు పెరుగుతున్నాయి.కార్బన్ డై ఆక్సైడ్,మీథేన్,నైట్రస్ ఆక్సైడ్ వంటి గ్రీన్ హౌస్ వాయువుల ఉద్గారమేకొంప ముంచుతోంది.భూమి వేడెక్కిపోవడం వల్ల ఏర్పడుతున్న పరిణామాలు విస్తృతంగా ఉంటాయి.సముద్ర మట్టాలు పెరిగిపోవడం, మహా సముద్రాల ఆమ్లీకరణం,అడవులు మండిపోవడం,అనేక జాతులు అంతరించిపోవడం, పంటల దిగుబడి తగ్గిపోవడం, ఆహారకొరత చుట్టుముట్టడం మొదలైన ఎన్నో దుష్పరిణామాలు సంభవిస్తున్నాయి.సముద్ర తీర ప్రాంత వాసులుఖాళీ చేసి వేరే ప్రాంతాలకు కూడా తరలిపోవాల్సి వస్తుంది.భూతాపాన్ని అడ్డుకోవడం అందరి సమిష్టి బాధ్యత.ప్రభుత్వాలు, పారిశ్రామిక వర్గాలు,ప్రజలు అందరూ కలిసి రంగంలోకి దిగాలి. ఒక్కమాటలో చెప్పాలంటేఈ దుస్థితికి కారణం మనిషి.మనిషిలోని స్వార్థ చింతన, బాధ్యతా రాహిత్యం,రేపటి పట్లఏ మాత్రం స్పృహ లేకపోవడంఈ దుస్థితికి చేర్చాయి.ఐక్యరాజ్యసమితి ఆ మధ్య నిర్వహించిన సమావేశంలోనూ ఈ అంశం బలంగానే చర్చకు వచ్చింది. ఉద్గారాలను పెద్దఎత్తున తగ్గించాలి.భూతాపాన్ని 2 డిగ్రీల సెల్సియస్ కన్నా తక్కువకు పరిమితం చేయాలని 2016లో పారిస్ లో ఒప్పందం జరిగింది.ఈ ఏడెనిమిదేళ్లలో తగ్గకపోగా మరింత పెరిగింది.భూమిని,వనరులను వాడుకొనే విధానంలో పెను అనారోగ్యకరమైన విధానాలు వచ్చాయి. నివాసయోగ్య భూమి –అటవీ భూమి మధ్య ఉన్న నిష్పత్తులు మారిపోయాయి. వ్యవసాయభూమిని వాడుకోవడంలోనూ మార్పులు వచ్చాయి.వ్యవసాయం కంటే మిగిలిన వాటికి ఆ భూమినివాడే సంస్కృతి పెరిగిపోయింది.పర్యవసానంగా అటవీ భూమి, వ్యవసాయ భూమి తగ్గిపోయింది.కొన్ని రసాయనాల సమ్మేళనం మేఘాలను కూడా ప్రభావితం చేస్తున్నాయి.భూమికి చేరే సూర్యకాంతి పరిమాణంలో కూడా తగ్గుదల మొదలైంది.దీనిని'గ్లోబల్ డిమ్మింగ్ ' అంటారు.భూమికి సూర్యుడే ప్రధానమైన శక్తి.ఆ వనరులు తగ్గిపోవడం అత్యంత ప్రమాదకరం.ఇప్పటికైనా మేలుకోవాలి.గ్రీన్ వాయివులను తగ్గించుకోవాలి. సౌరశక్తి,పవన శక్తిని ఎక్కువగా సద్వినియోగం చేసుకోవాలి.కార్బన్ వాడకాన్ని తగ్గించడం ఎంత ముఖ్యమో,అడవులను పెంచడం అంతకంటే ముఖ్యం.పబ్లిక్ రవాణా విధానంలో చాలా మార్పులు రావా లి.కార్లు మొదలైన వాహనాల వాడకం తగ్గించి, నడక, సైకిళ్ల వాడకం పెంచమని నిపుణులు సూచి స్తున్నారు.భూతాపం వల్ల 2030 నాటికి మరో 12 కోట్ల మందికి పైగా ప్రజలు పేదరికంలోకి వెళ్ళనున్నారని నివేదికలు చెబుతున్నాయి.వాతావరణాన్ని మనకు అనుకూలంగా మలుచుకోవడంలో ఆరోగ్యకరమైన విధానాలను పాటిస్తే ఉధృతి తీవ్రత తగ్గుముఖం పడుతుంది.ప్రకృతిని గౌరవిస్తే,అది మనల్ని కాపాడుతుంది.

# ఎ.పి. కోమల



చక్కని కీర్తన ఎంచుకున్నావు తల్లీ.బాగా పాడావు.కానీ...ఆ మొదటి చరణంలో 2వ లైను ఇంకోసారి పాడుతల్లీ... అన్నారు పాడుతా తీయగా లో ఎస్.పి.బాలసుబ్రహ్మణ్యం గారు, ఆ అమ్మాయిని ఉద్దేశించి. ఆ పాప మళ్ళీ పాడింది.చూడమ్మా...ఆ పదం అలా విడి విడిగా పాడటం వల్ల...దాని అర్థం మారిపోతుంది. కలిపి పాడాలి..... అన్నారు ఎస్.పి.బి. గారు.మా గురువు గారు ఇలాగే నేర్పించారు......అని ఆ పాప మెల్లగా అన్నది.అవునండి.ఆ కీర్తన లో ఆ లైను అలాగే పాడాలి. లేకపోతే స్వరబద్ధం కాదు. స్వరాన్ని బట్టి సాహి త్యం గాని...సాహిత్యం బట్టి స్వరాలు మారవు రాగాలాపనలో. అన్నారు జడ్జి గా వచ్చిన సంగీత స్రష్ట ఏ.పి.కోమల గారు.ఎస్.పి.బి.గారు... సర్దుకుని ...ఇలాంటి సంగీతజ్ఞులు మన మధ్య ఉండటమనేది మన పూర్వజన్మ సుకృతమే అనుకోవాలి.అసలు ఇలాంటి సంగీతజ్ఞుల కు సమకాలీ కులమని చెప్పుకునేందుకు గర్వ పడాలి. అమ్మా శిరసు వంచి పాదాభివందనం చేస్తున్నాను. శభాష్ పాపా...గాడ్ బ్లెస్ యు తల్లీ....అనేశారు!సినిమా సంగీతం –జానపద సంగీతం –సంప్ర దాయ కర్ణాటక సంగీతం... వీటిలో ఏది గొప్పదంటే ఖచ్చితంగా చెప్పలేము. దేని గొప్ప దానిది.సినిమా పాటలు....చెవులకింపుగా సాగాలి. భావ ప్రకటన ముఖ్యం. సందర్భానుసారం – అర్థానుసారం సూటిగా గుండెను మీటాలి.దానికి స్వర మాధుర్యం ఉంటే సరిపోద్ది. రాగాలు తెలియక్కరలేదు. అనురాగాలు – అనుభూతులు తెలిస్తే చాలు.కర్ణాటక సంగీతం –శాస్త్ర బద్ధం – స్వర బద్ధం – ఖచ్చితత్వం కోరుకుంటుంది.తర తరాలుగా వస్తున్న సంప్రదాయాల పరిధి లోనే ఉంటుంది.ఎవరైనా సరే ఏదో ఒక దాన్ని ఎంచుకోవాలి...సాధించేందుకు.2 పడవల్లో కాలు పెట్టి పయనించడం కష్టం.దీనికి మినహాయింపు ఎవరైనా ఉన్నారా అంటే కె.జె.ఏసుదాస్ కె.ఎస్. చిత్రల పేర్లు చెప్పాలి.రెండు రంగాల్లో అభివృద్ధి సాధించి అద్భుతమైన సెలెబ్రెటీలైనారు.కర్ణాటక సంగీతం లో ఉన్న మాధుర్యం అలవాటైనవారు... సినిమాల లో పాడాలన్న ఆసక్తి కూడా చూపరు ఎక్కువ శాతం. కళైమామణి ఆర్కాట్ పార్థసారథి కోమల. కోమల మద్రాసులోని తిరువళ్ళికేనులో... పార్థసారథి, లక్ష్మిలకు పుట్టి.... మూడేళ్ళ వయసులోనే పాటలు పాడటం ప్రారంభించిన కోమలకు...ఒక తెలిసిన వ్యక్తి రేడియోలో పాడే అవకాశం ఇచ్చింది.అదే సమయంలో రేడియోలో నాదస్వరం వాయించటానికి రాజమండ్రి నుండి మద్రాసు వచ్చిన గాడవల్లి పైడిస్వామి ఆమె పాటను విని, ఆనందపడి, కోమలిని తనతో పాటు రాజమండ్రి తీసుకువెళ్ళి అక్కడ శాస్త్రీయ సంగీతంలో శిక్షణ ఇచ్చాడు. జన్మతః తమిళురాలైనా... కోమల సంగీతం నేర్చుకున్నది తెలుగుదేశంలోనే.తొలిసారిగా ఒరిస్సాలోని బరంపురంలో 1943లో జరిగిన శాస్త్రీయ సంగీత పోటీలో ముత్తుస్వామి దీక్షితార్ కృతి 'శ్రీ గణనాయకం' పాడి వెండిభరిణె గెలుచుకున్నది. ఈ కార్యక్రమానికి వచ్చిన దుర్గాబాయి దేశ్‌ముఖ్ కోమలను ప్రశంసించి మళ్లీ ఆ కృతిని పాడించుకున్నారు.సంగీత అవగాహన ఉండటం వలన 1944లో తొమ్మిదేళ్ళ వయసులోనే ఈమెకు ఆలిండియా రేడియోలో ఉద్యోగం వచ్చింది. రేడియోలో ప్రసారమయ్యే గానలహరి కార్యక్రమంలో విద్యార్థినిగా పాల్గొనేది. అక్కడ పనిచేస్తుండగా సినిమాల్లో పాడే అవకాశం వచ్చింది. కోమల ప్రయాగ నరసింహశాస్త్రి సిఫార్సుతో 1946లో చిత్తూరు వి.నాగయ్య తీసిన 'త్యాగయ్య'లో తొలిసారిగా సినిమా పాట పాడింది. ఆనందభైరవి రాగంలో 'మధురానగరిలో చల్లనమ్మ' అనే ఈ పాటకు ఆమె 250 రూపాయల పారితోషికం అందుకున్నది. ఆలిండియా రేడియోలో ఉద్యోగ జీవితాన్ని ప్రారంభించిన కోమల 1995లో పదవీ విరమణ పొందింది.తమిళంలో ఆదరణ ఎక్కువ. వారి వాయిస్ తమిళం వారికి బాగా నప్పేది....నచ్చేది.సరియా మాతో సమరాన నిలువ గలడా పాట దీపావళి చిత్రం లోది. ఈ పాట వారు పాడిన తీరు....సావిత్రి గారి నటన అమోఘం.ఇక పదములె చాలు రామా.....పాట కూడా అద్భుతంగా ఉంటుంది...బంగారు పంజరంలో.అంతటి సంగీతజ్ఞురాలు ఏ.పి.కోమల గారు మన తెలుగు లో పాడిన పాటలు తక్కువే ఐనా...తమిళం, మళయాళం లలో ఎక్కువ పాటలు పాడారు.విశేషించి...కచేరీలు ఎక్కువగా చేసే వారు...నెచ్చెలులు పి.లీల, జిక్కి జమునా రాణిలతో కలసి.ఎపి కోమల గారు ఈ ఏడాదే ఏప్రిల్ 26 న తనువు చాలించారు.వారు పాడిన కొన్ని చిత్రాలు బంగారు పంజరం,భూకైలాస్,శాంతి నివాసం, దీపావళి, చంద్రహారం, అల్లవుద్దీన్ అద్భుత దీపం,త్యాగయ్య,భట్టి విక్రమార్క,పరమానందయ్య శిష్యుల కథ.

సేనాధిపత్యం రమేష్

# చట్టసభల్లో మహిళా భాగస్వామ్యం పెరిగేదెప్పుడు?

ఒక దేశ ప్రగతి పురోగతి స్త్రీ పురుష సమానత్వం పై ఆధారపడి ఉంటుంది.మానవ వనరుల్లో సగ భాగమైన మహిళలకు ప్రాధాన్య మిస్తున్న దేశాలు ఆర్థికంగా సామాజికంగా అభివృద్ధి చెంది అగ్రస్థానంలో నిలిచాయి. స్త్రీ 'పురుష అసమానతలు ఎక్కువగా వున్న దేశాలు ఆర్థికంగా సామాజికంగా 'సాంస్కృతి కంగా ఆశించిన మేరకు అభివృద్ధి చెందలేదు.ప్రపంచ ఆర్థిక ఫోరం లింగ సమానత్వ సూచీ భారత దేశంప్రపంచ ఆర్థిక ఫోరం 2022 నివేదిక ప్రకారం ప్రపంచం లోని లింగ సమా నత్వ సూచీలో భారత దేశం 146 దేశాల్లో 135 వ స్థానంలో నిలిచింది. స్త్రీ 'పురుష సమానత్వం కోసం నాలుగు ప్రధాన అంశాలు తీసుకొని అంచనా వేశారు 1) ఆర్థిక బాగస్వామ్యంలో 143 వ స్థానం 2)రాజకీయ సాధికారిత అధికారం లో 48వ స్థానం 3)విద్యాభ్యాసంలో 107 వ స్థానం నిలిచిన భారత దేశం 4)వైద్య రంగములో అట్టడుగు 146వ స్థానములో వుంది. సమానత్వ సూచిలో 135. వస్థానములో ఉన్న మనదేశం కంటే కేవలం 11 దేశాల మాత్రమే మన కంటె వెనుక బడి ఉన్నాయి. మన పొరుగు దేశమైన బంగ్లాదేశ్ 'నేపాల్ లాంటి చిన్న దేశాలు స్త్రీ' పురుష సమానత్వంలో మనకంటే ముందు ఉన్నాయి. లోకసభ మహిళా సభ్యులుమన దేశంలో లోసభలో 543 పార్ల మెంట్ సభ్యులు ఉంటే మహిళా సభ్యులు లోకసభలో 81 మంది రాజ్యసభలో 29మంది మహిళాఎం'పిలు వున్నారు.మొ త్తం మహిళా సభ్యులు14.9 శాతం మాత్రమే వున్నారు. మొదటి లోకసభలో మహిళా ఎం' పి ల సంఖ్య22 కాగా ప్రస్తుత లోకస భలో మహిళా ఎంపి లసంఖ్య 81మాత్రమే వుంది.మాటలకే పరిమితమైన మహిళా సాధికారిత అధికార పార్టీ ప్రతిపక్ష పార్టీలు మహిళా సాధికారితను మాటలకే పరిమితం చేశాయి . శుష్క వాగ్దానాలు శూన్య హస్తాలతో మహిళా ప్రాతినిధ్యం పెంచడానికి కృషి చేయలేదు.శాసన నిర్మాణం స్త్రీల భాగస్వా మ్యం శాసన నిర్మాణ వ్యవస్థలో స్త్రీల భాగస్వామ్యం అతి తక్కువగా వుంది. మన పార్లమెంట్ ఉభయ సభల్లో మహిళా ఎం 'పి ల వాటా 15 శాతం లోపే వుంది .ప్రస్తుత లోకసభలో 81 మంది రాజ్య సభలో 29 మంది మహిళా ఎంపిలున్నారు. దేశ వ్యాప్తంగా అన్ని రాష్ట్రాల అసెంబ్లీలలో మహిళా ఎమ్మెల్యే సగటు సంఖ్య 8 శాతం లోపే వుంది. తెలంగాణ ఏర్పడిన తొలి కేబినెట్లో ఒక్క మహిళా మంత్రి లేరు. ప్రస్తుత ఇద్దరు మహిళా మంత్రులు ఉన్నారు.ఇటీవల గుజరాత్' హిమాచల్ ప్రదేశ్ ఎన్ని కల్లో ఇదే కథ పునరావృతమైంది .మహిళా రిజర్వేషన్స్ బిల్లు మరో సారి పార్లమెంట్లో ప్రవేశ పెట్టాలని సుప్రీంకోర్టులో ప్రజా ప్రయోజన వ్యాజ్యం దాఖలైంది .తాజా పరిణామాలు చట్టసభల్లో స్త్రీల ప్రాతినిధ్యం మహిళా రిజర్వేషన్ మీద చర్చకు దారితీ సాయి.న్యాయ శాఖ మంత్రి లోకసభలో వెల్లడించిన గణాంకాలు రాజకీయ పార్టీల చిత్తశుద్ధిని ప్రస్ఫుటం చేశాయి .ఆకాశంలో సగం అవకాశాల్లో సగం అనే నినాదం నినాదంగా నే మిగిలిపోయింది? స్త్రీలు పురుషులతో సమానంగా అభివృధి చెందడం లేదు.అన్ని రంగాలలో స్త్రీ పురుష వివక్ష రాజ్యమేలు తుంది.చట్ట సభల్లో మహిళా బిల్లు అనవస జాప్యం జనాభాలో సగ బాగం వున్న మహిళలకు చట్ట సభల్లో 33 శాతం రిజర్వే షన్స్ చట్టం చేయడానికి రాజకీయ పార్టీల నేతలు మీన మేశాలు లెక్కిస్తూ తీవ్ర జాప్యం చేస్తున్నారు. మహిళలకు ఒక సారి సీట్లు రిజర్వ్ చేస్తే శాశ్వతంగా తమకు అధికారం దక్కదన్నభావన మహిళా బిల్లు ఆమోదం గాకుండా అడ్డు పడుతుంది.1996 లోనే మహిళా రిజర్వేషన్ బిల్లు పార్లమెంట్లో ప్రవేశ పెట్టారు .అనేక పరిణామాలు అపరిమిత ఆలస్యం తర్వాత2010 లో బిల్లును రాజ్యసభ ఆమోదించింది. నాటి లోకసభ కాల పరిమితి తీరిపోవడంతో ఆ బిల్లు అమలుకు నోచుకోలేదు.ఇటీవల కాల ములో మహిళా బిల్లు పార్లమెంట్లో ప్రవేశ పెట్టాలని డిమాండ్ పెరిగింది. లింగ సమానత్వం ద్వారా స్త్రీ' పురుషుల కు సమ న్యాయం కలిపించడానికి కట్టుబడిన కేంద్ర ప్రభుత్వం పార్లమెం ట్లో బిల్లు తేవడానికి పార్టీల మధ్య ఏకాభిప్రాయం అనే సాకుతో ఆలస్యం చేయడం గమనార్హం.రాజకీయ పార్టీలు మహిళలకు టికెట్ల కేటాయింపులో ధంద్వ వైఖరి మహిళా సాధికారిత సాధనకు కట్టుబడి వున్నామని మహిళా సంక్షేమమే మానవ సంక్షేమమని చట్ట సభల్లో మహిళా రిజర్వేషన్ బిల్లు ప్రవేశ పెడతామని ఎన్నికల మేనిఫెస్టోల్లో అన్ని రాజకీయ పార్టీలు ప్రకటించి మహిళలకు ఉచిత విద్య 'బాలికలకు ఉచితంగా సైకిల్లు ఇవ్వడం కంప్యూటర్' లాప్టాప్ లు ఇవ్వడం ఉచితాల ప్రకటనల్లో పోటీ పడుతున్న రాజకీయ పార్టీలు మహిళలకు వెనుకబడిన వర్గాల వారికి వారి జనాభా దామాషా ప్రకారం సార్వత్రిక ఎన్నికల్లో టిక్కెట్లు ఇవ్వడంలో నిర్లక్ష్యాన్ని ఉదాసీనత ను సాచివేత వైఖరిని అవలంబించడం శోచనీయం . మహిళకు అందని ప్రజాస్వామిక న్యాయం రాజ్యాధి కారంలో మహిళలకు సమాన వాటా పొందక రాజ్యాంగ పితామహుడు బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశయమైన ప్రజాస్వామిక న్యాయం మహిళలకు వెనుకబడిన వర్గాల వారికి అందని ద్రాక్ష అయ్యిం ది. మహిళలు ఓటుబ్యాంకు అధికార పార్టీ' ప్రతి పక్ష పార్టీలు ఎన్నికల సమయంలో మహిళలను' బి'సి లను "వోటు బ్యాం కుగా 'వాడుకుంటున్నారు. పార్టీలు టికెట్ల కేటాయింపులో అదికార పంపిణీలో మగవాళ్ళకె పెద్దపీట వేస్తున్నాయి.. ప్రాతి నిధ్య ప్రజాస్వామ్యానికి గొడ్డలి పెట్టు దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 సం" రాలైనప్పటికి అమృతోత్షవాలు జరుపుతున్నప్పటికి దేశ జనాభాలో సగబాగమున్న మహిళలకు శాసన నిర్మాణంలో అతి తక్కువ స్థానం ఇవ్వడం. సమంజసం కాదు తక్కువ సంఖ్యలో వున్న వారు అధికారాన్ని చెలాయిస్తూ.అధిక సంఖ్యాకులైన మహి ళలు మరియు వెనుకబడిన వర్గాల వారు రాజ్యాధకారానికి దూరంగా ఉండడం ప్రాతినిధ్య ప్రజాస్వామ్యానికి గొడ్డలి పెట్టు అని సామాజిక 'పాలన 'రాజనీతి వేత్తలు :న్యాయ నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ప్రపంచ దేశాలు మహిళా ప్రాతినిధ్యం 2022 లెక్కల ప్రకారం.అమెరికా' ఐరోపా 'సహారా ఎడారికి 'దక్షిణాన వుండే సబ్ సహారా 'ఆఫ్రికా ప్రాంతాలలో జాతీయ పార్లమెంట్లో ప్రపంచ సగటు 26.2 శాతం కన్నా ఎక్కువే మహిళలుఎం 'పి లు గా వున్నారు.నేపాల్ లో 34 శాతం బంగ్లాదేశ్ 21 శాతం పాకిస్థాన్ 20 శాతం భూటాన్ 17 శాతం మన దేశం కన్న మెరుగుగా ఉన్నాయి.ఆసియా దేశాల్లో 19.2 శాతం అరబ్ దేశాల్లో 18.4 శాతం పసిఫిక్ దేశాల్లో 13.5 శాతం వుంది.మాన దేశం లో 10 నుండి 15 శాతం లోపు మహిళా ఎం 'పిలు వున్నారు.. ప్రపంచం మొత్తం మీద కేవలం రెండు దేశాల్లో మాత్రమే పార్లమెంట్లో 50 శాతం కంటే ఎక్కువ మహిళా ప్రాతినిధ్యం కలిగి వున్నారు.2016జూన్ గణాంకాల ప్రకారం రువాండా దేశంలో 63.8శాతం బోలివియా లో 53.1 శాతం వుండగా 30 శాతం కంటే ఎక్కువ మహిళా ప్రాతినిధ్యం గల.దేశాల సంఖ్య పెరిగింది. రాజకీ యాలలో మహిళల ప్రాతినిధ్యం ఇవ్వడంలో ఇతర దేశాల కంటే మన దేశం చాలా వెనుకబడి వుంది. పురుషులతో సరిసమాన సంఖ్యలో వున్న మహిళలు ఓటు హక్కును పురుషులతో పాటు సమానంగా వినియోగించుకున్నప్పటికి మహిళలకు చట్ట సభల్లో సముచిత స్థానం దొరకడం లేదు. స్థానిక సంస్థల్లో మహిళా రిజర్వేషన్ ఉన్నపటికీ 90 శాతం మగవారే పెత్తనం చెలాయిస్తున్నారు. సతుల స్థానములో పతులు అధికారం చెలాయిస్తున్నారు.మహిళా సాధికారత సాధనకు ప్రభుత్వం తీసుకోవలసిన చర్యలు ప్రభుత్వం రాజకీయ రంగములో మహి ళలను ప్రోత్సహించాలి. అందుకు అనువైన పాలన సామాజిక వాతావరణాన్ని కల్పించాలి.ఎన్నికల్లో పోటీ చేస్తే పురుషుల కన్న మహిళలకే విజయావకాశాలు ఎక్కువ వుంటాయి.మహిళలు పోటీ చేస్తున్న స్థానాలలో ఎన్నికల వ్యయం తక్కువ వుంటుంది. సమాజములో సగ బాగమున్న మహిళలకు చట్టసభల్లో రిజర్వేషన్లు ఇవ్వడం ద్వార మహిళలకు ప్రజాస్వామిక న్యాయం జరుగుతుంది.ప్రాతినిధ్య ప్రజాస్వామ్య లక్ష్యం నెరవేరుతుంది. మహిళలు ప్రజా ప్రతినిధులగా ఎన్నికైతె నేర రహిత రాజకీయాలు అవినీతి రహిత పాలనను అందించ వచ్చు. రాజ్యాంగంలో పొంద పరచిన స్త్రీ 'పురుష సమానత్వం అందరికీ సమాన అవకాశాలు కల్పించబడి సామాజిక 'ఆర్థిక 'రాజకీయ పంపిణీ న్యాయం సిద్ధిస్తుంది.ఎన్నికల కమిషన్ సమగ్ర సంస్కరణలు రాజకీయ పార్టీలు మహిళలకు చట్టసభల్లో కచ్చితమైన శాతాన్ని రిజర్వ్.చేస్తెనే ఆయా పార్టీల గుర్తింపు కొనసాగుతుందనే నిబంధన ఎన్నికల కమిషన్ విధించాలని గిల్ ఫార్ములా సిఫారసు చేసింది.ఈ దిశగా ఎన్నికల కమిషన్ సమగ్ర సంస్కరణలు అమలు చేయాలి.పార్టీలు మహిళలకు సముచిత స్థానం అన్ని రాజకీయ పార్టీలు మహిళలకు చట్టసభల్లో వారి జనాభా దామాషా ప్రకారం టికెట్లు ఇచ్చి వారికి చట్ట సభల్లో సముచిత స్థానం ఇవ్వాలి.పార్టీలు అంతర్గత ప్రజాస్వామ్యాన్ని పాటిస్తూ మహిళలకు పార్టీ పదవుల్లో ప్రాధాన్యత ఇవ్వాలి. ప్రభుత్వం మహిళా సాధికారిత కేంద్ర' రాష్ట్ర ప్రభుత్వాల మంత్రి వర్గములో మహిళలకు స్థానం ఇవ్వాలి . నీతి ఆయోగ్ లాంటి ఉన్నత స్థాయి సంస్థల్లో రాజకీయ నిర్ణయాలలో స్త్రీ పురుషులకు సమాన భాగస్వామ్యాన్ని కలిపించాలి .లింగ వివక్షత స్త్రీ పురుషుల ఉపాధి 'ఉదోగ కల్పనలో వున్న అసమానతలు లింగ 'వివక్షత రూపుమాపాలి.మహిళా సాధికారిత సాధనకు మహి ళలు పనిచేసే ప్రదేశాల్లో అనువైన వాతావరణాన్ని సృష్టించాలి. మహిళల మీద బాలికల మీద జరుగుతున్న హింస అత్యాచా రాలను అరికట్టాలి.స్త్రీలకు పురుషులతో పాటు సమాన హక్కులు కల్పించాలి. ప్రజా జీవితంలో రాజకీయ ఆర్థిక సామాజిక నిర్ణయాలలో శాసన నిర్మాణములో మహిళలకు క్రియ శీల ప్రాతినిధ్యం కల్పించాలి.స్త్రీలకు పురుషులతో పాటునాయ కత్వానికి సమాన అవకాశాలు కల్పించాలి.మహిళా సాధికారిత ద్వారా ఆర్థిక అసమానతలు తగ్గి సుస్తిరాభి వృద్ధి తో కాలుష్య రహిత పర్యావరణ వ్యవస్థ ఏర్పడుతుంది.మహిళలు రాజకీయ పరిజ్ఞానాన్ని పెంచుకోవాలి.మహిళలు నాయకత్వ లక్షణాలు పెంపొం దించుకోవాలి.మహిళలు ఆత్మవిశ్వాసాన్ని పెంచుకోవా లి. పాలనా సంస్థల్లో సహకార ఉద్యమంలో పౌర ఉద్యమాలలో మహిళలు చురుకుగా పాల్గొనాలి.ఎవరో వస్తారని ఏదో చేస్తారని ఆశించి భంగపడకుండ మహిళలు తమ హక్కుల రక్షణ భద్రత సంరక్షణ సంక్షేమ పథకాల మీద చట్టాల మీద అవగాహన చైతన్యం పెంచుకోవాలి. ప్రభుత్వంస్థానిక సంస్థల ప్రత్యక్ష ఎన్ని కల్లో1/3 వంతు సీట్లు మహిళలకు కేటాయిస్తూ ప్రవేశ పెట్టిన చట్టాలు సమర్థవంతంగా అమలు చెయ్యాలి. రాజకీయ పార్టీలు మహిళలకు చట్టసభల్లో టికెట్లు ఇవ్వడానికి పార్టీల పరంగా విధి 'విధానాలు 'నియమ నిబంధనలు ఏర్పాటు చేసుకోవాలి. రాజకీయ పార్టీలు అనుబంధ విభాగాలలో పార్టీల రాష్ట్ర 'జిల్లా స్థాయి ఆఫీస్ భేరెర్లలో మహిళలకు సముచిత స్థానం ఇవ్వాలి. మహిళా చైతన్యమే శ్రీరామరక్షమహిళా సంఘాలు స్వశక్తి మహిళా గ్రూపులు డ్వాక్రా మహిళలు ప్రతి గ్రామ పంచాయితీ స్థాయిలో వున్న తల్లుల సంరక్షణ సంఘాలు పొదుపు సంఘాల ప్రతి నెల జరిగే సమావేశాల్లో మహిళా సాధికారిత సాధన మహిళల రాజకీయాల పట్ల చర్చించి అవగాహన పెంచుకో వాలి.ప్రతి గ్రామంలో మహిళల చేత మద్యపాన నిషేధ కమిటీలు ఏర్పాటు చేసి మద్య రహిత సమాజ నిర్మాణానికి ప్రజలను చైతన్య పరచాలి.మహిళా లోక చైతన్యమే మహిళకు శ్రీరామ రక్ష.మహిళలు వివక్ష మహిళలను కించ పరిచే అన్ని రకాల వివక్షలను రూపుమాపాలి. స్త్రీలను చిన్న చూపు చూసే సమాజ పరిస్థితులు మారాలి. మహిళల పట్ల గౌరవం పెరగాలి.మహిళల పట్ల పురుషుల ఆలోచన వైఖరిలో మార్పురావాలి. మహిళా మానవ నిర్మాత మహిళా మానవ నిర్మాత అనే స్పృహ పెరగాలి. లింగ సమానత్వం సమాన వేతన చట్టం 'గృహహింస చట్టం' వుమెన్ ట్రాఫికింగ్' చట్టం అత్యాచారాల నిరోధ చట్టం' బాల్యవివాహాల నిషేధ చట్టం బాలకార్మిక వ్యవస్థ నిర్మూలన హిందూకోడ్ బిల్లును అమలు చేయాలి'మహిళల పై అత్యా చారాలు 'ఆసిడ్ 'దాడులు అరికట్టాలి. దిశా 'నిర్భయ చట్టం అమలుకు ఫాస్ట్ ట్రాక్కోర్టులు ఏర్పాటు చెయ్యాలి. పోలీస్ సేషన్ లో మహిళా విభాగాన్ని ఏర్పాటు చేసి మహిళ సమస్యల పరిష్కారానికి కృషి చెయ్యాలి.జాతీయ' రాష్ట్ర స్థాయిలో స్వతంత్ర ప్రతిపత్తితో కూడుకున్న" మహిళా కమిషన్స్ "ఏర్పాటు చేసి మహిళా కు సత్వర న్యాయం జరిగే వ్యవస్థను బలోపేతం చెయ్యాలి.జాతీయ మహిళా విధానం 2001 ను అమలు చెయ్యాలి.ఆడ' మగ అనే విచక్షణ పాటించకుండా స్త్రీ పురుషులు ఇద్దరు సమాజ ప్రగతి రథానికి చక్రాలలాంటి.వారని సమాజం భావించాలి. సాంప్రదాయకంగా మహిళలు ఇంటికి ఇంటి వ్యవ హారాలకు పరిమితం కావాలన్న భావన కుటుంబాలు విడనా డాలి. స్త్రీ పురుష సమానత్వం సమాన అవకాశాల కల్పన కుటుంభం నుండే ప్రారంభం కావాలి. నూతన విద్యా విధానం లో లింగ వివక్షత స్త్రీ 'పురుష ' సమానత్వం సమాన అవకా శాల మీద పాఠ్యాంశాలు ప్రవేశ పెట్టీ విద్యార్థి దశలోనే లింగ సమానత్వ సాధనకు ఉపకరించే విద్యా పాలన సంస్కరణలు అమలు చెయ్యాలి.మహిళా విద్యను ప్రోత్సహించాలి.మహిళా సమస్యలు అభివృధి సంక్షేమం మీద సామాజిక ఆర్థిక పాలనా వేత్తల చేత అధ్యయనం పరిశోధన జరగాలి. ప్రభుత్వం యూనివర్సిటీలలో వుమెన్ స్టడీస్ రీసెర్చ్ డెవలప్మెంట్ కేంద్రా లను ఏర్పాటు చేసి పరిశోధనకు బడ్జెట్లో నిధులు కేటాయిం చాలి.సాక్షరత భారత్ 'జన శిక్ష సంస్థాన్ స్వాధార్ యోజన స్త్రీ శక్తి పురస్కార్ యోజన భేటీ భచావో భేటీ పడావో లాంటి విద్యాభివృద్ధి పథకాలు ఆరోగ్యం తాగునీరు ఆర్థిక స్వావలంబన లింగ సమానత్వం మహిళా సాధికారత కు ప్రభుత్వం సమగ్ర కార్యాచరణ ప్రణాళికను అమలు చేయాలి.సమర్థత నైపుణ్యా లతో స్త్రీ పురుషుల మధ్య విచక్షణను కట్టడి చేయాలి. మహిళా రాజకీయ ప్రాతినిధ్యం వల్ల కలిగే ప్రయోజనాల గురించి ప్రచారం చెయ్యాలి. ప్రభుత్వం ప్రసార సమాచార శాఖ మహి ళా హక్కులు మహిళా చట్టాల మీద మహిళా సంఘాలకు శిక్షణ అవగాహన చైతన్య సదస్సులు సమావేశాలు నిర్వహించాలి. న్యాయ సాధికారిత సంస్థ అద్వైర్యంలో మహిళల రాజ్యాంగ హక్కుల రక్షణ సివిల్' క్రిమినల్ హక్కుల రక్షణకు 'భద్రతకు ఉచిత న్యాయ సేవలు అందించి మహిళకు సామాజిక న్యాయం సమకూర్చాలి. షీ టీములు' సఖీ సెంటర్స్.మహిళా హక్కులపై అవగాహన కల్పించాలి. చరిత్రలో ప్రసిద్ది చెందిన మహిళల జీవిత చరిత్రలు వారు సాధించిన విజయాల గురించి పాఠశాల కళాశాల విద్యార్థులకు వివిధ కళారూపాల ద్వారా ప్రదర్శనలు ఏర్పాటు చేసి మహిళా శక్తి సామర్థ్యాలను సమాజానికి చాటాలి.మీడియా స్త్రీల ప్రతిష్టమీడియా సినిమా పత్రిక ప్రసార మాధ్యమాలు మహిళలను కించ పరిచేలా దృశ్యాలను చిత్రీకరిం చవద్దు. మహిళా విలువలను తక్కువ చేసి చూపించే నాటికలు నాటకాలు సీరియళ్లు నిషేధించాలి.మహిళా సంక్షేమమే ధ్యేయంగా స్త్రీ జాతి ప్రతిష్టను కాపాడుకోవడంలో ప్రభుత్వం పౌరసమాజం మహిళా సంఘాలు గురుతర బాధ్యత పోషిం చాలి. అధికార పార్టీలు తమ గెలుపులో సగ భాగమైన స్త్రీ ల రుణం తీర్చుకోవడానికి ఆరోగ్యం విద్య 'వైద్యం ఉపాధి' శిక్షణ తదితర రంగాలలో దీర్ఘకాలిక ప్రణాళికలతో మహిళా సాధికారిత ను సాధించే పథకాలు ప్రవేశపెట్టి సమర్థవంతంగా అమలు చెయ్యాలి.కేంద్ర' రాష్ట్ర 'స్థానిక ప్రభుత్వాలు ప్రవేశ పెట్టిన చట్టాలు హక్కులు తమ రక్షణకు ఉపయోగ పడతాయని విశ్వాసం స్త్రీలకు కలిపించాలి. మహిళలకు విద్య 'వైద్యం పోష కాహారం అన్ని రంగాలలో సరైన న్యాయం కల్పించాలి. మెరుగైన జీవన ప్రమాణాల పెరుగుదలకు చట్ట సభల్లో మహిళా రిజర్వేషన్స్ ఉపయోగపడతాయి. మానవీయ కోణంలో లింగ సమానత్వం కోసం ప్రభుత్వాలు ప్రత్యేక మహిళాభివృది వ్యూహాలను రూపొందించింది అమలు చేయాలి.మహిళాభివృద్దే మానవాభి వృద్దిలక్ష్యంగా మహిళా హక్కులు మానవ? హక్కుల రక్షణే ధ్యేయంగా ప్రభుత్వం సమగ్ర మహిళా వికాసానికి దోహద పడే కార్యాచరణతో మహిళా సాధికరితక సాధనకు ఉపక్రమి స్తుందని ఆశిద్దాం.

నేదునూరి కనకయ్య

# నటనకే వన్నె తెచ్చిన సహజ నటి జమున

గోదారి గట్టుంది.. గట్టుమీద చెట్టుంది.. చెట్టుకొమ్మన పిట్టుంది.. పిట్ట మనసులో ఏముంది.. అంటూ తెలుగు సినీ లోకాన్ని ఉర్రూతలూగించిన గొప్ప నటి ఆమె..ఐదు దశాబ్దాలకు పైగా సినీ రంగ ప్రయాణం ఆమెది...రామారావు, అక్కినేని, జగ్గయ్య వంటి అలనాటి మేటి హీరోల సరసన నాయికగా నటించి ఆ పాత్రలకే వన్నె తెచ్చిందామె..ఎన్నో పాత్రలు చేసినా, ఆమెకు బాగా పేరు తెచ్చిన పాత్ర సత్యభామ పాత్రే..అలా వందలాది సినిమాల్లో వైవిధ్యమైన అనేక పాత్రలు చేసి ప్రేక్షకులను ఒప్పించి, మెప్పించిన సహజ నటి జమున. వెండి తెర సత్యభామగా పేర్గాంచిన ఆమె పౌరాణికమైనా, జానపదమైనా, సాంఘికమైనా తనకు ఇచ్చిన పాత్రలో ఇట్టే ఒదిగిపోయి నటించారు. మాతృభాష తెలుగు కాకపోయినప్పటికీ తెలుగు నేలపై ఆమె ఎదిగి, సినీ పరిశ్రమలో తనకంటూ ఓ సుస్థిర స్థానాన్ని సంపాదించుకున్నారు . 1936 ఆగస్టు 30న హంపీలో జమున జన్మించారు. ఆమె తల్లిదండ్రులు నిప్పని శ్రీనివాసరావు, కౌసల్యాదేశి.జమున బాల్యమంతా గుంటూరు జిల్లా దుగ్గిరాలలో గడిచింది. జమున చిన్నతనం నుండే నాటకాలలో నటించేవా రు. జమున తల్లి ఆమెకు శాస్త్రీయ సంగీతం, హార్మోనీయంలలో శిక్షణ ఇప్పించారు. గుమ్మడి .. జగ్గయ్యలాంటి వారు ప్రదర్శించే నాటకాల్లో, తన వయసుకి తగిన పాత్రలను పోషించేవారు. అలా ఆమె మా భూమి నాటకంలో ఒక పాత్ర పోషించగా, ఆమె అభినయం నచ్చి దర్శకుడు గరికపాటి రాజారావు ఆమెను చూశారు. తన సినిమాలో ఆమెకి కథానాయికగా అవకాశం ఇచ్చారు. అలా 'పుట్టిల్లు' సినిమాతో కథానాయికగా జమున సినీరంగ ప్రవేశం చేశారు. తెలుగు తెరపై అందానికి .. అంద మైన అభినయానికి చిరునామా జమున. అలనాటి కథానా యికలలో నాజూకుదనానికి , నవరస నటనాపటిమకు నమూన ఆమె. అప్పట్లో ఆమె కుర్రాళ్ల కలల రాణి .. ఊహల్లో ఉపవా సాలు చేయించిన ఆరాధ్య దేవత. బాలీవుడ్ డ్రీమ్ గాళ్ గా హేమమాలిని మనసులను దోస్తే, ఆంధ్రా డ్రీమ్ గాళ్ గా జమున



ఇక్కడి వారి హృదయాలను ఆక్రమించారు. 'పుట్టిల్లు' సినిమా నుంచి జమున వెనుదిరిగి చూసుకోలేదు. సావిత్రి రాకతో తెలుగు తెరకి నిండుదనం వచ్చిందనుకున్న ప్రేక్షకులు, జమున రాకతో పండుగదనం వచ్చినట్టుగా భావించారు. ఆమె చేసిన 'దొంగరాముడు' .. 'ఇల్లరికం' .. మిస్సమ్మ' .. 'గుండమ్మకథ' .. 'అప్పుచేసి పప్పుకూడు' సినిమాలు భారీ విజయాలను నమోదు చేశాయి. ఎన్టీఆర్ .. ఏఎన్నార్ సినిమాల్లో అవకాశాలు .. సావిత్రితో సమానమైన పాత్రలు ఆమెకు దక్కాయి. 'మూగ మనసులు' సినిమా లో ఆమె చేసిన 'గౌరి' పాత్ర ఇప్పటికీ తెలుగువారి గుండెల్లో పదిలంగా ఉంది. అలాగే, ఎన్టీఆర్ తో చేసిన 'గులేబకావళి కథ'లో ఆమె చేసిన పాత్ర అందం వర్ణనాతీతం. అలా కెరియర్ పరంగా ఒక తారాజువ్వలా దూసుకుపోయి, అశేష ప్రేక్షకుల మనసులను ఆక్రమించేశారు. తన కెరియర్ కి ఇక ఢోకా లేదని జమున తేలికగా ఊపిరి పీల్చు కుంటున్న సమయంలోనే ఆమెకి ఒక అనూహ్యమైన సంఘటన ఎదురైంది. ఒక కారణంగా ఆమె ఎన్టీఆర్ .. ఏఎన్నార్ లతో మూడేళ్ల పాటు సినిమాలు చేయలేకపోయారు. వారి సినిమాల నుంచి ఆఫర్లు లేకపోయినా జమున కంగారు పడిపోలేదు. ఆత్మవిశ్వాసంతో ఆమె ఆ పరిణామాలను ఎదుర్కొన్నారు. ఆ సమయంలోనే ఆమె చలం .. హరనాథ్ .. జగ్గయ్యలతో సినిమాలు చేస్తూ వెళ్లారు. అవి కూడా ఆమెకు విజయాలను అందించాయి. ఆ తరువాత ఆమె ఎన్టీఆర్ .. ఏఎన్నార్ లతో కలిసి నటించడమనేది 'గుండమ్మకథ' సినిమాతో మొదలైంది. 'మూగమనసులు'లో గౌరి పాత్ర తరువాత జమునకు ఆ స్థాయి పేరు తీసుకొచ్చిన పాత్రగా 'పండంటి కాపురం' సినిమాలోని 'రాణి మాలినీదేవి' పాత్ర కనిపిస్తుంది. సాంఘిక చిత్రాలతో పాటు జానపద .. చారిత్రక .. పౌరాణిక చిత్రాలలోనూ జమున మెరిశారు. పౌరాణికాలలో పోషించిన 'సత్యభామ' పాత్ర ఆమె కెరియర్లో ఎప్పటికీ నిలిచిపోయే గుర్తింపును తెచ్చిపెట్టింది. సత్యభామ పాత్రను ఆ స్థాయిలో పోషించిన వారెవరూ లేరు .. ఆ పాత్రలో ఆమెను తప్ప మరొకరిని ఊహించుకోవడం కూడా కష్టమేననే స్థాయిలో ఆమె అభినందనలు అందుకున్నారు. ఇలా జమున సుదీర్ఘమైన తన కెరియర్లో ప్రతిపాత్రపై తనదైన ముద్ర వేశారు. తెలుగుతో పాటు తమిళ .. కన్నడ .. హిందీ భాషల్లో కలుపుకుని 195 సినిమాలు చేశారు. తెలుగు ఆర్టిస్ట్ అసోసియేషన్ అనే సంస్థను నెలకొల్పి ఆమె 25 సంవత్సరాలకు పైగా ఎన్నో సేవా కార్యక్రమాలు చేశారు. రాజకీయం గా ఆమె ప్రజలకు విశేష సేవలు అందించారు. కాంగ్రెస్ పార్టీలో 1980 లో చేరి రాజమండ్రి నియోజకవర్గం నుంచి లోకసభకు ఎన్నిక య్యారు. ఆ తరువాత రాజకీయాల నుంచి తప్పుకున్నా 1991 సంవత్సరం లో భారతీయ జనతా పార్టీ తరపున ప్రచారం చేశారు. శ్రీ వెంకటేశ్వర విశ్వ విద్యాలయంలో ప్రొఫెసర్ గా పని చేస్తున్న జూలూరి రమణ రావు ను 1965 లో వివాహం చేసుకున్నారు. తన విశేషమైన ప్రతిభా పాఁటవాలతో ప్రేక్షకుల గుండెలను కొల్లగొట్టిన జమున జనవరి 27 శుక్రవారం తెల్లవారుజామున కన్నుమూశారు. ఆమె లేని లోటు చిత్రసీమకు ఎన్నటికీ తీర్చలేనిది.

దాసరి దుర్గా ప్రసాద్

# స్థలం ఉన్నవారికి సొంతింటి నిర్మాణానికి రూ.4లక్షల సాయం

## చిలకలూరిపేట శివప్రియనగర్‌ను సందర్శించిన ప్రత్తిపాటి




**చిలకలూరిపేట, ఆగస్టు 29 (ఆంధ్రపత్రిక):** రాష్ట్రంలో స్థలం ఉండి ఇంటినిర్మాణం కోసం చూస్తున్న వారి సొంతింటి కల నెర వేర్చడానికి రూ. 4లక్షల వరకు ప్రభుత్వం నుంచి సాయం అందు తుందన్నారు. మాజీ మంత్రి, తెలుగుదేశం పార్టీ చిలకలూరిపేట ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు. స్థలం ఉండి, తెల్ల రేషన్ కార్డు కలిగి ఉన్నవారు ఇందుకోసం అర్హులు అవుతారని, ఆ దిశగా ఇప్పటికే ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటన కూడా చేశారని గుర్తు చేశారు. ఆ మేరకు త్వరలోనే అర్హులైన వారందరికీ ఇళ్ల స్థలాలు పంపిణీ చేయడం, ఇళ్లు నిర్మించి ఇవ్వడం జరుగుతుందన్నారు. స్థలాలు ఉన్నవారికి తప్పక సాయం అందుతుంద ని తెలి పారు. చిలక లూరిపేట పురపాలక వైసీపీ ఛైర్మన్ షేక్ రఫాని, 8మంది కౌన్సిలర్లు కూడా తెలుగుదేశం పార్టీ లో చేరడం శుభపరిణామం అన్న ఆయన ఇంకా నలు గురైదుగురు కౌన్సిలర్లు చేరడానికి సిద్ధంగా ఉన్నార న్నారు. మంచి వ్యక్తులు, తెలుగుదేశం పార్టీకి ఉపయోగపడతారని అనుకునే వారిని తప్పక ఆహ్వానిస్తామన్నారు. గురువారం స్థానిక శివప్రియ నగర్‌ను ప్రత్తిపాటి సందర్శించారు. ప్లాట్ల యజమా నుల సంఘం సభ్యులతో మాట్లాడారు. వెంచర్‌లో కల్పించాల్సిన సౌక ర్యాలపై చర్చించారు. అనంతరం ఈ మేరకు మీడియాతో మాట్లా డారు ఎమ్మెల్యే ప్రత్తిపాటి. శివప్రియ నగర్ వెంచర్ వేసి దాదాపు 25 ఏళ్లు అవుతుందని, అప్పుడు డీటీసీపీ పంచాయతీ లేఅ వుట్‌గా ఏర్పాటు చేశారన్నారు. సుమారు 40 ఎకరాలు 613 మంది పేద, మధ్య తరగతి వాళ్లు ఈ వెంచర్‌లో ప్లాట్లు కొనుగోలు చేయడం జరిగిందన్నారు. ఆనాటి నుంచి ఈనాటి వరకు కూడా ఎవరి ప్లాట్ ఎక్కడ ఉందో కూడా సరైనటువంటి హద్దులు గానీ ఈ ప్లాట్ నాదీ అని చెప్పుకునే పరిస్థితి లేదన్నారు. కూటమి ప్రభుత్వంలో అయినా వారి సమస్యల్ని పరిష్కరిస్తామని 650 మంది ఎక్కడెక్కడా ఉన్నవారు నాటి రిజిస్ట్రేషన్ పత్రాలతో వస్తే ప్లాట్లు స్వాధీనం చేయడానికి శివప్రియనగర్ కమిటీ సిద్ధంగా ఉం దని, దానికి ప్రభుత్వం కూడా పూర్తిగా సహకారం అందిస్తుం దన్నారు. అక్కడ సరైన రహదారులు, డ్రైనేజీ, విద్యుత్, నీటి సరఫ రా వంటి వసతులు లేవని.. ముఖ్యమంత్రితో మాట్లాడి అవన్నీ ఏర్పాటు చేసేందుకు ప్రయత్నిస్తామన్నారు. వారు తెల్ల రేషన్ కార్డు దారులు అయితే వారికి ప్రభుత్వం నుంచి ఇల్లు కూడా మంజూరు చేస్తామన్నారు. తెల్ల రేషన్ కార్డు లేనివారికి అవసరమైతే బ్యాంకులతో మాట్లాడతామన్నారు. ఈ 40 ఎకరాల్లో 650 ఇళ్ళ నిర్మాణం జరిగి అభివృద్ధి చెందితే చిలకలూరిపేటలో మరో పట్టణాన్ని తీర్చిదిద్దేందుకు అవకాశం ఉందన్నారు. 10 మంది కలిసి అపార్ట్‌మెంట్లు కట్టుకుంటే కూడా చాలా సౌకర్యవంతంగా ఉండే అవకాశం ఉందన్నారు.

కాబట్టి ఎక్కడ ప్లాట్ల కొనుగోలుదారులు ఉన్నారో వారంతా వచ్చి కమిటీని సంప్రదిస్తే ఒకరోజు అందరినీ పిలిచి సమావేశాన్ని ఏర్పాటు చేసి దీనికి ఒక రూపకల్పన చేయాలనేది ప్రభుత్వం ఉద్దేశమని చెప్పారు.

ఎవరైతే కొనుగోలు చేశారో వారు నష్టపో కుండా పెరిగిన ధరలు చూసుకుంటే కొంతమేర వారికి లబ్ధిచేకూరే అవకాశం ఉందన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకో వాలని శివప్రియనగర్‌లో ప్లాట్లు కొన్న ప్రతిఒక్కరిని కోరుతున్నట్లు ఆయన తెలిపారు.

# యాదృచ్ఛికంగా జరిగిన సంఘటనపై ఇంత దుమారం బాధాకరం

## కొన్ని పత్రికలు, మీడియా ఛానళ్లలో వచ్చిన వార్తల్ని తీవ్రంగా ఖండించిన ప్రత్తిపాటి



**చిలకలూరిపేట, ఆగస్టు 29 (ఆంధ్రపత్రిక):** యాదృచ్ఛికంగా జరిగిన ఒక సంఘటనపై వివాదం చేయడం, ఇంత దుమారం, తప్పుడు ప్రచారం జరగడం బాధాకరం అన్నారు మాజీమంత్రి, తెలుగు దేశం పార్టీ చిలకలూరిపేట ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు. బుధవారం, గురువారం కొన్ని పత్రికలు, మీడియా ఛానళ్లలో వచ్చిన వార్తల్ని తీవ్రంగా ఖండిస్తున్నానని, అవాస్తవమైన వార్తలు రావడం విచార కరం అన్నారు. ఇటువంటి అసత్య ప్రచారాలు కొంత బాధ కలిగిస్తున్నాయన్నారు. మా కుటుంబసభ్యుల మీద వచ్చిన వార్తలకు సంబంధించిన పరిణామాలు ఆరోజు అనుకోకుండా జరిగాయి తప్ప మరొకటి కాదన్నారు. ఆరోజు చిలకలూరిపేట పట్టణంలోని ట్రాఫిక్ సమస్యపై సమీక్షించడానికి పోలీసులను రమ్మని పిలవడం జరిగిందని, సీఐలు, ఎస్సైలు వచ్చినప్పుడు మండల పార్టీ నాయకులు కేక్ తీసుకొచ్చినప్పుడు పోలీసులు అక్కడ నిలబడటం యాదృచ్ఛికం తప్ప కావాలని రావడం గానీ బహిరంగ ప్రదేశాల్లోనే కాదన్నారు. దాన్ని కూడా తాను సమర్థించడం లేదన్నారు. కానీ కొందరు దాన్ని కూడా మరో రకంగా చిత్రీకరించి బదిలీల్లో జోక్యం చేసుకుంటున్నారని, అక్రమ వ్యాపారా లకు కొమ్ము కాస్తున్నారని పత్రికల్లో రావడం బాధ కలిగించిందన్నారు. తన కుటుంబసభ్యులు హైదరాబాద్‌లోనే ఉంటున్నారని అక్కడ ఉంటున్నవారిపై ఇలా బురద జల్లడం సరికాదని, వాస్తవాలు తెలుసుకోకుండా అందరిలో చర్చకు పెట్టి ప్రతిష్ఠను దెబ్బతీయడం బాధాకరమని వాపోయారు ప్రత్తిపాటి. ఎక్కడైనా బదిలీల్లో తన కుటుంబ సభ్యుల జోక్యం ఉంటే నిరూపించాల ని కోరుతున్నానని, నిరూపిస్తే ఎమ్మెల్యే పదవికే కాదు పార్టీకి కూడా రాజీనామా చేస్తానన్నారు. తన వల్ల పార్టీకి నష్టం జరగడానికి వీల్లేదని, ఎమ్మెల్యే పదవికి కూడా మచ్చ పడటానికి వీల్లేదని, ఈవిషయంలో చాలా స్పష్టంగా ఉన్నామన్నారు. రాజకీయాల్లో జీవితాలను త్యాగం చేశామని, ఎన్నో రకాలుగా ఆర్థికంగానూ ఇబ్బందులు పడ్డామన్నారు. నష్టపోయిన, అనేక ఇబ్బందులు పడిన నాయకుల్లో కావచ్చు టాప్ టెన్‌లో ఉండేవారిలో తాను ఉన్నానన్నారు. ఐదేళ్లలో వైసీపీ, దాని అనుబంధ పత్రికలు, ఛానళ్లలో అనేక రకాల అవాస్తవాలు ప్రచురించి అప్రతిష్ఠ పాలుజేశారని, తప్పుడు వార్తలు, అవాస్తవాలు రాశారని, అయినా ఏ ఒక్కటీ జగన్‌రెడ్డి ప్రభుత్వం నిరూపించలేక పోయిందన్నారు. చివరికి తన కుమారుడిని అక్రమ కేసులో ఇరికించి కోర్టు చీవాట్లు కూడా తిన్నారని గుర్తు చేశారు. ప్రస్తుతం తమ కుటుంబసభ్యులు హైదరాబాద్‌లోనే ఉంటున్నారని, కమ్మవారిపాలెంలో చంద్ర శ్రీనివాసరావు కుటుంబంలో వివాహ రిసెప్షన్‌కు రావడం జరిగిందని తెలిపారు ప్రత్తిపాటి. ఆ తెల్లారే పుట్టినరోజు వచ్చిందని, చిలకలూరిపేటలో తానే ఎప్పుడూ జన్మదిన వేడుకలు జరుపుకోలేదని తెలిపారు. తమ కుటుంబంలో అలాంటి వాటిని ఇష్టపడరని పేర్కొన్నారు. మంగళవారం జరిగింది కూడా కాకతాళీయంగా జరిగిందే తప్ప పుట్టినరోజు వేడుకలు కాదన్నారు. పత్రికలు, ఛానళ్లను తాను బ్లేమ్ చేయడం లేదని, కరెక్షన్ చేయాల్సిన బాధ్యత తనపై ఉందని, కాబట్టే కరెక్షన్ చేస్తున్నానని తెలిపారు. తనవైపు నుంచి వివరణ ఇవ్వాల్సిన అవసరం కూడా ఉందన్నారు. లేనటువంటి తన కుటుంబసభ్యులను ఇక్కడ ఉన్నట్టు చిత్రీకరించడం, హైదరాబాద్‌లో ఉంటా ఉంటే అన్నింట్లో జోక్యం అని రాశారని, ఏ ఒక్క అధికారి బదిలీలోనైనా వారి జోక్యం ఉంటే నిరూపించాలన్నారు. కొత్తగా ప్రభుత్వం అధికారంలో కి రావడంతో ఎమ్మెల్యేలపై బురదజల్లడం సర్వసాధారణం అయిపోయిందని, సాయి కార్తీక్ సిటీ సెంటర్ విషయంలో కూడా తనపై బురద జల్లుతున్నారని, డబ్బులు ఇచ్చినవాళ్లు, తీసుకున్న వాళ్లు మాత్రం బాగానే ఉన్నారని, మధ్యలో ఎమ్మెల్యేకు ఏం సంబంధం ఉందన్నారు. సోషల్ మీడియాలో ఏది పడితే అది పోస్ట్ చేసి బురదజల్లడమేనా అని ప్రశ్నించారు. ఆర్థిక లావాదేవీలతో తనకు ఏం సంబంధం ఉందన్నారు. ఆర్థిక సంబంధమైన సమస్యలను పరిష్కరించడం ఎలా సాధ్యమని, ఏ ఎమ్మెల్యే కూడా ఇలాంటి వాటిని పరిష్కారం చేయలేరని అన్నారు. ఇవన్నీ తెలిసి కూడా ఇటీవల కొన్ని పత్రికలు ప్రభుత్వాన్ని డ్యామేజ్ చేసేవిధంగా వార్తలు ప్రచురిస్తున్నాయన్నారు. తమ కుటుంబానికి ఇవ్వడమే తప్ప తీసుకోవడం తెలియదన్నారు. కొన్ని పత్రికలు, ఛానళ్లలో వచ్చిన వార్తల కారణంగా తమ పార్టీకి కొంత నష్టం జరిగిందని, ఈ రాష్ట్ర ప్రజలకు తన నిజాయతీ ఏంటో తెలుసు కాబట్టి మీ ద్వారా మరోసారి తెలియజేస్తున్నానని అన్నారు. అదేవిధంగా ఈ నియోజకవర్గంలో ఏ ఇద్దరి వ్యక్తుల మధ్య గొడవలు వచ్చినా ఎమ్మెల్యేను ఫోకస్ చేయడం సరికాదన్నారు.

# తెలుగు భాషకు విశేష ప్రచారం కల్పించిన మహనీయుడు గిడుగు

## కృష్ణా జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ




**మచిలీపట్నం, ఆగస్టు 29 (ఆంధ్రపత్రిక):** తెలుగు వ్యవహారిక భాషకు విశేష ప్రాచుర్యం కల్పించిన మహనీయులు గిడుగు వెంకట రామమూర్తి పంతులని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ కొని యాడారు. గురువారం ఉదయం నగరంలోని కలెక్టరేట్ మీకోసం సమావేశం మందిరంలో జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో తెలుగు భాషా దినోత్సవం వేడుకలు ఘనంగా జరిగాయి. తొలుత జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ, సంయుక్త కలెక్టర్ గీతాంజలి శర్మతో కలసి కలెక్టరేట్ ప్రాంగణంలోని తెలుగు తల్లి విగ్రహానికి పూలమాలలు వేసి తెలుగు తల్లిని స్మరించుకుంటూ గౌరవ వందనం చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ మీకోసం సమావేశం మందిరంలో జ్యోతి ప్రజ్వలన గావించి గిడుగు వెంకట రామ్మూర్తి పంతులు చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తెలుగు వ్యవహారిక భాషకు విశేష ప్రజాదరణ కల్పించుట కోసం ఉద్యమించిన పితా మహులు గిడుగు రామ్మూర్తి పంతులు చిరస్మరణీయులని వారి జయంతిని పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు తెలుగు భాషా దినోత్సవం జరుపుకుంటున్నామన్నారు. తెలుగు భాష ఎంతో మధురమైనది, కమ్మనైనది అంటూ గ్రాంథిక భాషలో ఉన్న తెలుగు వచనాన్ని ప్రజల వాడుక భాషలోకి తీసుకువచ్చి నిత్య వ్యవహారంలోని భాషలో ఉన్న అందాన్ని, వీలును తెలియ జేసిన మహనీయులు గిడుగు రామ్మూర్తి పంతులు అన్నారు. భారతీయ భాషల్లో కెల్లా తెలుగు భాషకు ఎంతో గొప్పతనం ఉందని దాని యొక్క పదజాలమే అందుకు కారణమన్నారు. ఆంగ్ల భాషలో రెండు మూడు అర్థాలు ఉండే భావజాలానికి ఒకటే పదం ఉంటుందని అదే తెలుగు భాషలో ప్రతి ఒక్క భావజాలానికి ఒక పదం ఉంటుందని సోదాహరణంగా అమ్మ, పెద్దమ్మ, చిన్నమ్మ, అత్త తదితర పేర్లతో వివరించారు. మన పూర్వీకులు అన్ని విధా ల ఆలోచించి ప్రతి ఒక్క భావజాలానికి తగినట్టుగా పదాలను పొందు పరచారన్నారు. మన భాష పై ఆంగ్ల భాష పెత్తనం అవసరం లేదన్నారు. ఆంగ్ల భాష రాని తల్లిదండ్రులు తమ పిల్లలు ఏదో కొద్దిగా ఆంగ్ల భాష మాట్లాడగానే. ఉబ్బి తబ్బిబ్బు అయిపోతున్నారని నిజానికి వారి పిల్లలకు ఆంగ్ల భాషలో కూడా పెద్దగా ప్రావీణ్యం లేకుండా పోతుందన్నారు. మాతృభాష అయిన తెలుగుపై పట్టు, జ్ఞానం శ్రద్ధగా సంపాదిస్తే ఇతర భాషలన్నీ కూడా సులభంగా నేర్చుకోగలుగుతామన్నారు. పిల్లలకు చిన్నప్పటి నుండే తెలుగు భాష పైన మమకారము పెంచడంతోపాటు పట్టు సాధించే విధంగా తల్లిదండ్రులు కీలకంగా వ్యవహరించాల న్నారు. తెలుగు భాష ఎంతో గొప్పదని దేశభాషలందు తెలుగు లెస్స అని ఆనాడు శ్రీకృష్ణదేవరాయలు కీర్తించారన్నారు. ఇటాలియన్ ఆఫ్ ద ఈస్ట్ గా కూడా తెలుగు భాష ఎంతో వినుతికెక్కింద న్నారు. అంతర్జాతీయంగా కూడా తెలుగు భాష గొప్పదనం గురించి యూట్యూబ్లో వైరల్ అవుతూ ఉందన్నారు. ప్రతి తెలుగు వారికి తెలుగు భాష చాలా భావోద్వేగ పూరితమైనదన్నారు. దేశంలో 2000 సంవత్సరాల కిందటి అతి ప్రాచీనమైన భాషలలో 6 వ స్థానంలో తెలుగు భాష ఉందన్నారు. ప్రస్తుతం ఉన్న సాంకేతిక ప్రపంచంలో కంప్యూటర్, పెన్ డ్రైవ్, సిడి వంటి కొత్త సాంకేతిక పదాలకు సరిపోయే తెలుగు పదాల ఆవిష్కరణలు అనుసంధానం చేయవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఆ దిశగా తెలుగు పండితులు కవులు దృష్టి సారించాలన్నారు. ఆంగ్ల భాషలోని సాంకేతిక పదాలకు తెలుగు పదాలతో తెలుగు పద కోశం సిద్ధం చేస్తే పుస్తకాల తయారీకి అవసరమైన నిధులను సమకూరు స్తానన్నారు. ప్రపంచ దేశాలలో తెలుగు భాష సుసంపన్నం చేస్తుంటే మన దేశంలో నిరాదరణకు గురవుతుండడం బాధాక రమని తెలుగు భాషను పాలన భాషగా అమలు చేయాలని కోరుతూ భాషా పండితులు, కవులు జిల్లా కలెక్టర్ కు మహజరు అందజేశారు. తదనంతరం తెలుగు కవు లు, రచయితలు, భాషాభిమానులైన గుత్తికొండ సుబ్బారావు, చింతలపాటి మురళీకృష్ణ, డాక్టర్ ధన్వంతరి ఆచార్య, ఎంవిజి ఆంజనేయులు, ఎండి సిలార్, పన్యారం సాంబశివరావు, ముదిగొండ శాస్త్రి, అంబటిపూడి సుబ్రహ్మణ్యం, కారుమూరి రాజేంద్ర ప్రసాద్, ఎన్. రామారావు, మేడిశెట్టి యోగేశ్వరరావు, వెచ్చా సత్యనారాయణ మూర్తి, ధూళిపూడి రామభద్ర ప్రసాద్, చందమామ బాబు లను జిల్లా కలెక్టర్ ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పర్యాటక అధికారి రామ్ లక్ష్మణ్ సమాచార పౌర సంబంధాల శాఖ ఉపసంచాలకులు వెంకటేశ్వర ప్రసాద్, పలువురు కవులు, రచయితలు, భాషాభిమానులు, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎంపీ వల్లభనేని బాల సౌరిని మర్యాదపూర్వకంగా కలిసిన రాధా రంగా మిత్రమండలి , బుల్లెట్ ధర్మారావు



**మచిలీపట్నం, ఆగస్టు 29 (ఆంధ్రపత్రిక):** కృష్ణాజిల్లా మచిలీపట్నం జనసేన పార్టీ పార్లమెంటు సభ్యులు వల్లభనేని బాలశౌరి ని ఆయన స్వగృహం నందు మోహన రంగా అనుచరులు, రాధా రంగా మిత్రమండలి ఉభయ రాష్ట్రాల అధ్యక్షులు, జనసేన పార్టీ నాయకులు బుల్లెట్ ధర్మారావు గురువారం మర్యాదపూర్వకంగాకలిశారు. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వంలో పవన్ కళ్యాణ్ ప్రజలకు అందిస్తున్న సేవలు గురించి చర్చించడం జరిగింది. మచిలీపట్నం రేపల్లె రైలు మార్గాన్ని సుగమం చేయడంలో వల్లభనేని బాలశౌరి కృషిని ఈ సందర్భంగా బుల్లెట్ ధర్మారావు కొనియాడారు.

# భాషోద్యమ పితామహుడు గిడుగు

## పిఆర్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి రాజశేఖర్ కోసూరి



**మచిలీపట్నం, ఆగస్టు 29 (ఆంధ్రపత్రిక):** గ్రాంధిక భాషలో ఉన్న తెలుగు వచనాన్ని ప్రజల వాడుక భాషగా మార్చిన మహనీయుడు గిడుగు వెంకట రామమూర్తి అని పి ఆర్ టి యు ఎన్టీఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోసూరి రాజశేఖర్ కొనియాడారు. పి ఆర్ టి యు ఎన్టీఆర్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో కుదప జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో జరిగిన మాతృభాషా దినోత్సవ కార్యక్రమంలో పాల్గొని గిడుగు రామమూర్తి చిత్రపటానికి నివాళులర్పించారు. గిడుగు రామ మూర్తి జయంతి ఆగస్టు 29 ని తెలుగు భాషా దినోత్సవం గా జరుపుకోవడం ప్రపంచంలోని తెలుగు వారందరి అదృష్టంగా భావించాలన్నారు. గిరిజన భాష అయినా సవర భాషను క్షుణ్ణంగా అధ్యయనం చేసి గిరిజనులు వారి మాతృభాషలోనే చదువుకునేందుకు అవిరళ కృషి చేశారన్నారు. అచ్చ తెలుగు చిచ్చరపిడుగు “గిడుగు ఉద్యమం” వల్ల ఏ కొద్దిమందికో పరిమితమైన చదువు వ్యావహారిక భాషలోకి సాగి అందరికీ అందుబాటులోకి వచ్చిందన్నారు. ఈ సందర్భంగా తెలుగు ఉపాధ్యాయులు వాడపల్లి చంద్రయ్యను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయని కొనాల ప్రేమావతి, గంటా సురేష్, రత్నకుమార్, సుందరమ్మ, గోపాలకృష్ణ, లక్ష్మీదేవి, సిహెచ్ కృపావతి తదితరులు పాల్గొన్నారు.

# నందమూరి హరికృష్ణ చిరస్మరణీయుడు



**నూజివీడు, ఆగస్టు 29 (ఆంధ్రపత్రిక ):** చైతన్య రథసారధిగా నాడు తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు నందమూరి తారకరామారావు కు అండగా రాష్ట్ర విభజన సమయంలో రాజ్యసభలో ఆంధ్రుల ఆత్మగౌరవాన్ని నిలబెట్టిన వ్యక్తిగా నందమూరి హరికృష్ణ చిరస్మరణీయుడని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ శాసనసభ్యులు ముద్దరబోయిన వెంకటేశ్వరరావు అన్నారు నూజివీడు లోని ఆయన కార్యాలయంలో నందమూరి హరికృష్ణ వర్ధంతి ని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూల మాలవేసి నివాళులు అర్పించారు ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి పార్టీకి ఆయన చేసిన సేవలను స్మరించుకున్నారు అనుకోని రీతిలో రహదారి ప్రమాదంలో ఆయన మరణించడం తెలుగుదేశం పార్టీ కి తీరని లోటు అన్నారు ఈ కార్యక్రమంలో ముసునూరు మండల తెలుగు దేశం పార్టీ ప్రధాన కార్యదర్శి కందుల పిచ్చయ్య, మాజీ ఏఎంసీ వైస్ చైర్మన్ తాళం వెంకటేశ్వరరావు, యనమందల గ్రామ పార్టీ అధ్యక్షులు చిమట శ్రీనివాసరావు, కొత్తూరు తండా గ్రామ పార్టీ అధ్యక్షులు బాణావతు రవి, జొన్నలగడ్డ శివశంకర్ (లాయర్), బాణావతు నాగమణి , అన్నే విజయలక్ష్మి, అమ్మవారిగుడెం సర్పంచ్ జలసూత్రం కొండలరావు, నెరుసు శ్రీనివాసరావు, కొండూబోయిన నాగేశ్వరరావు, బాణావతు మంగణ, ఉల్లిబోయిన జమలయ్య ,చెరుకూరి వెంకటరామయ్య ,నాగ సాయి మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

# రోగాల బారిన ట్రిపుల్ ఐటీ




**నూజివీడు, ఆగస్టు 29, (ఆంధ్రపత్రిక ):** నూజివీడు ట్రిపుల్ ఐటి కళాశాల రోగాల బారిన పడి నిత్యం చికిత్స పొందుతోంది. కళాశాల ఆవరణములోని నూజివీడు, శ్రీకాకుళం క్యాంపస్ లకు చెందిన వెయ్యకు పైగా విద్యార్థులు వివిధ రకాలైన రోగాల బారిన పడి చికిత్స పొందుతున్నారు. జ్వరం, వళ్ళు నొప్పులు, నరాల పోటు, జాయింట్స్ పెయిన్, డయేరియా, వాంతులు, విరేచనాలు వంటి వ్యాధులతో బాధపడుతున్నారు.

**పద్ధతి మారాలి:** రాష్ట్ర గృహ నిర్మాణ మరియు సమాచార శాఖ మంత్రి కొలుసు పార్థసారధి అర్ధరాత్రి దాటే వరకు ట్రిపుల్ ఐటి లోనే ఉండి విద్యార్థుల సమస్యలు, స్థితిగతులను పరిశీలించారు. ఆడిటోరియంలో విద్యార్థులతో ముఖాముఖి నిర్వహించారు. విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని మంత్రి పార్థసారథి విద్యార్థులకు హామీ ఇచ్చారు.

మెస్ లు, ఫుడ్ కోర్ట్, రక్షిత మంచినీటి సౌకర్యాలను మంత్రి పార్థసారథి పరిశీలించారు. అన్నింట కళాశాల యాజమాన్యం పద్ధతి మార్చుకొని విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణ దిశగా అడుగులు వేయాలని పార్థసారథి ఆదేశించారు.

**మంత్రి ఆదేశించినా మంచి భోజనం నిల్ :** నూజివీడు ట్రిపుల్ ఐటీ కళాశాలలో విద్యార్థుల ఆరోగ్య స్థితిగతులపై అర్ధరాత్రి దాటేవరకు రాష్ట్ర గృహ నిర్మాణ మరియు సమాచార శాఖ మంత్రి కొలుసు పార్థసారథి పరిశీలన కొనసాగించారు. అన్నింటినీ మార్చి మెస్ లలో ఆహార నాణ్యతను పెంచి విద్యార్థులకు పౌష్టికాహారం ఇవ్వాలని మంత్రి పార్థసారథి ఆదేశించారు. మంత్రి ఆదేశాలను బేఖాతరు చేయని నిర్వాహకులు యధా ప్రకారం వారి ఇస్తాను సారం మెస్ లలో లోప భూయిష్టంగా ఆహారాన్ని తయారు చేశారు. గుడికి ఉడకని కోడిగుడ్లు, ఉప్మా లతో ఉదయం అల్పాహారాన్ని విద్యార్థులు సేవించలేకపోయారు. వ్యర్థంగా మిగిలిన కోడిగుడ్లు, ఉప్మాలను చెత్త కుండీలలో వేశారు. కనీసం మధ్యాహ్నం భోజనం అయినా పరిశుభ్రంగా ఉంటుందని ఆశగా ఆకలితో వచ్చిన విద్యార్థులకు నిరాసే ఎదురయ్యింది. నీళ్ల చారు, నీళ్లను తలపించే మజ్జిగ పురుగులతో ఉన్న అన్నం తినలేక భోజనం చెత్త కుప్ప పాలయ్యింది.

**తీరు మారకపోవడం దారుణం: పబ్లిక్ హెల్త్ ఫ్యామిలీ వెల్ఫేర్ స్టేట్ జాయింట్ డైరెక్టర్ ఎన్ మల్లీశ్వరి**

నూజివీడు ట్రిపుల్ ఐటీ లో నిన్నటి రోజు విద్యార్థుల అనారోగ్యాలు, అపరిశుభ్రమైన ఆహారం వ్యవహారాలు బయటపడటంతో సాక్షాత్తు రాష్ట్ర మంత్రి పార్థసారథి పరిశీలించి అధికారులను సక్రమంగా చేయాలని ఆదేశించిన తీరు మారకపోవడం దారుణం అంటూ పబ్లిక్ హెల్త్ ఫ్యామిలీ వెల్ఫేర్ స్టేట్ జాయింట్ డైరెక్టర్ ఎన్ మల్లీశ్వరి అన్నారు.

ప్రభుత్వ ఆదేశంతో ట్రిపుల్ ఐటీ లో జరిగే వ్యవహార శైలిపై గురువారం పరిశీలనకు వచ్చారు. ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం భోజనం, వంట చేసే ప్రాంతాలు అన్నింటినీ పరిశీలించారు. ఈ బృందం పరిశీలన కొనసాగిస్తున్న సమయంలోనే భోజనంలో తెల్లని పురుగులు రావడం గమనించారు. అపరిశుభ్రంగా ఉన్న వంటశాలలు గుర్తించారు. ప్రతి విద్యార్థి నుండి అనారోగ్య కారణాలను అడిగి తెలుసుకున్నారు. తీసుకోవలసిన జాగ్రత్తలను సూచించారు. మెడికల్ మరియు కళాశాల సిబ్బందికి పలు రకాల ఆదేశాలు సూచనలు అందించారు.

## తెలుగు భాష ఉనికిని కాపాడాల్సిన బాధ్యత అందరపై ఉంది

### సుగుణ కళాశాల చైర్మన్ కారె రాజమణి






**కలిదిండి, ఆగస్టు 29,(ఆంధ్రపత్రిక):** ప్రస్తుతం సమాజంలో తెలుగు భాషా ఉనికిని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని శ్రీ సుగుణ కళాశాల చైర్మన్ కారె రాజమణి అన్నారు. కోట కలిదిండిలోని శ్రీ సుగుణ ఇంటర్నెట్ కళాశాలలో జాతీయ క్రీడ దినోత్సవం, తెలుగు భాష చరిత్రపై విద్యార్థులకు గురువారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ రాజమణి మాట్లాడుతూ తెలుగు భాష గొప్పతనాన్ని విద్యార్థులకు తెలియజేశారు. తెలుగు భాష వ్యవహారిక సైలిలో అందరికి అర్థం అయ్యే రీతిలో గిడుగు రామమూర్తి చేసిన కృషిని కొనయాడారు. కాలేజీ ప్రిన్సిపాల్ తట్టు గోళ్ళ వెంకటేశ్వర మాట్లాడుతూ తెలుగు భాష ను బావి తరాల వారికి వారసత్వంగా అందజేయాలని సూచించారు. తెలుగు భాషా అధ్యాపకులు గడి దేశిమోహన్ రావు మాట్లాడుతూ వ్యవహారిక భాషకు పితామహుడు గిడుగు రామ్మూర్తి తెలుగు భాష అభ్యున్నతికి కృషి చేశారన్నారు. తెలుగు భాష గురించి విద్యార్థులు ర్యాలీ నిర్వహించితెలియజేశారు. అధ్యాపకులు సచ్చిదానందం, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రతిభకు పట్టం కట్టాలి

## పెదకూరపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలుగు భాషా దినోత్సవ సందర్భంగా ప్రజాకవి దర్శి శేషారావుకు సన్మానం



**పెదకూరపాడు ,ఆగస్టు 29 (ఆంధ్రపత్రిక ):** ప్రతిభకు పట్టాభిషేకం జరగాలని పెదకూరపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కాకాని వెంకటరమణ అన్నారు. గురువారం పాఠశాలలో గిడుగు వెంకట రామమూర్తి జయంతిని తెలుగు భాషా దినోత్సవం గా ధ్యాన్ చంద్ జయంతిని జాతీయ క్రీడా దినోత్సవంగా ప్రతి సంవత్సరం నిర్వహిస్తారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హాకీలో అత్యంత ప్రతిభావంతుడు పలుసార్లు భారత జట్టుకు స్వర్ణాలు అందించారు. కానీ అతనికి భారతరత్న ఇవ్వలేదన్నారు. తెలుగు భాషా దినోత్సవ సందర్భంగా ప్రజా కవి దర్శి శేషారావు ను, క్రీడల దినోత్స సందర్భంగా గల్లా బాబురావును, టీచర్ రాంబాబును సన్మానించారు. ఈ సందర్భంగా దర్శి శేషారావు మాట్లాడుతూ తెలుగు భాషను కాపాడుకోవడానికి తీసుకోవలసిన అంశాలపై మాట్లాడి కవిత గానం చేశారు. వ్యాసరచన పోటీలలో గెలుపొందిన విద్యార్థినీ విద్యార్థులకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాధాకృష్ణ, సాంబశివరావు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# తెలుగు భాషాను ప్రోత్సహించండి

## ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్



**జగ్గయ్యపేట,ఆగస్టు 29, (ఆంధ్రపత్రిక):** తెలుగు భాషా మరియు జాతీయ క్రీడ దినోత్సవం సందర్భంగా టిడిపి జాతీయ కోశాధికారి , శాసనసభ్యులు శ్రీ శ్రీరాం రాజగోపాల్ శుభాకాంక్షలు తెలిపారు. బిజగ్గయ్యపేట మండలం, చిల్లకల్లు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు స్కూల్ యాజమాన్యం వారు ఏర్పాటుచేసిన తెలుగు భాషా దినోత్సవం మరియు జాతీయ క్రీడ దినోత్సవం కార్యక్రమంలో ముఖ్య అతిథిగా శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ పాల్గొన్నారు.బిముందుగా తెలుగు అధ్యాపకులను మరియు ఫిజికల్ డైరెక్టర్ గార్ల ను శాలువాతో సత్కరించారు. అనంతరం వివిధ పోటీలలో గెలుపొందిన విద్యార్థినీ విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు.బిలిఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ మాట్లాడుతూ.తెలుగు భాష మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తూ, విశ్వ వ్యాప్తంలో తన ప్రత్యేకతను చాటుకుంటూ ఉన్నదని ఆయన అన్నారు. భాష ఒక జీవితమైపోవడం, భావ వ్యక్తీకరణకు, జ్ఞానానికి, సృజనాత్మకతకు మార్గదర్శిగా నిలిచిందని ఆయన పేర్కొన్నారు. బిభాషా పరిరక్షణ మనందరి బాధ్యతగా ఉండి, ప్రతి ఒక్కరూ తమ భాషను గౌరవించి, భవిష్యత్ తరాలకు అందించేలా కృషి చేయాలని సూచించారు.బిభాషా దినోత్సవం రోజు, తెలుగు భాషా సాహిత్యాన్ని, సంస్కృతిని కాపాడుకోవడం, విస్తృతంగా ప్రచారం చేయడం మనందరి బాధ్యత అని ఆయన అన్నారు.ఈ ప్రత్యేక సందర్భంలో ప్రపంచ వ్యాప్తంగా ఉన్న తెలుగు వారందరికి శుభాకాంక్షలు తెలుపుతూ, మన తెలుగు భాషను మరింత శక్తివంతం చేయడానికి ప్రతి ఒక్కరూ ప్రయత్నించాలని ఆయన కోరారు.విశ్వవిఖ్యాత హాకీ క్రీడాకారుడు మేజర్ ధ్యాన్ చంద్ జయంతి జాతీయ క్రీడ దినోత్సవం గా జరుపుకోవడం మనందరికీ గర్వకారణం అని అన్నారు. ఈ సందర్భంగా తాతయ్య అందరికీ జాతీయ క్రీడా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో స్కూలు యాజమాన్యం మరియు గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ సాయాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి

### ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ పిలుపు



**మైలవరం, ఆగస్టు 29: (ఆంధ్రప్రత్రిక):** ప్రభుత్వ సాయాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ పిలుపునిచ్చారు. స్థానిక శ్రీ లీలావతి గిరిజన పాఠశాలలో కేంద్ర ప్రభుత్వ%శీ% ద్వారా మంజూరైన యూనిఫామ్ ను గురువారం ఆయన పాఠశాలలోని 168 మంది గిరిజన విద్యార్థిని, విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యా, వైద్య పరంగా ప్రభుత్వం నిరుపేదలకు అనేక విధాలుగా ఉపయోగపడుతుందని లబ్ధిదారులు వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో కూడిన ఉన్నత విద్యను అభ్యసించాలన్నారు. తద్వారా సమాజంలో లభిస్తున్న అనేక అవకాశాలను అందిపుచ్చుకొని ఉన్నత స్థానాలకు ఎదగాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉడత లక్ష్మీనారాయణ, సంస్థ కార్యదర్శి జె రాధాకుమారి, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం

### సీఎంకు బార్బర్ అండ్ భజంత్రీ జేఏసీ నాయకుల కృతజ్ఞతలు



**విజయవాడ పశ్చిమ, ఆగస్టు 29, (ఆంధ్రపత్రిక):** బీసీల పక్షపాతి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అని, అందుకే దేవాలయాల్లో పనిచేసే క్షురకులకు 25వేల రూపాయల కనీస వేతనాన్ని చంద్రబాబు ప్రకటించారని తెలుగుదేశం నాయకులు, టిడిపి 48వ డివిజన్ అధ్యక్షులు పేరాబత్తుల రమణ కొనియాడారు. గురువారం దుర్గ గుడి వద్ద చంద్రబాబు చిత్రపటానికి ఎన్టీఆర్ జిల్లా బార్బర్స్ అండ్ భజంత్రీ జాయింట్ యాక్షన్ కమిటీ కన్వీనర్ ఉప్పాడి రాము ఆధ్వర్యంలో పాలాభిషేకం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న తెలుగుదేశం నాయకులు పేరాబత్తుల రమణ మాట్లాడుతూ దేవాలయాల్లో పనిచేసే క్షురకులకు కనీసవేతనంగా 25 వేల రూపాయలను చంద్రబాబు అధ్యక్షతన జరిగిన మంత్రివర్గ సమావేశంలో ప్రకటించడంతో ఆయా వర్గాల్లో ఆనందోత్సవాలు కనబడుతున్నాయని అన్నారు. తెలుగుదేశం పార్టీ మొదటి నుండి బీసీల పార్టీ అని, వృత్తిదారులకు అండదండగా నిలిచిందని ఆయన అన్నారు. అలాగే దేవాలయాల పాలక మం డళ్లలో నాయీ బ్రాహ్మణులకు కూడా అవకాశం కల్పించాలని మంత్రివర్గంలో చంద్రబాబు తీర్మాని ంచడం ఎంతో సంతోషకరమని అన్నారు. తెలుగుదే శం నాయకులు మైలవరపు వీరబాబు, సగురుపిళ్ళ రమేష్ మాట్లాడుతూ మొదటి నుండి బీసీలకు తెలుగుదేశం పార్టీ అండదండగా నిలిచిందని, తెలుగుదేశం పార్టీకి బీసీలే వెన్నెముక అని కొనియాడారు. జేఏసీ నాయకులు ఉప్పాడి రాము మాట్లాడుతూ దేవాలయాలలో క్షురకర్మచేసే వారికి కనీస వేతనం 25 వేల రూపాయలు అందేలా చూడాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించడం తమకు ఎంతో సంతోషాన్ని ఇచ్చిందని అన్నారు. బీసీలంతా తెలుగుదేశం వెంటే ఉన్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు యలమందారావు, కె.వి.రామారావు, నాగరాజు, అప్పారావు, హేమంత్ కుమార్, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# షష్టిపూర్తి మహొత్సవంలో ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్



**మైలవరం, ఆగస్టు 29: (ఆంధ్రపత్రిక):** మైలవరం మండలం మర్సుమల్లి గ్రామానికి చెందిన మొత్తళ్ల వెంకట సుబ్బారావు, అరుణ కుమారి షష్టిపూర్తి మహొత్సవం మైలవరం పట్టణంలోని మార్కెట్ యార్డులో గురువారం జరిగింది. ఈ షష్టిపూర్తి మహొత్సవంలో మైల వరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు పాల్గొన్నారు. షష్టిపూర్తి సందర్భంగా ఆ పుణ్య దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు. ఎన్డీఏ మహాకూటమి నాయకులు, పాల్గొన్నారు.

# బాపట్ల డిఎస్పీ వీరాంజనేయులుని కలిసిన ఎస్సి ఎస్టీ బిఎస్పీ నాయకులు



**కొరిశపాడు, ఆగస్టు 29 ( ఆంధ్రపత్రిక):** బాపట్ల డిఎస్పీ మర్యాదపూర్వకంగా కలిసిన ఎస్సి ఎస్టీ బిఎస్పీ నాయకులు డిఎస్పీ ని పూలమాలతో దుశాలువాతో ఘనంగా సన్మానించడం జరిగినది.ఈ కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ ఎస్సి ఎస్టి కేసులపై సమగ్ర విచారణ, దర్యాప్తు చేసి చార్జ్ షీట్ వేయాలని గౌరవ డిఎస్పి గారిని కోరడం జరిగినది పట్టణంలోని గర్ల్స్ కాలేజ్ ల దగ్గర ఈవ్ టీజింగ్ మరియు ఓపెన్ డ్రింకింగ్ పలురకాల సమస్యలపై గౌరవ డిఎస్పీ గారికి విన్నవించడం జరిగినది.దీనిపై డిఎస్పీ సానుకూలంగా స్పందించి ఎక్కడ ఎలాంటి ఘటనలు జరగకుండా చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడం జరిగినది.ఈ కార్యక్రమంలో బాపట్ల జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులుగుదే రాజారావుదళిత ప్రజా సంఘాల ఐక్యవేదిక జేఏసీ కన్వీనర్ తురుమెళ్ళ అమ్మేశ్వరరావుబహుజన సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు కాగిత కోటేశ్వరరావువిసికె పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ సలగల చంటిబాబు తదితరులు పాల్గొన్నారు.

# ఆటోడ్రైవర్లపై అక్రమ కేసులు సరికాదు

### పోలీస్ కమిషనర్‌కు ఆటో డ్రైవర్స్ అసోసియేషన్ నాయకులు వడ్లాని మాధవరావు వినతి



**విజయవాడ పశ్చిమ, ఆగస్టు 29, (ఆంధ్రపత్రిక):** ఆటో డ్రైవర్లపై విజయవాడ సిటీ పోలీసులు, ఆర్.టి.ఎ. అధికారులు అక్రమంగా బనాయిస్తున్న కేసులతో ఆటో డ్రైవర్లు ఆర్థికంగా ఎంతో కష్టనష్టాల పాలవుతున్నారని, ఇటువంటి కేసులు సరికాదని విజయవాడ పోలీస్ కమిషనర్ రాజశేఖర్ బాబుకు విజయవాడ సిటీ ఆటో ఓనర్స్ అండ్ డ్రైవర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు వడ్లాని మాధవరావు విజ్ఞప్తి చేశారు. గురువారం వన్ టౌన్‌లోని శంకర్ కేఫ్ సెంటర్ వద్ద ఉన్న తమ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ఆటో డ్రైవర్లు గాని, ఓనర్లు గాని యూనిఫాం ధరించి విధులను చేస్తూ, లైసెన్సులు, వెహికల్ సంబంధించిన ఇన్సూరెన్స్, ఫిట్నెస్, పొల్యూషన్ వగైరాలను సక్రమంగా సకాలంలో చెల్లిస్తున్నా మన్నారు. కానీ కొందరు పోలీసు అధికారులు, ఆర్.టి.ఎ. అధికారులు కావాలనే ఉద్దేశపూర్వకంగా ఆటో డ్రైవర్ల పై ఏదో ఒక నెపంతో కేసులు బనాయిస్తున్నారని అన్నారు. అలాగే విజయవాడ సిటీ కి సమీపంలోని ప్రాంతాల్లో రిజిస్టర్ అయిన ఆటోలపై నగరంలో కేసులు పెడుతూ వేధించడం సరికాదని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. 2002-03 సంవత్సరం నుం డి ఆనాటి సిటీ పరిస్థితి రీత్యా ఆర్.టి.ఎ. అధికారులు అర్బన్ లో నూతన ఆటో పర్మిట్లను నిలుపుదల చేశారని,కాని విజయవాడ రూరల్ ప్రాంతాల్లోని నిరుద్యోగులు వారి కుటుంబపోషణ నిమిత్తం ఆటోలను కొనుక్కొని, అక్కడ సరైన సంపాదన లేక, విధిలేని పరిస్థితులలో గత కొన్ని సంవత్సరాలుగా అర్బన్ నందు ఆటోలను త్రిప్పుకొనుచున్నారని మాధవరావు వివరించారు. తదుపరి వివిధ సంఘాల విజ్ఞప్తి మేరకు రూరల్ మండలంలోని అడ్రస్సులతో మా నూతన ఆటోలకు పర్మిట్లను మంజూరు చేయడం జరిగింది. ఆ విధంగా విజయవాడ సిటీలో నగర ప్రజల అవసరాల నిమిత్తం ఆటోలను వినియోగిస్తున్నారన్నారు. ఆటోలను నడుపుతూ సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ గా జీవిస్తున్న వారిపై పోలీస్ అధికారులు గానీ ఆర్టీఏ అధికారులు కానీ చాలా సంవత్సరాల పాటు ఎటువంటి కేసులు పెట్టలేదని అన్నారు. అయితే కొంతకాలం నుంచి వారు ఇటువంటి ఆటోలపై కేసు నమోదు చేస్తున్నారని ,ఇది సరికాదని పేర్కొన్నారు. ఇటువంటి ఆటోలకు కూడా విజయవాడ నగరంలోని పోలీస్ స్టేషన్ల వారీగా నెంబర్లను కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో అసోసియేషన్ నాయకులు సనకా వెంకటేశ్వరరావు, మజ్జి మురళి, గొరిపర్తి గోపాలకృష్ణ, పైలా వెంకటరమణ, లక్ష్మణరావు ,ఈ. సింహాచలం, శానపల్లి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# న్యూ భగత్‌సింగ్‌నగర్‌లో రు.11లక్షలతో రోడ్ల నిర్మాణం

### 45వ డివిజన్ కార్పొరేటర్ మాధురీలావణ్య



**విజయవాడ పశ్చిమ, ఆగస్టు 29, (ఆంధ్రపత్రిక):** స్థానిక న్యూ భగత్‌సింగ్ నగర్ లో 11 లక్షల రూపాయలతో రోడ్లు, సైడ్ కాలువల నిర్మాణం చేపట్టినట్లు 45వ డివిజన్ కార్పొరేటర్ మైలవరపు మాధురి లావణ్య చెప్పారు. గురువారం న్యూ భగత్‌సింగ్‌నగర్ లో రోడ్డు , కాలువల నిర్మాణ పనులకు ఆమె శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాధురీలావణ్య మాట్లాడుతూ విజయవాడ ఎంపీ కేశినేని శివనాద్ ,విజయవాడ పశ్చిమ శాసనసభ్యులు వై.సుజనా చౌదరి తదితర పెద్దల నాయకత్వంలో 45 వ డివిజన్ సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా తాము పనిచేస్తున్నట్లు వివరించారు. తెలుగుదేశం నాయకులు మైలవరపు కృష్ణ మాట్లాడుతూ 45వ డివిజన్‌లో తమ దృష్టికి వచ్చిన సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తున్నట్లు చెప్పారు. విజయవాడ ఎంపీ కేశినేని చిన్ని, పశ్చిమ శాసనసభ్యులు వై. సుజనా చౌదరి సహాయ సహకారాలతో 45వడివిజన్ అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా జరిగిన తెలుగు భాషా దినోత్సవ వేడుకలు



**బంటుమిల్లి,ఆగస్టు 29 ( ఆంధ్రపత్రిక):** స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం తెలుగు భాషా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. తెలుగు శాఖ సారథ్యంలో జరిగిన ఈ భాషా దినోత్సవ వేడుకలకు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్. ఎస్.జగన్మోహనరావు అధ్యక్షత వహించి, కార్యక్రమాన్ని నడిపించారు. తెలుగు భాష మాధుర్యాన్ని గొప్పతనాన్ని విదేశీయుడైన సిపి. బ్రౌన్ లాంటి వాళ్లే గొప్ప చేసినట్లుగా ఆయన పలికారు. తెలుగు శాఖ అధ్యక్షుడు డాక్టర్. జి బి ఆనంద కుమార్ వ్యాఖ్యాతగా ఈ వేడుకలు ఘనంగా జరిగాయి . ప్రముఖ సాహితీ విమర్శకులు బొడ్డపట్ల చంద్రశేఖర్ ముఖ్య అతిథిగా పాల్గొని,తెలుగు భాష మాధుర్యాన్ని మరి ముఖ్యంగా సవర భాషకు గిడుగు రామ్మూర్తి పంతులు చేసిన విశేషమైన సేవను,భక్తిని ఆయన కళ్ళకు కట్టినట్టుగా వివరించారు. వ్యవహారిక భాష ఉద్యమాన్ని ముందుకు నడిపిం చిన గిడుగురామ్మూర్తి పంతులు యొక్క సేవా దృక్పథాన్ని చంద్రశేఖర్ వివరించారు. ఆత్మీయ అతిథిగా పాల్గొన్న ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ జ్యోతి తెలుగు భాష యొక్క గొప్పతనాన్ని వివరించారు. బంటుమిల్లి మండల విద్యాశాఖ అధికారిణి బి. త్రిపుర సుందరి తెలుగు భాష మాధుర్యాన్ని, ప్రముఖులు గొప్ప చేసిన వివిధ సందర్భాలను పరిచయం చేశారు. భాషా దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన ముచ్చటగా మూడు నిమిషాలు, కవితల పోటీ, వ్యాసరచన, సాహితీ క్విజ్ మొదలైన పోటీల్లో గెలుపొందిన ప్రథమ, ద్వితీయ, తృతీయ విజేతలకు ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ జగన్ మోహన రావు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ బి దేవ జయరాజు,తెలుగు శాఖాధిపతి డాక్టర్ జి బి ఆనందకుమార్, ఐక్యూఏసి కోఆర్డినేటర్ ఆర్. హిమాలినీ దేవి, జహీదా బేగం, డాక్టర్ సత్య రాజేష్, చలం ప్రసాద్, రత్న మొదలైన అధ్యాపకులతో పాటు విద్యార్థి నీ విద్యార్థులు పాల్గొన్నారు. ఈ భాషా దినోత్సవ వేడుకల్లో ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు విద్యార్థినీ విద్యార్థులను ఉర్రూత లూ గించాయి. హిమాలినీ దేవి వందన సమర్పణ చేశారు.

### యల్.బి.ఆర్.సి.ఈ లో తెలుగు భాషా దినోత్సవం వేడుకలు



**మైలవరం, ఆగస్టు 29: (ఆంధ్రపత్రిక):** స్థానిక లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో గురువారం తెలుగు భాషా దినో త్సవం వేడు కల ను య న్ .యస్.యస్ విభాగం ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డా.కె.అప్పారావు మాట్లాడుతూ తెలుగు లో వాడుక భాషా ఉద్యమ పితామహుడు గిడుగు వెంకట రామ మూర్తి గ్రాంధిక భాషలో ఉన్న తెలుగు వచనాన్ని ప్రజల వాడుక భాషలోకి తీసుకు వచ్చి నిత్యా వ్యవహారంలోని భాషలో ఉన్న అందా న్ని, విలువను తెలియచెప్పిన మహనీయుడు అని కొని యడా రు. మరియు ఆంధ్రప్రదేశ్ లో వ్యవహారిక భాషోద్యమానికి మూల పురుషుడని అందువలన గిడుగు వెంకట రామమూర్తి జయంతి ఆగష్టు 29 ని తెలుగు బాషా దినోత్సవంగా జరుపుకుంటున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డా.బి.రమేష్ రెడ్డి, డీన్స్, వివిధ విభాగాధిపతులు, యన్.యస్.యస్ అధికారి డా.బి.శివ హరి ప్రసాద్, అసిస్టెంట్ యన్.యస్.యస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ న, మరియు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# రాష్ట్ర పండుగగా శ్రీకన్యకా పరమేశ్వరి ఆత్మార్పణ దినోత్సవం

### సీఎం, డిప్యూటీ సీఎంలకు ఆర్యవైశ్యుల కృతజ్ఞతలు



**విజయవాడ పశ్చిమ, ఆగస్టు 29, (ఆంధ్రపత్రిక):** శ్రీకన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆత్మర్పణ పర్వదినం మహొత్సవాన్ని రాష్ట్ర ప్రభుత్వ పండుగగా ఆమోదించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు, రాష్ట్ర క్యాబినెట్ కు, కూటమి ప్రభుత్వానికి, వాసవి ఫౌండేషన్ చైర్మన్ వి వి కె . నరసింహారావు ధన్యవాదాలు తెలిపారు. ఆర్యవైశ్య కార్పొరేషన్ కు నిధులు కేటాయించి కార్పొరేషన్ ను బలోపేతం చేయాలని, రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. గురువారం వన్‌టౌన్‌లోని కన్యకా పర మేశ్వరి కళ్యాణమండపంలో ఆర్య వైశ్య మహాసభ ఆధ్వర్యంలో మీడియా సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో పలువురు ఆర్యవైశ్య మహా సభ ప్రతి నిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వివికె. నరసిం హారావు మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇచ్చిన మాట మేరకు కూటమి ప్రభు త్వం కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆత్మార్పణ పర్వదిన మహొత్సవాన్ని రాష్ట్ర ప్రభుత్వ పండుగగా క్యాబినెట్ సమావేశంలో ఆమోదించినందుకు ఆర్యవైశ్యుల తరపు న కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వం వద్దకు ఆర్యవైశ్యుల కోరికను బలంగా తీసుకువెళ్లిన ఆర్య వైశ్య రాష్ట్ర నాయకులు దూండి రాకేష్‌కు అభినందనలు తెలిపారు. ఆర్యవైశ్య కార్పొరేషన్ కు నిధులు కేటాయించి బలోపేతం చేయాలని, నిరుపేదలైన ఆర్య వైశ్యులను ఆదుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్ర మంలో మాజీ కార్పొరేటర్ నూకల నాగేశ్వరరావు, వాసవి క్లబ్ గవర్నర్ కె ఎల్ వి. సతీష్, జాలాది వెంకటేశ్వరరావు, నున్న కృష్ణ, సింహాద్రి గోపి, వంకాయల ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు.

# బాపట్ల వైసీపీ జిల్లా ఉపాధ్యక్షులు సతీమణి మృతి



**కొరిశపాడు, ఆగస్టు 29 ( ఆంధ్రపత్రిక):** అద్దంకి మాజీ ఎంపీపీ బాపట్ల జిల్లా వైసీపీ పార్టీ ఉపాధ్యక్షులు జ్యోతి హనుమంతరావు సతీమణి ఎమేలమ్మ దీర్ఘకాలంగా అనా రోగ్యంతో బాధపడుతూ కొంత కాలంగా మం చానికే పరిమితమై గురువారం ఉదయం 7:00 గంటల సమయంలో మరణించారు. ఏమేలమ్మ అద్దంకి జడ్పీటీసీ జ్యోతి వెంకట రత్నం. మాతృ మూర్తి. నివాళులర్పించిన వారి లో మాజీ శాసనసభ్యులు బిసిహెచ్ గరటయ్య ఎస్సి ఎస్టీ, బీసీ ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు జ్యోతి రమేష్ వివిధ సంఘాల నాయకులు ఉపాధ్యాయులు వైసీపీ పార్టీ కార్యకర్తలు, అభిమానులు నివాళులర్పించారు.

### ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవం, తెలుగు భాషా దినోత్సవం



**మైలవరం, ఆగస్టు 29: (ఆంధ్రపత్రిక):** వ్యావహారిక భాషలో నేడు తెలుగు భాషాభివృద్ధికి కృషి చేసిన మహనీయులు గిడుగు వెంకట రామమూర్తి పంతులు జన్మదినోత్సవం ను గురువారం నాడు మైలవరం నియోజకవర్గం కొండపల్లి మున్సిపాలిటీ పరిధిలోని కొండపల్లి జెడ్పి హై స్కూల్ ప్లస్ లో ఘనంగా నిర్వ హించారు. దీని ప్రకారం ప్రతి యొక్క ఈ రోజును తెలుగు బాషా దినోత్సవంగా నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా పాఠశాల విద్యార్థినిలు ప్రదర్శించిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టు కున్నాయి. జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి పద్మలత మాట్లాడుతూ భాషా దినోత్సవంతో,నేడు హకీ మాంత్రికుడి పుట్టిన రోజు జాతీయ క్రీడా దినోత్సవం కూడా అని వివరించారు. తెలుగు ఉపాధ్యాయిని పి హనీరాణి గిడుగు రామమూర్తి పంతులుని గూర్చి తెలుగు భాషాభివృద్ధికి పెద్ద ముందడుగు గిడుగు అని పేర్కొన్నారు. విధ్యార్థులు 10 వ తరగతి చదువుతున్న బండ్రెడ్డి జాహ్నవి గిడుగు రామమూర్తి పంతులు వేషము ధరించి దర్శన మిచారు. తెలుగు తల్లి అలంకరణలో జి కీర్తన పద్మజ మరియు కాటిసీనులో అందర్నీ అలరించారు. ఈ సందర్భంగా నిర్వహించిన ఆటలు మరియు సాంస్కృతి కార్యక్రమాలలో విద్యార్థులకు బహుమ తులు అందజేశారు.సత్యహరిశ్చంద్రుడుగా విద్యార్థిని కె.కావ్య చక్కని అభినయం చేశారు.

# నియోజకవర్గంలో పలు కార్యక్రమాలకు హాజరైయిన ఎమ్మెల్యే గళ్ళా మాధవి



**గుంటూరు,ఆగస్టు 29,(ఆంధ్రపత్రిక):** గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో పలు కార్యక్రమాలకు ఎమ్మెల్యే గళ్ళా మాధవి హాజరయ్యారు. తొలుత గుంటూరు పట్టాభిపురం మెయిన్ రోడ్డు నందు నూతన జిమ్ ను ఎమ్మెల్యే గళ్ళా మాధవి ముఖ్య అతిధిగా హాజరయ్యి ప్రారంభించారు. ఈ సందర్భముగా గళ్ళా మాధవి మాట్లాడుతూ మారుతున్న జీవన శైలికి అనుగుణంగా మన ఆరోగ్యాన్ని కాపాడుకునెందుకు ప్రతి ఒక్కరు వ్యాయమం చేయాలనీ గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి పిలుపునిచ్చారు. వ్యాయామం చేయటం ద్వారా శారీరకంగా కాకుండా మానసికంగా అభివృద్ధి చెందడానికి అవకాశం ఉంటుందని అన్నారు. నేటి ఆధునిక జీవన శైలిలో కంప్యూటర్లు ఫోన్లుకే పరిమాతమై అనేక వ్యాధుల భారం పడుతున్న నేపథ్యంలో వ్యాయామానికి చాలా మంది దూరమవుతున్నారని ఇలా కాకుండా ప్రతి ఒక్కరు ప్రతిరోజు వ్యాయామానికి ప్రత్యేక సమయం కేటాయించి ఆరోగ్యాన్ని రక్షించుకునేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. అదేమాదిరిగా 42వ డివిజన్ కాలనీ నారాయణ స్కూల్ నందు విద్యార్థులకు అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి గళ్ళా మాదవి ముఖ్య అతిధిగా హాజరయ్యి విద్యార్థులను ఉద్దేశించి,వారిలో స్ఫూర్తిని నింపే విధముగా ప్రసంగించారు. అనంతరం ఇన్నర్ రింగ్ రోడ్డు నందు నేషనల్ స్పోర్ట్స్ డే సందర్భంగా జరిగే హాకీ టోర్నమెంట్ కార్యక్రమానికి హాజరయ్యి పోటీలను ప్రారంభించారు.

# లబ్ధిదారులకు త్వరలోనే పెన్షన్, రేషన్ కార్డులు అందజేస్తాం : ఎమ్మెల్యే నసీర్



**గుంటూరు,ఆగస్టు 29,(ఆంధ్రపత్రిక):** కూటమి ప్రభుత్వంలో లబ్ధిదారులకు పెన్షన్లు రేషన్ కార్డులు త్వరలోనే అందజేస్తామని ఎమ్మెల్యే నసీర్ అన్నారు. గురువారం ఉదయం 11వ డివిజన్ జానీ సూరజ్ నగర్, యానాది కాలనీ లో ఎమ్మెల్యే నసీర్ పర్యటించి స్థానికుల నుండి సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా స్థానికులు గత ప్రభుత్వంలో కరెంటు బిల్లులు ఎక్కువగా వచ్చిన అనే సాకులతో వృద్ధులకు పెన్షన్లు తీసేసారని, రోడ్లు డ్రైన్లు, సమస్య అధికంగా ఉందని ఎమ్మెల్యేకి వివరించారు. అనంతరం ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ త్వరలోనే పెన్షన్లు రేషన్ కార్డుల సమస్యలు తీరుతాయని వైసిపి ప్రభుత్వం లాగా సాకులు లేకుండా లబ్ధిదారులకు ఇచ్చిన మాట ప్రకారం 4000 రూపాయలు పెన్షన్ త్వరలోనే అందిస్తామని అన్నారు. జానీ సూరజ్ నగర్, యానాది కాలనీ లో ఉన్న రోడ్డు, అండర్ డ్రైనేజ్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని దాని నిర్మాణానికి అవసరమైన ఎస్టిమేషన్ను తయారు చేయాలని ఎమ్మెల్యే నసీర్ అధికారులను ఆదేశించారు. అలాగే తెలుగుదేశం పార్టీ హయాంలో లబ్ధిదారులకు కేటాయించిన టిట్కో గృహాలను నేటి వరకు వారికి అందించకపోవడం గత వైసిపి ప్రభుత్వ పాలకుల చేతకానితనమని. ఆ గృహాలు టిడిపి ప్రభుత్వంలో పూర్తి కావడంతో కేవలం చంద్రబాబు నాయుడు కి ఎక్కడ పేరు వస్తుందో అని అప్పటి సైకో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వాటిని ప్రజలకు అందజేయకుండా ఆ గృహాలను అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మార్చారన్నారు. త్వరలోనే మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆ టిట్కో గృహాలను లబ్ధిదారులకు అందజేస్తారని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వార్డ్ అధ్యక్షులు ఉస్మాన్, జమీర్, రియాజ్, ఆదిల్, ఖలీల్, తదితర అధికారులు కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

# తెలుగు భాషాభివృద్ధికి గిడుగు రామమూర్తి సేవలు ఎనలేనివి



**గుంటూరు,ఆగస్టు 29,(ఆంధ్రపత్రిక):** 2000 సంవత్సరాల తెలుగు భాషా చరిత్రలో గ్రాంథిక భాషను సరళమైన వ్యవహారిక భాష గా మార్చేందుకు గిడుగు రామమూర్తి చేసిన కృషి ఎనలేనిదని శాసనమండలి సభ్యులు కె ఎస్ లక్ష్మణరావు పేర్కొన్నారు. స్థానిక రైలుపేట కన్న ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో కీర్తిశేషులు గిడుగు రామమూర్తి జయంతోత్సవం సందర్భంగా మాతృభాషా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. గిడుగు రామమూర్తి చిత్రపటానికి పూలమాలలు వేసి అంజలి ఘటించిన అనంతరం తెలుగు భాష గొప్పతనం పై చిన్నారులు నృత్య రూపకాలు ప్రదర్శించారు. విద్యార్థినీ విద్యార్థులు మాతృభాష ప్రాధాన్యత గురించి ప్రసంగించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్సీ లక్ష్మణరావు మాట్లాడుతూ ప్రపంచంలో ఒక్క భారతదేశం మాత్రమే భిన్న భాషలు సంస్కృతులతో భిన్నత్వంలో ఏకత్వం తో విరాజిల్లుతున్నదన్నారు. విద్యార్థులు గా ఆంగ్ల భాష నేరవడం తప్పనిసరయినా మాతృభాషకు తొలి ప్రాధాన్యత ఇవ్వాలని చెప్పారు. అభ్యుదయ రచయితల సంఘం జాతీయ అధ్యక్షులు పెనుగొండ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ గిడుగు రామమూర్తి అనంతరం గురజాడ వెంకట అప్పారావు, కందుకూరి వీరేశలింగం, శ్రీ శ్రీ తదితరులు ఆధునిక వ్యవహారిక తెలుగు భాషా వికాసానికి ఎనలేని కృషి చేశారని కొనియాడారు. సభకు అధ్యక్షత వహించిన డైరెక్టర్ కన్నా మాస్టర్ మాట్లాడుతూ నాణ్యమైన విద్యాబోధన తో పాటు విద్యార్థుల సమగ్ర వికాసానికి కృషి చేస్తున్నట్లు వివరించారు. ఈ సందర్భంగా అరసం జాతీయ అధ్యక్షులు లక్ష్మీనారాయణ ను పాఠశాల డైరెక్టర్ కన్నా మాస్టర్, ప్రిన్సిపాల్ శ్రీదేవి, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు ఘనంగా సత్కరించారు.

# విజ్ఞాన్ యూనివర్సిటీలో వేడుకగా జాతీయ క్రీడా దినోత్సవం




**గుంటూరు,ఆగస్టు 29,(ఆంధ్రపత్రిక):** చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలో గురువారం ధ్యాన్‌చంద్ జయంతి సందర్భంగా ఫిజికల్ ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో జాతీయ క్రీడా దినోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ముందుగా జాతీయ జెండాతో భారీ ర్యాలీ చేపట్టారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వైస్ చాన్స్‌లర్ ప్రొఫెసర్ పీ.నాగభూషణ్ మాట్లాడుతూ ఒలంపిక్ క్రీడల్లో దేశానికి వరుసగా మూడు సార్లు స్వర్ణపతకాలను అందించిన ఘనత ధ్యాన్‌చంద్‌కే దక్కుతుందన్నారు. ఆయన పేరుమీదనే భారత ప్రభుత్వం క్రీడల్లో అత్యున్నత పురస్కారమైన "మేజర్ ధ్యాన్‌చంద్ ఖేల్‌రత్న" అవార్డును క్రీడాకారులకు అందజేస్తుందన్నారు. విద్యార్థులందరూ ఆటల్లో పాల్గొనాలనే ఉద్దేశంతో విజ్ఞాన్స్ యూనివర్సిటీలో మూడు సెమిస్టర్‌లలో స్పోర్ట్స్‌కు సంబంధించిన అంశాలకు మార్కులు కూడా కేటాయించామన్నారు. విద్యార్థులు స్పష్టమైన లక్ష్యాలను ఏర్పరచుకోవాలని, అనుకున్నది సాధించేదాకా కష్టపడి పనిచేయాలని పేర్కొన్నారు. విద్యార్థులు ఎప్పుడు కూడా నిర్లక్ష్యంగా ఉండకుండా ఎప్పుడు ఉల్లాసంగా, ఉత్సాహంగా ఉండాలని విద్యార్థులకు సూచించారు. అనంతరం వివిధ క్రీడల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలను, మెడల్స్‌ను అందజేసారు. కార్యక్రమంలో ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# కిసాన్ మోర్చాతో రైతుల అభివృద్ధి అభ్యున్నతికి కృషి



**గుంటూరు,ఆగస్టు 29,(ఆంధ్రపత్రిక):** గుంటూరు బిజెపి జిల్లా కార్యాలయం నందు కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు చిగురుపాటి కుమారస్వామి అధ్యక్షతన రాష్ట్ర కార్యవర్గ సమావేశం జరిగింది ముఖ్య అతిదులుగా దగ్గుబాటి పురందేశ్వరి మరియు రాష్ట్ర కిసాన్ మోర్చా ఇన్చార్జి, జాతీయ కార్యవర్గ సభ్యులు భారతీ మోహన్, కిసాన్ మోర్చా జాతీయ ఉపాధ్యక్షులు ఎస్.సురేష్ రెడ్డి పాల్గొన్నారు.

ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందరేశ్వరి సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడుతు దేశంలో ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ లోను ఎన్డీఏ ప్రభుత్వం కొనసాగుతున్నది ప్రజలందరూ బిజెపికి సానుకూల దృక్పదంతో ఉన్నారు కావున అత్యధిక సంఖ్యలో ప్రజల నుండి సభ్యత్వాలు చేర్పించాలని ఇందులో భాగంగా వివిధ మోర్చాలు ప్రత్యేకించి కిసాన్ మోర్చా ద్వారా రైతులలోకి పార్టీని అభివృద్ధి చేయాలని రైతులను అత్యధిక సంఖ్యలో సభ్యులుగా చేర్పించి భారతీయ జనతాపార్టీ ప్రధాని నరేంద్రమోదీ రైతు పక్షపాత పార్టీ కాబట్టి రైతుల యొక్క సానుకూల దృక్పథాన్ని అనుసరించి సభ్యత్వాలు అత్యధిక సంఖ్యలో చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా కుమారస్వామి మాట్లాడుతూ రైతులు వద్దకు సభ్యత్వం కొరకు వెళ్ళినప్పుడు రైతు సమస్యలు తెలుసుకుని ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్ళి పరిష్కారం కొరకు ప్రయత్నించాలని చెప్పారు. గత ప్రభుత్వం రైతులను విస్మరించిందనీ, ఈప్రభుత్వం రైతులకు మేలు చేస్తుందని ఎదురు చూస్తున్నారని, అందుకు కృషిచేయాలని రాజకీయ తీర్మానం ఆమోదించడం జరిగింది. కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు చిగురుపాటి కుమారస్వామి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో రాష్ట్ర కిసాన్ మోర్చా ఇన్చార్జి, జాతీయ కార్యవర్గ సభ్యులు భారతీ మోహన్, కిసాన్ మోర్చా జాతీయ ఉపాధ్యక్షులు ఎస్.సురేష్ రెడ్డి బిజేపీ రాష్ట్ర కార్యదర్శి మట్టా ప్రసాదు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు సురేంద్రనాథ్ రెడ్డి, పాకాలపాటి రవిబాబు, బిజెపి జిల్లా అధ్యక్షులు వనమా నరేంద్ర, కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు పాండురంగ విఠల్ కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు తుల్లిమిల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# బడ్జెట్లో దళితులకు గిరిజన ప్రజలకి బడ్జెట్ కేటాయించాలి



**కొరిశపాడు ఆగస్టు 29 ( ఆంధ్రపత్రిక ):** త్వరలో జరగబోయే అసెంబ్లీ సమావేశాలలో దళితులకి గిరిజనులకి బడ్జెట్ కేటాయించాలని ప్రకాశం జిల్లా డి బి ఆర్ సి కమిటీ కోఆర్డినేటర్ దార్ల కోటేశ్వరరావు తెలిపారు ప్రకాశం జిల్లా దళిత గిరిజన బడ్జెట్ వాచ్ కమిటీ ఆధ్వర్యంలో ఎస్సీ రిజర్వ్ నియోజకవర్గమైన సంతనూతలపాడు శాసనసభ్యులు బి.ఎన్.విజయ్ కుమార్ కి ప్రకాశం జిల్లా దళిత గిరిజన బడ్జెట్ వాచ్ కమిటీ సభ్యులతో కలిసి రాష్ట్రంలో త్వరలో ప్రవేశపెట్టి నున్న 2024 -25 వార్షిక బడ్జెట్ లో ఎస్సీ ఎస్టీ కాంపోనెంట్ క్రింద వివిధ పథకాల కోసం విధులు కేటాయింపు పై అసెంబ్లీ చర్చించాలని వినతి పత్రం ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో దార్ల కోటేశ్వరావు తో పాటు బడ్జెట్ వాచ్ కమిటీ సభ్యులు వివిధ నియోజకవర్గాల కోఆర్డినేటర్లు పాల్గొన్నారు

# జడ్పీ పాఠశాలలో ఘనంగా తెలుగు భాషా దినోత్సవం



**వేటపాలెం, ఆగస్టు 29 (ఆంధ్రపత్రిక):** తెలుగు భాషా వ్యవహారిక ఉద్యమ పితామహుడు గిడుగు వెంకట రామమూర్తి జన్మదినం సందర్భంగా నిర్వహించే తెలుగు భాషా దినోత్సవాన్ని స్థానిక జిల్లా పరిషత్ పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. గురువారం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఫణి సత్యనారాయణ మాట్లాడుతూ గ్రాంథిక భాషలో ఉన్న తెలుగు వచనాన్ని ప్రజల వాడుక భాషలోకి తీసుకువచ్చిన మహనీయుడు గిడుగు రామ్మూర్తి అని పేర్కొన్నారు. అనంతరం స్వాతంత్ర దినోత్సవం నాడు నిర్వహించిన వివిధ రకాల పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు అందజేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు జానమ్మ, వసుధ, విజయలక్ష్మి, భాగ్యశ్రీ, వ్యాయామ ఉపాధ్యాయురాలు శ్రావణి, తదితరులు పాల్గొన్నారు.

# తెలుగుకు ఎత్తిన గొడుగు గిడుగు



**గుంటూరు ,ఆగస్టు 29 (ఆంధ్రపత్రిక):** తెలుగు భాష పండితుల దగ్గర నుంచి సామాన్యుల దాకా చేరాలని కావ్యాలలోని సొగసులు చదివి అందరూ ఆనందించాలన్న లక్ష్యంతోనే గిడుగు రామమూర్తి పంతులు గ్రాంధిక భాషను కాదని వ్యవహా భాష కోసం ఉద్యమం చేసి విజయం సాధించాడని సుప్రసిద్ధ కథా రచయిత కాట్రగడ్డ దయానంద్ అన్నారు. గురువారం గిడుగు రామమూర్తి పంతులు జయంతి, తెలుగు భాష దినోత్సవం సందర్భంగా స్థానిక హిందూ కళాశాల తెలుగు విభాగం ఆధ్వర్యంలో సభ జరిగింది. సభకు కళాశాల వైస్ ప్రిన్సిపాల్ కేవీఎస్ దుర్గాప్రసాద్ అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న దయానంద్ మాట్లాడుతూ గిడుగు సవర జాతికి లిపిని ఏర్పర్చేందుకు తన జీవితాన్ని అంకితం చేసి తీవ్ర కష్టనష్టాలకోర్చాడని, ఆయన కృషిని నేటి తరం స్ఫూర్తిగా తీసుకుని తెలుగును రక్షించుకోవాలన్నారు. ప్రముఖ రచయిత కందిమళ్ల శివప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థులు నెలకొక పద్య నేర్చుకున్నా ఎన్నో వందల పద్యాలను విద్యార్థి దశలో సులువుగా నేర్చుకోవచ్చన్నారు. సభాధ్యక్షుడు కేవీఎస్ దుర్గాప్రసాద్ మయసభలో దుర్యోధన ఏక పాత్రలోని భాషణలను, పోతన భాగవతంలోని మందార మకరంద మాధుర్యమున దేలు పద్యంలోని తెలుగు వాచక సొగసులను విశ్లేషించి తెలుగు తీయదనాన.

# ఘనంగా తెలుగు భాషా , జాతీయ క్రీడా దినోత్సవం



**ఆగిరిపల్లి,ఆగస్టు 29 (ఆంధ్రపత్రిక):** ఆగిరిపల్లి మండలం చొప్పరి మెట్ల, సింహాద్రి అప్పారావుపేట , సీతారామపురం గ్రామాలలోని ఎంపీయూపీఎస్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలుగు భాషా దినోత్సవం, జాతీయ క్రీడా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులకు వారి జీవిత చరిత్రలను గురించి వివరించి ఈ రోజంతా తెలుగులోనే మాట్లాడాలని సూచి ంచారు మధ్యాహ్నం నుండి ఆటలు పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ,ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యా కమిటీ చైర్మన్ లు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయిలో కర్రసాము పోటీలకు ఎంపికైన కలిదిండి ఇంగ్లీష్ మీడియం విద్యార్థులు



**కలిదిండి, ఆగస్టు 29,(ఆంధ్రపత్రిక):** ఈనెల 31వ తేదీన శ్రీకా కుళం లో రాష్ట్రస్థాయిలో నిర్వహించే కర్ర సామ పోటీలకు కలిదిండి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ విద్యార్థిని విద్యార్థులు 16 మంది పాల్గొంటున్నట్లు కరస్పాండెంట్ సానా వెంకట రామారావు, చైర్మన్ మీనా సరస్వతి గురువారం తెలిపారు. మణికంఠ, చందు, భగవాన్ కృష్ణ సత్య కుమార్ స్వామి, కార్తీక్, సిద్ధార్థ్, జగదీష్ రామ్, హనీఫ్, విశ్వేశ్వరరావు హస్వంత్, ఏంజెల్, ప్రయోగ, సుమ, తేజ దుర్గ శ్రీసాయి కృష్ణ, కర్రసాము కోచ్ అందుగల మధుబాబు ఈ పోటీ లలో పాల్గొంటారు అన్నారు. మన జిల్లాకి మరియు మన మండలానికి మంచి పేరు తీసుకురావాలని కరస్పాండెంట్ సాన వెంకట రామారావు, చైర్మన్ సానా మీనా సరస్వతి ప్రిన్సిపాల్ కేజే పాండు రంగారావు ఆకాంక్షించారు. పోటీలకు బయలుదేరిన విద్యార్థులకు విజయం సాధించాలని చెప్పారు.

# విద్యార్థులకు క్రీడాదుస్తులు బహుకరణ






**నూజివీడు, ఆగస్టు 29, (ఆంధ్రపత్రిక ):** జాతీయ క్రీడా దినోత్సవంని స్థానిక జిల్లా పరిషత్ బాలికల హైస్కూల్లో గురువారం ఘనంగా నిర్వహించారు. దళిత రత్న బత్తుల వీరమ్మ జ్ఞాపకార్థం పలువురు విద్యార్థులకు క్రీడా దుస్తులను ఆమె కుమార్తెలు ఈ సందర్భంగా బహుకరించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయలు వి వి ఎన్ సత్యనారాయణ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి క్రీడల పట్ల అవగాహన పెంచుకోవాలని తెలిపారు. చదువుతో పాటు క్రీడలు కూడా ఎంతో అవసరం అని తెలిపారు. ప్రతి సంవత్సరము కూడా జాతీయ క్రీడా దినోత్సవం జరుపుకుంటామని తెలిపారు. హాకీ మాంత్రికుడు ధ్యాన్ చంద్ పేరు మీద నిర్వహించుకుంటామని తెలిపారు. 1905 లో ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని అలహాబాద్ లో ఆగష్టు 29 న జన్మించారు. ప్రపంచ దేశాలలో మేటి హాకీ క్రీడాకారుడుగా గుర్తుంపు పొందిన మేజర్ ధ్యాన్ చంద్. ట్రిపుల్ ఒలంపిక్ గోల్డ్ మెడలిస్ట్. బెర్లిన్ ఒలంపిక్స్ ఫైనల్స్ లో 8 -1 స్కోర్ తో జర్మనీపై గెలుపొందటం జరిగినది అని తెలిపారు. 1928, 1932, 1936 ఒలంపిక్స్ లో గోల్డ్ మెడల్ సాధించారు. క్రీడా దినోత్సవంని పురస్కరించుకొని విద్యార్థులకు వ్యాస రచన వక్తృత్వ, డ్రాయింగ్ పోటీలు నిర్వహించారు. బాలికల జిల్లా పరిషత్ హైస్కూల్ ఉపాధ్యాయురాలు బత్తుల అనురాధ, బత్తుల బాల కోటేశ్వరిల సౌజన్యంతో ఆమె మాతృమూర్తి దళితరత్న అవార్డు గ్రహిత బత్తుల వీరమ్మ జ్ఞాపకార్థం 24 మంది విద్యార్థులకు క్రీడా దుస్తులను బహుకరించారు. విద్యార్థులకు క్రీడాదుస్తులను అందజేశారు. పీడీ కిరణ్, పీడీ సరళ, స్టాఫ్ సెక్రటరీ వేద ప్రభ, జాయింట్ సెక్రటరీ శాంతి కుమారీలు పాల్గొన్నారు.

# తెలుగు వాడుక భాషా ఉద్యమ పితామహుడు గిడుగు రామమూర్తి





**కలిదిండి, ఆగస్టు 29,(ఆంధ్రపత్రిక):** గ్రాంధిక భాషలో ఉన్న తెలుగు వచనాన్ని ప్రజల వాడుక భాషలోకి తీసుకువచ్చి, నిత్య వ్యవహారం లోని భాషలో ఉన్న అందాన్ని, వీలూనూ తెలియచెప్పిన మహనీయుడు గిడుగు వెంకట రామమూర్తి అని దేవాదాయ శాఖ ఆలయ ఈవో శింగనపల్లి శ్రీనివాసరావు అన్నారు. కలిదిండిలో గురువారంతెలుగు భాష దినోత్సవం శాఖ గ్రంధాలయం కలిదిండి, కలిదిండి సాహితీ మిత్రుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న శింగనపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ శిష్ట జన వ్యవహారిక భాషను గ్రంథ రచనకు స్వీకరింప చేయటానికి చిత్తశుద్ధితో కృషి చేసిన అచ్చ తెలుగు పిడుగు గిడుగు రామమూర్తి అని అన్నారు. కళా రంగంలో భార్యాభర్తలు రాణించటం అరుదుగా ఉంటుందని, దుగ్గిరాల పరమేశ్వర రావు, గంగామణి దంపతులు పౌరాణిక నాటకాలలో వివిధ పాత్రలు పోషిస్తూ గుర్తింపు పొందారు అన్నారు. సాహతి మిత్రుడు చెక్క జగన్ మాట్లాడుతూ ఒకనాడు సంస్కృతం గ్రాధిక పదాలతో కూడి ఉన్న తెలుగు భాషా పదాలని నేడు మనం వాడుతున్న సులభమైన తెలుగు పదాలుగా మార్చి తెలుగు వ్యాకరణానికి కొత్త రూపం తీసుకొచ్చిన తెలుగు భాష వ్యాకరణ మూల పురుషుడు గిడుగు రామ్మూర్తి అని అన్నారు. ప్రముఖ రంగస్థలం నటులు దుగ్గిరాల పరమేశ్వరరావు గంగామణి దంపతులు మాట్లాడుతూ తెలుగు భాష దినోత్సవం రోజు మమ్మల్ని సన్మానించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. అనంతరం రంగస్థలం నటులు దుగ్గిరాలపరమేశ్వరరావు గంగామణి దంపతులు మరియు తెలుగు ఉపాధ్యాయురాలు ఎస్.పద్మలత లను శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ముందుగా గిడుగు రామ్మూర్తి చిత్రపటానికి పుష్పాలను అలంకరించి. ఘనంగా నివాళులుఅర్పించారు. వివిధ పాఠశాలల విద్యార్థులకు తెలుగు పద్యాల పోటీ నిర్వహించారు. పోటీలలో శశి స్కూల్ విద్యార్థులు చిరంజీవి లౌక్య ప్రధమ , చిరంజీవి దీక్షిత, ద్వితీయ, చిరంజీవి భాను శ్రీ తృతీయ బహుమతులకు న్యాయానిర్నేతలు ఎంపిక చేశారు .తదుపరి వక్తలు తెలుగు భాష ఔన్నత్యాన్ని గొప్పతనాన్ని విద్యార్థులకు తెలియజేశారు. తెలుగు భాష వ్యవహారిక సైలిలో అందరికీ అర్థమయ్యే రీతిలో గిడుగు రామ్మూర్తి చేసిన కృషిని కొనియాడారు. తదుపరి బహుమతి ప్రధానోత్సవం నిర్వహించారు. ప్రోత్సాహక బహుమతులను వాసవి క్లబ్ కలిదిండి గోల్డ్ అధ్యక్షుడు బత్తుల రఘు, చెక్క జగన్ అందజేశారు. ఎల్ ఆర్ పోలిశెట్టి సాహితీ మిత్రులు , జగన్మోహనరావు సాహితీ మిత్రులు, బాబురావు , విటల్ పాండురంగారావు, కె.సత్యనారాయణమూర్తి పాఠకులు పాల్గొన్నారు.

# సెప్టెంబర్ 8న బాడీ బిల్డింగ్, కెటిల్ బెల్ ఛాంపియన్ షిప్ - 2024

## బ్రోచర్ ఆవిష్కరించిన మాజీమంత్రి ఆలపాటి రాజేంద్ర ప్రసాద్.



**గుంటూరు ,ఆగస్టు 29,(ఆంధ్రపత్రిక):** సెప్టెంబర్ 8న గుంటూరు బృందావన్ గార్డెన్స్ లోని యన్.టి.ఆర్. స్టేడియంలో జోనల్ బాడీ బిల్డింగ్ ఛాంపియన్ షిప్, స్టేట్ లెవల్ కెటిల్ డెల్ ఛాంపియన్ షిప్ - 2024 పోటీలు జరగనున్నాయి. గుంటూరు జిల్లా ఫిట్నెస్ బాడీ బిల్డర్స్ అసోసియేషన్ బాడీ బిల్డింగ్ ఛాంపియన్ షిప్ ని, ఆంధ్రప్రదేశ్ గిరవయ్ స్పోర్ట్స్ అసోసియేషన్ కెటిల్ బెల్ స్పోర్ట్స్ ఛాంపియన్ షిప్ ని నిర్వహిస్తున్నాయి. ఈ మేరకు గుంటూరు జిల్లా ఫిట్నెస్ బాడీ బిల్డర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్, మాజీమంత్రి ఆలపాటి రాజా గురువారం పోటీలకు సంబంధించిన బ్రోచర్లని ఇన్నర్ రింగ్ రోడ్డులోని క్యాంప్ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆలపాటి మాట్లాడుతూ గుంటూరు కేంద్రంగా పోటీలు జరగడం శుభపరిణామం అని, జిల్లా పేరు, ప్రతిష్టలు పెరిగేలా పోటీలు నిర్వహించాలని ఆకాంక్షించారు. గుంటూరు జిల్లా ఫిట్నెస్ బాడీ బిల్డర్స్ అసోసియేషన్ సెక్రటరీ నాగగౌతమ్, కెటిల్ బాల్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి ఎం.డి జావిద్ అహ్మద్, ఫిజియోథెరపిస్ట్ డాక్టర్ సతీష్ కుమార్, అభిషేక్, రాజ్ కుమార్ తదితరులు బ్రోచర్ ఆవిష్కరణ కా ర్యక్రమంలో పాల్గొన్నారు.

# ఓటుకు నోటు కేసు..

(మొదటిపేజీ తరువాయి)

జరిపిన జస్టిస్ బీఆర్ గవై నేతృత్వంలోని ధర్మాసనం ఆయన అభ్యర్థనను తిరస్కరించింది. జగదీశ్ రెడ్డి తరపున సీనియర్ న్యాయవాది సుందరం వాదనలు వినిపించారు.

# త్వరలో 'భారత్ డోజో యాత్ర'

(మొదటిపేజీ తరువాయి)

న్యాయ యాత్ర పేరిట వేల కిలోమీటర్లు ప్రయాణించా.ఆ యాత్రలో ఫిట్‌గా ఉండేందుకు ప్రతి రోజు సాయంత్రం మార్షల్ ఆర్ట్స్‌లో శిక్షణ తీసుకున్నారు. యాత్రలో భాగంగా నేను బస చేసే ప్రాంతంలో యువ మార్షల్ ఆర్ట్స్ విద్యార్థుల్ని కలిశాను' అని రాహుల్ గాంధీ ట్వీట్‌లో పేర్కొన్నారు. ఈ మార్షల్ ఆర్ట్స్‌ని యువతకు పరిచయం చేయాలన్నదే మా లక్ష్యం. మార్షల్ ఆర్ట్స్ ద్వారా ఎలాంటి హింస లేకుం డానే సెల్ఫ్ డిఫెన్స్ చేసుకోవచ్చు. సమాజంలో అందరూ సేఫ్‌గా ఉండాలంటే ఇలాంటి టెక్నిక్స్ కచ్చి తంగా నేర్చుకోవాలి' అని ట్వీట్‌లో పేర్కొన్నారు.

# ఆఫ్ఘనిస్తాన్‌లో భూకంపం

(మొదటిపేజీ తరువాయి)

సంభవించాయి.ఇప్పటివరకు అందిన సమాచారం ప్రకారం.. ఈ భూకంపం ఉదయం 11:26 గంటలకు సంభవించింది. దాని తీవ్రత రిక్టర్ స్కేల్‌పై 5.7 గా నమోదైంది. ఈ భూకంప కేంద్రం ఆఫ్ఘనిస్థాన్‌లో కాకుండా.. భారత కొంచెం దగ్గరగా ఉంటే, భారీ నష్టం జరిగే అవకాశం ఉండేది.నేషనల్ సెంటర్ ఆఫ్ సిస్మోలజీ ప్రకారం.. ఈ భూకంపం యొక్క కేంద్రం భూమికి 255 కిలోమీటర్ల దిగువన ఉంది. భూకంప కేంద్రం ఆఫ్ఘనిస్తాన్‌లోని అష్కాషామ్‌కు 28 కిలోమీటర్ల దూరంలో ఉందని చెప్పారు. ఆ కారణంగా.. ఢిల్లీ-ఎన్‌సీఆర్‌లో కూడా తేలికపాటి ప్రకంపనలు వచ్చాయి. అయితే.. భారతదేశంలో తీవ్రత చాలా తక్కువగా ఉన్నందున కొంతమందికి భూకంపం గురించి తెలియదు. ఆఫ్ఘనిస్థాన్‌కు ఆనుకుని ఉన్న పాకిస్థాన్‌లోని ఖైబర్ పఖ్తుంఖ్వా ప్రాంతంలో భూకంప తీవ్రత ఎక్కువగా కనిపించింది. అయితే భూకంపం కారణంగా.. ప్రాణ, ఆస్తి నష్టం జరిగినట్లు ఎలాంటి సమాచారం లేదు.భూకంప తీవ్రత ఎక్కువగా ఉందని.. అయితే ఉపరితలంపై అంతగా ప్రభావం చూపలేదని నేషనల్ సెంటర్ ఫర్ సిస్మోలజీ తెలిపింది. భూకంప కేంద్రం భూమికి 255 కిలోమీటర్ల దిగువన ఉండటమే ఇందుకు కారణం అని పేర్కొంది. సాధారణంగా రిక్టర్ స్కేలుపై 5.7 తీవ్రతతో వచ్చిన భూకంపం గణనీయమైన ప్రభావాన్ని చూపుతుంది. అయితే ఈసారి ఎక్కువ లోతు కారణంగా ఎటువంటి నష్టం జరగలేదు. అలాగే.. భారతదేశంలో ఢిల్లీ-ఎన్‌సిఆర్‌లో చాలా చిన్న ప్రకంపనలు వచ్చాయి. జమ్మూకశ్మీర్‌లో తీవ్రత కాస్త ఎక్కువగా ఉంది. భూకంప కేంద్రం కాబూల్‌కు ఈశాన్యంగా 277 కిలోమీటర్ల దూరంలో ఉంది. ఈ క్రమంలో.. పాకిస్తాన్, భారతదేశానికి భూకంపం ప్రభావం చాలా తక్కువగా ఉంది.

# వైసిపికి ఇద్దరు ఎంపీలు రాజీనామా

(మొదటిపేజీ తరువాయి)

తెలిపారు. తెదేపాలో చేరుతున్నట్లు ఇప్పటికే మోపిదేవి వెంకటరమణ ప్రకటించారు. బీద మస్తాన్‌రావు కూడా అదే బాటలో వెళ్లనున్నట్లు తెలుస్తోంది. రాజీనామా సమర్పించిన అనం తరం పార్లమెంట్ వద్ద బీద మస్తాన్‌రావు మీడియాతో మాట్లాడారు. తనకు మరో నాలుగేళ్లు, మోపిదేవికి ఇంకో రెండేళ్ల పదవీ కాలం మిగిలి ఉండగానే రాజీనామా చేశామన్నారు. ఎలాంటి ప్రలోభాలకు లోనుకాకుండా స్వచ్ఛం దంగా పదవులను వదులుకున్నట్లు చెప్పారు. రాజకీయ భవిష్యత్తుపై కుటుంబసభ్యులు, అనుచరులతో చర్చించాక నిర్ణయం తీసుకుంటానన్నారు. స్థానిక రాజకీయాలపై తనకు ఆసక్తి లేదని నవ్వుతూ వ్యాఖ్యానించారు. మోపిదేవి తొలి నుంచి నియోజకవర్గంలో ఉంటూ అనేక పదవులు చేపట్టారన్నారు.మరో ఆరుగురు వైకాపా ఎంపీలు కూడా తమ పదవులతో పాటు, ఆ పార్టీకి రాజీనామాలు చేసేందుకు సిద్ధమవుతున్నట్లు తెలిసింది. ఈ ఎనిమిది మందిలో నలుగురు తెదేపా వైపు, మరో నలుగురు భాజపా వైపు చూస్తున్నారని అంటున్నారు. తొలినుంచి రాజకీయాల్లో ఉన్నవారు తెదేపా, వ్యాపార వర్గాలనుంచి వచ్చినవారు భాజపా వైపు వెళ్లవచ్చని అంటున్నారు. దీనిపై ఒకట్రెండు రోజుల్లో పూర్తి స్పష్టత వచ్చే అవకాశముంది.

# ఆ అపోహలు నమ్మొద్దు

(మొదటిపేజీ తరువాయి)

చేస్తున్నాయని తితిదే అదనపు ఈవో వెంకయ్య చౌదరి అన్నారు. అపోహలు, అవాస్తవాలు నమ్మవద్దని భక్తులకు విజ్ఞప్తి చేశారు.లడ్డూ విక్రయ విధానంలో ఎలాంటి మార్పు లేదని స్పష్టం చేశారు. లడ్డూ ప్రసాదం బ్లాక్ మార్కెట్, దళారులను అరికట్టేందుకు చిన్న మార్పు చేసినట్టు చెప్పారు. దర్శనం టికెట్లు, టోకెన్లు లేని భక్తులకు ఆధార్ కార్డు నమోదుతో రెండు లడ్డూలు విక్రయిస్తామని తెలిపారు. దర్శన టికెట్, టోకెన్ కలిగిన భక్తులకు ఉచితంగా ఒక లడ్డూతో పాటు నాలుగు నుంచి ఆరు లడ్డూలు విక్రయిస్తామని వెల్లడించారు. సామాన్య భక్తులకు మేలు చేసే విధంగా లడ్డూ విక్రయ విధానం కొనసాగుతుందన్నారు.

# ఎపిలో పింఛన్‌దారులకు శుభవార్త

(మొదటిపేజీ తరువాయి)

నెల 31వ తేదీనే ఇస్తున్నట్లు మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ప్రకటించారు.మంత్రి కొండపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ.. "1వ తేదీన పింఛన్ ఇచ్చే క్రమం ఆదివారం వచ్చింది. పింఛన్‌దారులకు ఇబ్బంది కలగకుండా చూడటమే ప్రభుత్వ విధి. గవర్నమెంటు ఉద్యోగులకు ఆదివారం సెలవు కావున పెన్షన్ పంపిణీ వాయిదా వేయకుండా ఒక రోజు ముందుగానే శనివారం 31నే ఇచ్చేలా ముఖ్యమంత్రి చంద్రబాబు సూచించారు . కావున ఈ నెల 31వ తేదీన పింఛన్ ఇవ్వడం జరుగుతుంది. ఎవరైనా 31వ తేదీన పెన్షన్ తీసుకోని వారు ఉంటే వారికి 2వ తేదీన పెన్షన్ ఇవ్వడం జరుగుతుంది. ఈ విషయం పింఛన్ దారులందరూ గమనించాలి. పింఛన్‌దారులు 31వ తేదీన పింఛన్ తీసుకొనే ప్రయత్నం చేయాలి. లేని పక్షంలో 2వ తేదీన పింఛన్ తీసుకునే అవకాశం ఉంది. 31న, 2వ తేదీన పింఛన్ తీసుకునే పరిస్థితులున్నాయి. పింఛన్ దారులు ఈ రెండు రోజుల్లో ఏదో ఒక రోజు పెన్షన్ తీసుకునే అవకాశం కల్పించుకోవాలి. సాధ్యమైనంతవరకు 31వ తేదీనే పెన్షన్ తీసుకోవడానికి ప్రయత్నించాలి. భవిష్యత్తులో కూడా ఎప్పుడైనా 1వ తేదీన ఆదివారం వస్తే 31వ తేదీన పింఛన్ ఇచ్చే అవకాశం ప్రభుత్వం కల్పిస్తుంది. కావున ప్రస్తుతం31 లేదా 2వ తేదిన ఎప్పుడైనా పెన్షన్ తీసుకోవచ్చు." అని మంత్రి తెలిపారు.

# కొత్త మద్యం పాలసీకు రూపకల్పన

(మొదటిపేజీ తరువాయి)

నాదెండ్ల మనోహర్, కొండపల్లి శ్రీనివాస్, సత్యకుమార్ యాదవ్, గొట్టిపాటి రవి కుమార్‌లు ఉండనున్నారు. ప్రస్తుతమున్న మద్యం పాలసీని కేబినెట్ సబ్ కమిటీ సమీక్షించనుంది. వివిధ రాష్ట్రాల్లో ఉన్న మద్యం పాలసీలను మంత్రి వర్గ ఉపసంఘం అధ్యయనం చేయనుంది. మద్యం దుకాణాలు, బార్లు, బేవరేజెస్ కంపెనీల వంటి వాటిల్లో వివిధ రాష్ట్రాలు అమలు చేస్తున్న విధానాలను పరిశీలించనుంది. ఇప్పటికే వివిధ రాష్ట్రాల్లో పర్యటించి అధ్యయనం చేసి ఇచ్చిన అధికారుల నివేదికను మంత్రి వర్గం ఉపసంఘం పరిశీలించనుంది. మద్యం పాలసీ రూపకల్పనలో భాగంగా వివిధ వర్గాల నుంచి అభిప్రాయాలు కూడా తీసుకోనుంది.

# మమతా బెనర్జీ నివాసంపై దాడికి కుట్ర

**కోల్‌కతా,ఆగస్టు 29 :** పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ నివాసంపై దాడికి కుట్ర పన్నారన్న ఆరోపణల నేపథ్యంలో అయిదుగురు వ్యక్తులను కోల్‌కతా పోలీసులు గురువారం అరెస్ట్ చేశారు. వుయ్ వాంట్ జస్టిస్ పేరుతో వాట్సప్ గ్రూప్ రూపొందించినట్లు వీరిపై ఆరోపణలు వెల్లువెత్తాయి. దీంతో వాట్సప్ గ్రూప్‌ను క్రియేట్ చేసిన వ్యక్తి, అడ్మిన్‌తోపాటు మరో ఇద్దరిని పోలీసులు అరెస్ట్ చేశారు.ఇక మనం నాబన్నాకు వెళ్లనవసరం లేదు, ఒక పని చేయండి. అందరం కలిసి సీఎం మమతా బెనర్జి నివసించే కాళీఘాట్‌కు వెళ్లి విధ్వంసం చేద్దాం. దాంతో సీఎం మమతా బెనర్జీ స్వయంగా తన పదవికి రాజీనామా చేస్తారంటూ వాట్సప్ గ్రూప్‌ల్లో ఓ గొంతు వైరల్ అయింది. అలాగే కాళీఘాట్‌ను ఎంత కాలం పోలీసులు భద్రత కల్పిస్తారు. గంటా? రెండు గంటలు? లేదా మూడు గంటలు?. అయినా కాళీఘాట్‌కు ఎంత మంది భద్రత కల్పిస్తారు. 20 లేదా 30 మంది. తాము కాళీఘాట్‌కు వెళ్తున్నాం.. మీరు రండి అంటూ పోలీసులకు సవాల్ విసురుతూ వ్యాఖ్యలు చేసిన వ్యక్తిని శుభం సేన్ శర్మగా గుర్తించారు. అతడిని సైతం పోలీసులు అరెస్ట్ చేశారు. దీంతో ఈ కేసులో మొత్తం అయిదుగురిని ఇప్పటి వరకు అరెస్ట్ చేశారు.ఇక పశ్చిమ బెంగ చాత్ర సమాజ్ పేరిట కొత్త సంస్థను ఏర్పాటు చేసిన ప్రబిర్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. కోల్‌కతాలో ట్రైయినీ వైద్యురాలి హత్యాచారం కేసులో సీఎం పదవికి మమతా బెనర్జి రాజీనామా చేయాలంటూ.. నాబన్నా అభిజన్ పేరుతో మంగళవారం పశ్చిమ బెంగ చాత్ర సమాజ్ ర్యాలీ నిర్వహించింది. ఈ ర్యాలీలో భారీ సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు. ఈ ర్యాలీని నిరోధించేందుకు కోల్‌కతా పోలీసులు చర్యలు చేపట్టారు. దీంతో పోలీసులు, ర్యాలీలో పాల్గొన్న వారి మధ్య ఘర్షణ చోటు చేసుకుంది. దాంతో పలువురు గాయపడ్డారు. అందుకు సంబంధించిన 200 మందిని పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ వ్యవహారంపై బీజేపీ నిరసన వ్యక్తం చేసింది. బుధవారం 12 గంటల పాటు బంద్‌కు బీజేపీ పిలుపునిచ్చింది. ఈ బంద్ జరుగుతున్న వేళ.. పలు ప్రాంతాల్లో హింసాత్మక ఘటనలు చోటు చేసుకున్నాయి.ఆగస్ట్ 9వ తేదీ తెల్లవారుజామున కోల్‌కతాలోని ఆర్ జీ కర్ మెడికల్ కాలేజీలో పోస్ట్ గ్రాడ్యుయేషన్ ట్రైయినీ వైద్యురాలిపై హత్యాచారం జరిగింది. ఈ ఘటన చోటు చేసుకున్న నాటి నుంచి నేటి వరకు మమతా బెనర్జీ ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరపై సర్వత్ర ఆరోపణలు వెల్లువెత్తాయి. దీంతో ఈ కేసు దర్యాప్తులో కోల్‌కతా హైకోర్టు జోక్యం చేసుకుంది. ఈ కేసును సీబీఐకి అప్పగించాలని పోలీసులను ఆదేశించింది. ఇప్పటికే ఈ కేసులో నిందితుడు సంజయ్ రాయి, వైద్య కళాశాల ప్రిన్సిపల్ సందీప్ ఘోష్‌తోపాటు మరో నలుగురికి పాలీగ్రాఫ్ పరీక్షను నిర్వహించాలని కోర్టు ఆదేశించింది. దీంతో వారికి ఈ పరీక్ష నిర్వహించిన సంగతి తెలిసిందే.

# వేగంగా రాజధాని పనులు జరగాలి

(మొదటిపేజీ తరువాయి)

లోగో రూపొందించాలని సూచించారు. 'అమరావతి దేవతల రాజధాని. అలాంటి గొప్ప రాజధాని పట్ల గత ప్రభుత్వం దుర్మార్గంగా వ్యవహరించింది. ఇప్పుడు రాజధాని పనులు వేగవంతం కావాలి. పనుల విషయంలో ఎక్కడా రాజీ వద్దు.' అని సీఎం అధికారులకు సూచించారు.90 రోజుల్లో సీఆర్డీఏ కార్యాలయ నిర్మాణం పూర్తి కావాలని నిర్దేశించారు. రాజధాని ప్రాంతంలో త్వరితగతిన జంగిల్ క్లియరెన్స్ పనులు పూర్తి చేయాలని అన్నారు. రాజధానిలో ఎటు చూసినా సాంకేతిక సౌలభ్యత ఉట్టిపడాలన్నారు. నాణ్యతలో ఎక్కడా రాజీ పడొద్దని.. అత్యాధునిక టెక్నాలజీని ఉపయోగించాలని సూచించారు. రాజధానిలో ప్రభుత్వ భవనాల నిర్మాణం పూర్తి చేయడానికి పట్టే సమయం, పనులు చేపట్టేందుకు టెండర్లు పిలవడం వంటి అంశాలపైనా సమావేశంలో ఆయన సమీక్షించారు. అటు, హ్యాపీ నెస్ట్ ప్రాజెక్టుపైనా సీఎం చంద్రబాబు సమీక్షించారు. రాజధాని ప్రాంతంలో నివాసం ఉండాలని కోరుకునే వారి కోసం 14 ఎకరాల్లో ఈ ప్రాజెక్టును రూపొందించామని.. అయితే, 2019లో వైసీపీ హయాంలో దీనికి గ్రహణం పట్టిందన్నారు. ఈ ప్లాట్లన్నీ అప్పట్లో ఒక్క గంటలోనే అమ్ముడు



పోయాయని గుర్తు చేసుకున్నారు. అనం తరం ఈ ప్రాజెక్టును అప్పటి ప్రభుత్వ చర్యలతో కొనుగోలుదారులు వెనక్కి వెళ్లిపోయారని అన్నారు. గత ప్రభుత్వ చర్యల కారణంగా వచ్చిన నష్టాన్ని పూడ్చేలా విధానాలు రూపొందించాలని సీఎం ఆదేశించారు. రాజధాని ప్రాంతంలో జంగిల్ క్లియరెన్స్ పనుల కోసం 190 ప్రొక్లెయి న్లు వినియోగిస్తు న్నామని.. 60 శాతం పనులు పూర్తైనట్లు అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. మరోవైపు, విశాఖ, విజయవాడల్లో మెట్రో రైలు ప్రాజెక్టు పనులను సైతం త్వరితగతిన పూర్తి చేయాలని సీఎం చంద్రబాబు అధికారులకు సూచించారు. విశాఖ మెట్రో రైలు ప్రాజెక్టును రెండు ఫేజుల్లో చేపడతామని ఏపీ మెట్రో రైల్ కార్పొరేషన్ ఎండీ రామకృష్ణారెడ్డి సీఎంకు వివరించారు. అటు, విజయవాడలోనూ రూ.11 వేల కోట్లతో 38 కి.మీ మేర చేపట్టబోయే మెట్రో రైలు నిర్మాణ ప్రాజెక్ట్ పనులను సైతం వేగవంతం చేయాలని సీఎం నిర్దేశిరచారు. సెప్టెంబర్ 15లోగా అమరావతి రైతులకు వార్షిక కౌలు చెల్లిస్తామని ఏపీ మంత్రి నారాయణ తెలిపారు. రాజధాని అమరావతిపై సీఎం సమీక్ష అనంతరం ఆయన మీడియాకు వివరాలు వెల్లడించారు. అమరావతిలో ఇంకా 3,550 ఎకరాలు సేకరించాల్సి ఉందని అన్నారు. 'హ్యాపీనెస్ట్ ప్రాజెక్టుకు సీఎం క్లియరెన్స్ ఇచ్చారు. ప్రస్తుతం ఆ ప్రాజెక్టు పూర్తి కావాలంటే రూ.900 కోట్లు కావాలి. విశాఖ, విజయవాడ మెట్రో ప్రాజెక్టుల పూర్తికి సీఎం ఆదేశాలిచ్చారు. ట్రాఫిక్ సమస్యలు తగ్గాలంటే మెట్రోల వల్లే సాధ్యం.' అని మంత్రి పేర్కొన్నారు.

# 3 ఆడియోలు బయటకు!

(మొదటిపేజీ తరువాయి)

అడిగిన ప్రశ్నకు.. జ్వరం వచ్చిందని ఓసారి, ఆత్మహత్య చేసుకుందని మరోసారి.. ఇలా రకరకాల సమాధానాలు చెబుతూ వెంటనే ఆసుపత్రికి రావాలని చెప్పారు. దీంతో తీవ్ర భయాందోళనలకు గురైన ఆ పేద తల్లిదండ్రులు వచ్చి చూసేసరికి తమ ముద్దుల కూతురు ఆసుపత్రిలో విగతజీవిగా ఉండడం చూసి గుండెలు బాదుకున్నారు.ఆగస్టు 9న తమ కుమార్తె గురించి ఆసుపత్రి సిబ్బంది చెప్పిన విషయాలను వైద్య విద్యార్థిని తల్లిదండ్రులు న్యాయస్థానానికి వెల్లడించారు. సుమారు తెల్లవారుజామున 3 నుంచి 4గంటల సమయంలో విద్యార్థిని చనిపోయినట్లు భావిస్తుండగా.. ఉదయం 10.53కు తల్లిదండ్రులకు ఆసుపత్రి సిబ్బంది తెలియజేసినట్లు వెల్లడైంది. ఆ సమయంలో ఫోన్ చేసిన వారు ఆందోళనకరంగా, భయపడుతున్నట్లు తేలింది. ఇందుకు సంబంధించిన మూడు ఆడియో క్లిప్పులు కూడా ప్రస్తుతం వైరల్‌గా మారాయి.ఆర్‌జీ కర్ ఆసుపత్రి సిబ్బందిలో ఒకరు మొదట ఫోన్ చేశారు. "మీ కుమార్తెకు అస్వస్థతకు గురయ్యారు. వెంటనే ఆసుపత్రికి రాగలరా?" అని అడిగారు. అనుమానించిన విద్యార్థిని తండ్రి.. తన కుమార్తెకు ఏమైందని అడగ్గా.. "మీరు ఇక్కడకు వస్తే ఏం జరిగిందని డాక్టర్లు వెల్లడిస్తారు" అని చెప్పి పెట్టేశారు.మరికొన్ని నిమిషాలకు ఆసుపత్రి నుంచి మరో కాల్ వచ్చింది. "ఆమె పరిస్థితి విషమంగా ఉంది. సాధ్యమైనంత తొందరగా రండి" అని చెప్పగా.. తల్లిదండ్రులు మరింత ఆందోళనకు గురయ్యారు. అసలు మీరెవరు అని అడగ్గా.. నేను ఆసుపత్రి అసిస్టెంట్ సూపరింటెండెంట్ అనే సమాధానం వచ్చింది. మరింత సమాచారం అడిగినప్పటికీ అటునుంచి జవాబు లేదు.మరికొద్ది సేపటికి వచ్చిన మూడో ఫోన్ కాల్ విషాద వార్తను వినిపించింది. "ఆమె ఆత్మహత్య చేసుకుంది, చనిపోయినట్లుంది. పోలీసులు వచ్చారు. అందరం ఇక్కడే ఉన్నాం" అని ఓ వ్యక్తి చెప్పడం గమనార్హం. అరగంట సమయంలో ఇలా మూడుసార్లు మూడు విధాలుగా చెప్పిన విధానం పలు సందేహాలను లేవనెత్తుతున్నాయి.మరోవైపు వైద్య విద్యార్థినిపై అత్యాచారం, అనంతరం హత్య జరిగినట్లు ప్రాథమికంగా తేలింది. దీంతో తమ కుమార్తె అసలు ఎలా చనిపోయిందనే విషయాన్ని వైద్యులు చెప్పాలంటూ బాధిత కుటుంబీకులు ప్రశ్నిస్తున్నారు.

# వైకాపా మునిగిపోయే నావ

**- గేట్లు తెరవకుండానే టిడిపిలోకి వలసలు. ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు వ్యాఖ్య**

**విశాఖపట్నం, ఆగస్టు 29 (ఆంధ్రపత్రిక):**వైకాపా మునిగిపోయే నావ అని తెదేపా ఎమ్మెల్యే, మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు అన్నారు. విశాఖపట్నంలో తెదేపా రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు నివాసంలో గంటా విరీడియాతో మాట్లాడారు. పరిస్థితి చూస్తుంటే వైకాపాలో జగన్ తప్ప ఎవరూ మిగిలేట్లు లేరని వ్యాఖ్యానించారు. ఆ పార్టీలో ఈ పరిస్థితికి జగనే కారణమన్నారు. వైకాపా నేతలు తమ పదవులకు రాజీనామా చేసి తెదేపాలో చేరతామంటే స్వాగతిస్తామని గంటా చెప్పారు. ఒకప్పుడు అధికారంలో ఉన్నప్పుడు వైసీపీ అధినేత చేసిన సవాళ్లు అన్నీ ఇన్నీ కావు. మేము కానీ గేట్లు ఎత్తేస్తే టీడీపీప పూర్తిగా ఖాళీ అవుతుందంటూ సవాళ్లు విసిరేవారు. ఇప్పుడు అదే డైలాగ్‌ను మాజీ మంత్రి, టీడీపీ ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు జగన్‌కు అప్పజెప్పారు. తాము గేట్లు ఎత్తేస్తే వైసీపీ పూర్తిగా ఖాళీ అవుతుందని గంటా తెలిపారు. ఇవాళ ఇద్దరు ఎంపీలు మోపిదేవి వెంకట రమణ, బీద మస్తాన్ రావులు తమ పదవితో పాటు వైసీపీకి రాజీనామా చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో గంటా ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. గతంలో వైసీపీ మునుగుతున్న నావ అని అన్నానని.. అది ఇప్పుడు మునిగిపోయిన నావ అని ఎద్దేవా చేశారు. వైసీపీ ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు మా పార్టీలోకి రావడానికి వరదలాగా సిద్ధంగా ఉన్నారన్నారు. ఇలా పార్టీలోకి వచ్చిన వారు.. తమ పదవులకు రాజీనామా చేసి రావాలని తమ పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు చెప్పారని గంటా అన్నారు. రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వామ్యం కావడానికి వచ్చిన వారిని స్వాగతిస్తామని పేర్కొన్నారు.

# బెదిరించి భూములు దోపిడీ

**విశాఖ,ఆగస్టు 29 (ఆంధ్రపత్రిక):** రాష్ట్రంలో జరిగిన భూ కుంభకోణాలపై సిసోడియా నివేదికపై వచ్చే కేబినెట్‌లో చర్చించి లెక్కలన్నీ బయటపెడతామని, అక్రమాలకు బాధ్యులైన అందరి పైనా చర్యలు ఉంటాయని మంత్రి నారా లోకేష్ తెలిపారు. వైసీపీ పాలనలో విశాఖలో రాజారెడ్డి రాజ్యంగా అమలైందని ఆయన ఆరోపించారు. బెదిరించి భూముల దోపిడీ చేశారని.. ఆ క్రమంలో నేరాలు జరిగాయన్నారు.విశాఖ పట్టణం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌కు కేంద్రంగా మారుస్తామని మంత్రి పేర్కొన్నారు. ఆ దిశగా పెట్టుబడిదారులతో చర్చిస్తున్నామన్నారు. ఎన్డీఏకు ప్రజాక్షేత్రంలో మంచి తీర్పు వచ్చింది. ఇక కోర్టులో తీర్పు పెండింగ్‌లో ఉందన్నారు. ఓ పత్రిక తనపై తప్పుడు కథనాలు ప్రచురిం చిందని.. తప్పు చేసినట్టు ఆ పత్రిక ఒప్పుకోలేదని.. అందుకే 75కోట్లకు పరువు నష్టం దావా వేశానన్నారు. ఫీజు రీయింబర్స్‌మెంట్‌లో పాత విధానం అమలు చేస్తామని.. సెప్టెంబర్ 11న ముఖ్యమంత్రి సమక్షంలో ఫేజ్ రీయింబర్స్‌మెంట్ అమలు మీద నిర్ణయం తీసుకుం టామ న్నారు. అధికారం టీడీపీకి కొత్త కాదని.. తాను ఎప్పుడూ మంత్రిగా ఉన్నా ఖర్చులు అన్నీ తన సొంత డబ్బుతోనే పెడతానన్నారు. ప్రభుత్వం ఖర్చుతో కప్పు కాఫీ కూడా తాను తాగలేదన్నారు. జగన్మోహన్ రెడ్డి లాగా తనకు ప్రజాధనం లూటీ చేయడం రాదని మంత్రి ఆరోపించారు. రుషికొండ, సర్వేరాళ్ల కోసం వందల కోట్లు దుర్వినియోగం చేశారని విమర్శించారు. రెడ్ బుక్‌ను ఖచ్చితంగా ఫాలో అవుతానని ముందే చెప్పానన్నారు. ఏ అధికారులు చట్టాన్ని ఉల్లంఘించారో వాళ్ళను వదిలిపెట్టనని చెప్పానని.. తప్పు చేయని వాళ్ళ ఎందుకు భయపడాలని ప్రశ్నించారు.సినీనటికి వేధింపులు వ్యవహారం బయటకు వచ్చిందని.. ఎంత దుర్మార్గంగా వ్యవహరించారో ఆ నటి వేదన చూస్తే అర్థం అవుతోందన్నారు. వాటిలో అధికారుల ప్రమేయం బయటకు వస్తుంది.. వాటి అన్నింటి మీద విచారణ జరగాలన్నారు. గత ప్రభుత్వ విధానాల వల్ల స్కూలుకు వెళ్లే విద్యార్థుల సంఖ్య 35 లక్షలకు పడిపోయిందని ఆరోపణలు చేశారు. గత ప్రభుత్వం విద్యావ్యవస్థలో తీసుకున్న నిర్ణయాలను సమీక్షిస్తున్నామన్నారు. నాడు నేడు స్కీం.. మనబడి మన భవిష్యత్ పేరుతో కొనసాగుతుందన్నారు. సీబీఎస్ఈ కోర్సు పరీక్ష టఫ్‌గా ఉంటుందని.. వాళ్లకు సరైన ప్రిపరేషన్ కూడా పరీక్షలకు వెళ్లారని, అందుకే నెగటివ్ ఫలితాలు వస్తున్నా యన్నారు. విద్యా వ్యవస్థలో సంస్కరణలు అవసరమని, వాటిని అమలు చేయడం కోసం ఉపా ధ్యాయ సంఘాలు, మేధావుల అభిప్రాయాలను తీసుకుంటు న్నామన్నారు. రాష్ట్రంలో ఉన్న పరిశ్రమల విస్తరణ, కొత్త పెట్టుబడుల కోసం పారిశ్రామిక వేత్తలతో మాట్లాడు తున్నామని మంత్రి నారా లోకేష్ స్పష్టం చేశారు.

# చట్టం ముందు అందరూ సమానమే..

(మొదటిపేజీ తరువాయి)

సినీ నటి కాదంబరి జత్వాని కేసుపై ఆమె స్పందించారు. నటి కాదం బరి ఆన్‌లైన్‌లో ఫిర్యాదుచేశారన్నారు. కేసుపై విచారణ జరుగుతుందన్నారు. దర్యాప్తు కోసం ఓ మహిళా అధికారిని నియమిం చామని హోంమంత్రి అనిత తెలిపారు. ఓ అమ్మాయికి జరిగిన అన్యాయానికి న్యాయం చేస్తామన్నారు. కేసులో ఎంతటి వారు న్నా చట్టపరంగా శిక్షిస్తామన్నారు. చట్టం ముందు అందరూ సమానమేనని హోంమంత్రి పేర్కొన్నారు. పోలీసులు ప్రభుత్వానికి, ప్రజలకు జవాబుదారీ తనంగా ఉండాలన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో పోలీస్ వ్యవస్థను నిర్వీర్యం చేసి సొంత పనులకు ఉపయోగించుకున్నారని తెలిపారు. ఎక్సైజ్ విభాగాన్ని పూర్తిగా గత ప్రభుత్వం నిర్వీర్యం చేసిందన్నారు. దిశా పోలీస్ స్టేషన్లు ను మహిళా పోలీస్ స్టేషన్లుగా మార్చామని హోంమంత్రి పేర్కొన్నారు.సర్క్యూట్ హౌస్ లో వినాయక చవతి ఉత్సవాల అను మతిపై సింగల్ విండో పోర్టల్‌ను హోంమంత్రి అనిత ప్రారంభించారు. వినాయకచవితి ఉత్సవాలకు సింగిల్ విండో విధానంలో అనుమతులు మంజూరు చేస్తున్నామన్నారు. మొబైల్ ఫోన్ ద్వారా ఉత్సవాలకు అనుమతులు పొందవచ్చని తెలిపారు. రేపటి నుంచి యాప్ అందుబాటులోకి వస్తుంద న్నారు. యాప్ లో ఉత్సవాలకు సంబంధించిన వివరాలు నమోదు చేస్తే అన్ని విభాగాల అధికారులు పరిశీలించి అనుమతులు ఇస్తారని చెప్పారు. ఉత్సవాల్లో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు చర్యలు తీసుకుంటారని, ప్రజలు సహకరించాలని ఆమె కోరారు. వినాయక చవితి ఉత్సవాల్లో భద్రత విషయంలో రాజీపడే సమస్య లేదని స్పష్టం చేశారు. ఇతరులకు ఇబ్బందులు కలుగకుండా ఉత్సవాలు చేసుకోవాలని హోంమంత్రి సూచించారు.ముంబయి నటి కాదంబరి జత్వానిపై పెట్టిన అక్రమ కేసును రద్దు చేయాలని హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. న్యాయవాది నర్రా శ్రీనివాస్ ఈ పిటిషన్ వేశారు. జత్వాని కేసులో పోలీసులు, వైసీపీ నేతలు కుట్రపూరితంగా వ్యవహరించారని ఈ సందర్భంగా లాయర్ పేర్కొన్నారు. ఒక్కరోజులోనే విచారణ, సాక్ష్యాల సేకరణ ఎలా సాధ్యమన్నారు. ఫోర్జరీ కేసులో సంబంధం లేకపోయినా జత్వాని తల్లిదండ్రు లను అరెస్ట్ చేశారని ఆరోపించారు.

# బిల్లుల చెల్లింపులో అవకతవకలు

(మొదటిపేజీ తరువాయి)

మంత్రి పయ్యావుల కేశవ్ విస్మయం వ్యక్తం చేశారు. అప్పటి ఆర్థికశాఖ మంత్రి జిల్లా పర్యటనలో ఉన్నప్పుడే బిల్లులు విడుదల చేసినట్లు సమాచారం. గత తెదేపా ప్రభుత్వంలోని పనులకు బిల్లులు పెండింగ్‌లో ఉండగా వాటిని పూర్తి చేయకుండా.. తర్వాతి వైకాపా ప్రభుత్వంలోని బిల్లులు చెల్లించినట్లు గుర్తించారు. ఏ ప్రాతిపదికన ఈ చెల్లింపులు జరిగాయనే అంశంపై పయ్యావుల కేశవ్ ఆరా తీస్తున్నారు. యూసీల పేరుతో బిల్లుల చెల్లింపు జరిగిందనే వాదనను ఆర్థిక శాఖ వర్గాలు తెరపైకి తెచ్చాయి. మొత్తం ఘటనపై సీఎం చంద్రబాబుకు నివేదిక ఇచ్చేందుకు మంత్రి సిద్ధమ య్యారు. ఈ క్రమంలో గత ప్రభుత్వంలో చేసిన బిల్లుల చెల్లింపు అంశంపై ఆర్థికమంత్రి పయ్యావుల కేశవ్ సీరియస్‌గా ఉన్నారు. తనకు తెలియకుండా నిధులు ఎలా విడుదల చేస్తారని ప్రశ్నించారు. దాంతో ఉన్నతాధికారులు ఆగమేఘాల మీద ఏం జరిగిందో తెలుసుకునే ప్రయత్నం చేశారు. చివరికి యూసీల పేరుతో బిల్లుల చెల్లింపు జరిగిందని వివరించారు. నిధుల విడుదలకు సంబంధించి వ్యవహారంపై లోతుగా దర్యాప్తు చేస్తున్నారు. నిధుల విడుదల కోసం అడిగింది ఎవరు..? ఏ అధికారుల ఆదేశాలతో రిలీజ్ అయ్యాయనే అనే అంశాలపై నివేదిక రూపొందిస్తున్నారు. ఆ నివేదికను ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ అంద జేస్తారు. అసలు ఏం జరిగింది, తప్పు ఎక్కడ జరిగిందనే అంశంపై వివరిస్తారు. సీఎంకు నివేదిక అందజేసిన తర్వాత తదుపరి చర్యలు ఉంటాయి. బాధ్యులపై కఠిన చర్యలు ఉండే అవకాశం ఉంది.ఆ బిల్లులు ఎవరు చెల్లించారని సర్వత్రా చర్చ నెలకొంది. ఆర్థికశాఖ మంత్రి ఆమోదం పొందకుండా ఎలా బిల్లులు చెల్లిస్తారని చర్చ జరుగుతోంది. 2014లో తెలుగుదేశం హయాంలో పెండింగ్ బిల్లులు ఉన్నాయి. వాటిని గత వైసీపీ ప్రభుత్వం విడుదల చేయలేదు. అదే విషయాన్ని కొందరు టీడీపీ నేతలు ప్రస్తావిస్తున్నారు. ఆర్థికమంత్రి పయ్యావుల కేశవ్ జిల్లా పర్యటనలో ఉండగా.. ఆయనకు తెలియకుండా ఎలా బిల్లులు విడుదల చేస్తారని ప్రశ్నిస్తున్నారు. జరిగిన తప్పిదంపై ప్రభుత్వం సీరియస్‌గా ఉంది. తప్పు చేసిన వారిపై చర్యలు ఉంటాయని స్పష్టం చేస్తోంది.

# మోడీపై అవమానకర వ్యాఖ్యలు

**- థరూర్‌పై పరువు నష్టం కేసు ఎత్తివేతకు నిరాకరణ**

**న్యూఢిల్లీ, ఆగస్టు 29:**ప్రధాని నరేంద్ర మోదీపై శశిథరూర్ చేసిన అవమానకర వ్యాఖ్యలకు సంబంధించిన పరువు నష్టం కేసులో ఢిల్లీ హైకోర్టు ఆయనకు గట్టి షాకిచ్చింది. కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్‌పై దాఖలైన పరువు నష్టం కేసు విచారణను రద్దు చేసేందుకు హైకోర్టు నిరాకరించింది. దీంతో పాటు కాంగ్రెస్ నేత శశిథరూర్ పిటిషన్‌ను కోర్టు తిరస్కరించడంతో పాటు గతంలో ఉన్న నిషేధాన్ని కూడా ఎత్తివేయాలని ఆదేశించింది. కాంగ్రెస్ నాయకుడు శశి థరూర్ 2018 సంవత్సరంలో ప్రధాని మోదీని 'శివలింగంపై తేలు' అని వ్యాఖ్యానించారు. శశిథరూర్ చేసిన ఈ వివాదాస్పద వ్యాఖ్యలకు వ్యతిరేకంగా బీజేపీ నేత రాజీవ్ బబ్బర్ థరూర్‌పై పరువు నష్టం కేసు వేశారు. ఈ కేసులో ఢిల్లీ హైకోర్టు గురువారం తీర్పు వెలువరించింది. ఈ క్రమంలోనే బీజేపీ నేత రాజీవ్ బబ్బర్ తనపై వేసిన పరువు నష్టం కేసును కొట్టివేయాలని డిమాండ్ చేస్తూ కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్ ఢిల్లీ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. గతంలో ఈ కేసులో దిగువ కోర్టులో జరుగుతున్న విచారణలపై ఢిల్లీ హైకోర్టు స్టే విధించింది. అంతేకాదు 2019 ఏప్రిల్ 27న కింది కోర్టు శశిథరూర్‌కు జారీ చేసిన సమన్లపై కూడా హైకోర్టు స్టే విధించింది. అయితే ఇప్పుడు కోర్టు శశిథరూర్ పిటిషన్‌ను తిరస్కరించింది. స్టేను కూడా ఎత్తివేసింది.మోదీ శివలింగంపై కూర్చున్న తేలులాంటివాడని ఓ ఆర్‌ఎస్‌ఎస్‌కు చెందిన ఓ జర్నలిస్టు చెప్పారని శశిథరూర్ అన్నారు. మీరు వాటిని మీ చేతితో తీసివేయలేరు. వాటిని చెప్పులతో కొట్టలేరు.తేలును తాకేందుకు ప్రయత్నిస్తే కుట్టిస్తేయని, శివలింగాన్ని చెప్పుతో కొడితే విశ్వాసంలోని పవిత్ర సూత్రాలన్నీ బలహీనపడతాయని థరూర్ వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యలపై బీజేపీ నేత రాజీవ్ బబ్బర్ పరువు నష్టం కేసు దాఖలు చేశారు. థరూర్ వ్యాఖ్యలపై అభ్యంతరం వ్యక్తం చేశారు.

# ఎపి రాజకీయాల్లో కలకలం

(మొదటిపేజీ తరువాయి)

వివాదంగా మారుతున్నది. ఈ వ్యవహారంలో ముంబై నుంచి హీరోయిన్‌ను విజయవాడకు తీసుకొచ్చిన వ్యవహారాన్ని తాజా దర్యాప్తు కిడ్నాప్ కేసుగా మారనుండటంతో ఈ కేసు వ్యవహారం రాజకీయ నేతలకు, పోలీస్ అధికారులకు చుట్టుకొనే ప్రమాదం కనిపిస్తున్నది. ఈ కేసు విచారణాధికారిగా సీసీఎస్ ఏసీపీ స్రవంతీ రాయ్‌ను ఎన్టీఆర్ జిల్లా పోలీసు కమిషనరేట్ నియమించింది. ఇబ్రహీంపట్నం పీఎస్ లో కాదంబరిపై నమోదైన కేసుపై సమగ్రంగా విచారణ జరపాల్సిందిగా ఉత్తర్వులు జారీ చేశారు. కాదంబరిపై తప్పుడు కేసు పెట్టినట్లు వచ్చిన వార్తలపై వాస్తవాలు నిగ్గుతేల్చాలని ఆదేశాలు జారీ చేశారు. ముంబైనటి జత్వాని కేసులో విజయవాడ పోలీసులు కీలక నిర్ణయం తీసుకున్నారు. హిందీ హీరోయిన్‌తో విజయవాడకు చెందిన ప్రముఖ రాజకీయ నేత నేత కుమారుడు ప్రేమ వ్యవహారం నడిపారు. అయితే పెళ్లి వరకు వచ్చేసరికి కుటుంబం వ్యతిరేకించడంతో సదరు ప్రేమికుడు ప్లేట్ ఫిరాయించాడు. అయితే ఆ అమ్మాయి వినకపోవడం, బెదిరింపులకు పాల్పడటంతో రాజకీయ నేత తన పార్టీ కీలక నేతలకు తన కుమారుడి వ్యవహారాన్ని వివరించారు. విజయవాడ పోలీసులు ముంబై వెళ్లి బాధితురాలు.. హీరోయిన్ కుటుంబాన్ని బెదిరించి... వారిని విజయవాడకు తీసుకువచ్చారని ఆరోపణలు వచ్చాయి. ఆ తర్వాత 14 రోజులపాటు ఓ గెస్ట్ బంధించి వేధింపులకు పాల్పడ్డారని ఆరోపణ. ఆ తర్వాత ఆమెను చీటింగ్ కేసు నమోదు చేసి జైలుకు పంపారనే వార్తలు వెలుగుచేశాయి. అనేది మీడియాలో ప్రధానంగా వెలుగు చూశాయి. ఇప్పుడు ఈ కేసులో రాష్ట్ర ప్రభుత్వం అన్ని వివరాలు సేకరిస్తున్నది. ఈ కేసుపై ఆచీతూచీ వ్యవహరిస్తూ.. రాజకీయ నేతలు, పోలీసు అధికారులపై కేసులు పెట్టే ఆలోచనలో ఉంది. ఈ కేసు దిశగా అడుగులేస్తుందనే విషయం ఆసక్తికరంగా మారింది. పారిశ్రామిక వేత్తపై కేసు, లేదా విజయవాడ రాజకీయ నేత కుమారుడి ప్రేమ వ్యవహారం ఆధారంగా ఆ హీరోయిన్‌ను వేధించారా? అనేది తేల్చాల్సిన ప్రశ్నగా మారింది. ప్రభుత్వం, పోలీసులు చేసే దర్యాప్తు ఆధారంగా ఈ కేసులో నిందితులపై చర్యలు తీసుకొంటారనే విషయం చర్చనీయాంశ మవుతున్నది.

## శ్రీ సత్యసాయి మందిరంలో సామూహిక

# కుంకుమార్చనలు



కె.కోటపాడు, ఆగస్టు 29 (ఆంధ్రపత్రిక):నిరంతరం నామస్మరణ ఎవరుచేస్తారో వారిని భగవంతుడు సర్వకాల సర్వవస్థలయందు రక్షిస్తూనే ఉంటాడని శ్రీ సత్య సాయి సేవాసంస్థల జిల్లా ఆధ్యాత్మిక సమన్వయకర్త సాయిలక్ష్మి అన్నారు. శ్రావణమాసం "గురువారం ఏకాదశి"ని పురస్కరించుకొని మండలంలోని కింతాడ పంచాయతీ కూండ్రపువానిపాలెం శ్రీ రామ సత్య సాయి మందిరంలో శ్రీ సత్యసాయి భజన మండలి ఆధ్వర్యంలో గురువారం సాయిలక్ష్మి సామూహిక కుంకుమ అర్చనలు చేశారు. ఈ అర్చనను సాయిలక్ష్మి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ దైనందిన జీవితంలో భగవంతుని నామాన్ని స్మరించి దైవకార్యక్రమాల్లో పాల్గొవాలన్నారు. ఇదే మానవ జీవితానికి ఉత్తమమైందని అన్నారు. ఈ అర్చనలో భజన మండలి కన్వీనరు కన్నూరు చెల్లిబాబు శ్రీదేవి దంపతులు పాల్గొన్నారు. అత్యంత భక్తి,శ్రద్దలతో జరిగిన అర్చనలో శ్రీ సత్య సాయి సేవా సంస్థల జిల్లా అధ్యక్షుడు కశిరెడ్డి అప్పలనాయుడు, శ్రీ సత్య సాయి భజన మండళ్ళ మండల ఇన్చార్జి కన్నూరు అప్పలనాయుడు, సమితి కన్వీనరు బండారు నారాయణ పాత్రుడు, కె.కోటపాడు పీఏసీఎస్ మాజీ అధ్యక్షుడు జూరెడ్డి రాము, శ్రీరావాలమ్మ బిల్డింగ్ కన్స్ట్రక్షన్స్ నిర్వాహకులు కన్నూరు సూర్యనారాయణ, సేవాదళ్ సభ్యులు బండారు కన్నబాబు, నక్కెళ్ల మల్లేశ్వరరావు, కూండ్రపు సూరిబాబు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా

# తెలుగు భాష దినోత్సవం



రావికమతం, ఆగస్టు 29 (ఆంధ్రపత్రిక):మండల కేంద్రం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం తెలుగు భాష దినోత్సవం, జాతీయ క్రీడా దినోత్సవాలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా గిడుగు రామ్మూర్తి, మేజర్ ధ్యాన్ చంద్ చిత్రపటాలకు పూలమాలలో అలంకరించారు. తెలుగు భాష అభివృద్ధికి, గిడుగు రామ్మూర్తి చేసిన కృషిని ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. అలాగే మేజర్ ధ్యాన్ చంద్ దేశంలో క్రీడల అభివృద్ధికి తీసుకున్న చర్యలను కొనియాడారు. అనంతరం వ్యాసరచన, పాటలు, డిబేట్ పోటీలలో విజేతలైన విద్యార్థులకు బహుమతి ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎంసి చైర్మన్ బుసాల అప్పారావు, ప్రధానోపాధ్యాయులు మల్లికార్జునరావు, తెలుగు ఉపాధ్యాయులు బంటు సత్యారావు, పిఈటి లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ గురుకుల పాఠశాలలో నేడు

# వన మహోత్సవ కార్యక్రమం

**- ఎంపీడీవో పట్నాయక్**



వేపాడ, ఆగస్టు 29 (ఆంధ్రపత్రిక):మండల కేంద్రం వేపాడ శివారు బక్కు నాయిడపేట గ్రామంలో గల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాలలో జిల్లా కలెక్టర్ అంబేద్కర్ ఆదేశాల మేరకు ఉదయం 10 గంటల 30నిమిషాలకు వన మహోత్సవం కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని మండల పరిషత్ అభివృద్ధి అధికారి పట్నాయక్ తెలిపారు.ఈ కార్యక్రమానికి మండలంలోని అధికారులు అంతా హాజరు కావాలని ఆయన సూచించారు.

## నాగులాపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు స్కూల్ ఆఫ్ స్పోర్ట్స్ ఎక్సలెన్స్ అవార్డులో

# ద్వితీయ స్థానం



మునగపాక, ఆగస్టు 29 (ఆంధ్రపత్రిక): జాతీయ క్రీడా దినోత్సవం పురస్కరించుకొని అనకాపల్లి జిల్లా విద్యా శాఖ మరియు స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ సంయుక్తంగా నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, నాగులాపల్లి గ్రామం, మునగపాక మండలం జిల్లా స్థాయి స్కూల్ ఆఫ్ స్పోర్ట్స్ ఎక్సలెన్స్ అవార్డుల్లో ద్వితీయ స్థానం సాధించింది. ఈ బహుమతిని అనకాపల్లి ఎంఎల్ఏ కొణతాల రామకృష్ణ మరియు జిల్లా విద్యాశాఖ అధికారిణి ఎం.విజయలక్షమమ్మ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.శంకరరావు మరియు వ్యాయామ ఉపాధ్యాయులు ఎం.సూర్యనారాయణలకు అందజేసి, సత్కరించటం జరిగింది. ఈ అవార్డు పట్ల పాఠశాల ఉపాధ్యాయులను, విద్యార్థులను మునగపాక మండల విద్యాశాఖాధికారి శ్రీ వేణుగోపారావు మరియు శివనాయుడు, పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ పి.నూకలయ్య, పాల సంఘం అధ్యక్షులు దొడ్డి బుజ్జి, ఎంపీటీసీ మళ్ల కాశీ సురేష్, స్వచ్ఛంద సేవకుడు కాండ్రేగుల చందు, కమిటీ సభ్యులు మరియు గ్రామస్తులు అభినందించారు.

## బల్లంకి ఫీడర్ పరిధిలో నేడు విద్యుత్ సరఫరాకు

# అంతరాయం

**ఏపీ ఈపీడీసీఎల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సురేష్ బాబు**



వేపాడ, ఆగస్టు 29 (ఆంధ్రపత్రిక):మండల విద్యుత్ ఉపకేంద్రంలో బల్లంకి ఫీడర్ 11కే.వి మరమ్మత్తుల నిర్వహణలో భాగంగా శుక్రవారం ఉదయం 8గంటల నుండి మధ్యాహ్నం 2గంటల వరకు విద్యుత్ అంతరాయం కలుగుతుందని ఏపీ ఈపీడీసీఎల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జీ.సురే ష్ బాబు తెలిపారు.ఈ విషయాన్ని బల్లంకి ఫీడర్ పరిధిలోగల బానాది,ఎం.సింగవరం, కే.ఆర్ పేట ఏ.కె.జె పాలెం,కుమ్మపల్లి, నర్సంపేట, ఎన్. కె.ఆర్ పురం,భర్తవానిపాలెం, బక్కు నాయుడు పేట, రాయుడు పేట,చిన గుడిపాల, నల్లబిల్లి, సంజీవ మెట్ట తదితర గ్రామాలకు విద్యుత్ అంతరాయం ఏర్పడుతుందని ప్రజలు ఈ విషయాన్ని గమనించి సహకరించాలని ఆయన కోరారు.

# వైద్య సేవలపై సమీక్ష



అచ్యుతాపురం, ఆగస్టు 29 (ఆంధ్రపత్రిక):మాతా శిశు మరణాల నివారణ లక్షంగా వైద్య సిబ్బంది పనిచేయాలని అనకాపల్లి జిల్లా టాస్క్ ప్రధాన అధికారిణి డా.లూసీకార్డిలియా ఆదేశించారు. టాస్క్ ఫోర్స్ బృందంలోని జిల్లా గణంకాధికారి రామచంద్రరావు, డి.పీ.ఓ.జగదీశ్, ఐ.డి.ఎస్.పి కోఆర్డినేటర్ జనార్దన్ తో కూడిన టీమ్ హరిపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గల హరిపాలెం విలేజ్ హెల్త్ క్లినిక్ ను సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిల్లలు, గర్భిణీ స్త్రీలు, బాలింతలు రక్తహీనతతో మరణించకూడదని అందుకు సంబంధించిన వైద్య సదుపాయలు సకాలంలో అందించి రక్తహీనత సమస్య లేకుండా చూడాలని తెలిపారు. ప్రతి కాన్పు పి.హెచ్.సిలో జరగాలని కోరారు. అంగన్వాడీ కేంద్రాలలో గర్భిణీలు, బాలింతలు ఇచ్చే బలవర్ధక ఆహారాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఎప్పటికప్పుడు గ్రామాలలో సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించాలని కోరారు. గ్రామస్థాయిలో పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇచ్చి దోమల నివారణకు చర్యలు తీసుకోవాలని తెలియజేసారు. ఈ సందర్భంగా విలేజి హెల్త్ క్లినిక్ లో క్షేత్రస్థాయి వైద్య రికార్డులు పరిశీలించి ధ్రువీకరించారు. అనంతరం హరిపాలెం జిల్లా పరిషత్ స్కూల్లో 30మందికి రక్త పరీక్షలు చేసి పరిశీలించారు.ఈ కార్యక్రమంలో పీ.హెచ్.సీ వైద్యాధికారి డా.ఏ వసంత కుమార్, ఎం.పి.హెచ్.ఈ.ఓ శ్రీనివాస్, ఆరోగ్య పర్యవేక్షకులు సునీత, ఉమా మహేష్, వైద్య సిబ్బంది వరలక్ష్మి, నాగేశ్వరరావు, సుధ, మహాలక్ష్మి, దేముడమ్మ, లీల, ముకేశ్, రమణ,నాగలక్ష్మి,ఆశా కార్యకర్తలు మంగ, శ్యామల, పార్వతి పాల్గొన్నారు.

# వైసిపి ఐపీఎస్ పట్ల అరాచకాలు

**కొణతాల వెంకట్రావు ఆగ్రహం**



అనకాపల్లి.ఆగస్టు 29 (ఆంధ్రపత్రిక): ఐదు ఏళ్ల వైసిపి ప్రభుత్వంలో జరిగినా అరాచకాలు ఒక్కొక్కటిగా ఇప్పటికీ వెలుగు చూస్తున్నాయని ముంబై సినీ నటి పట్ల విజయవాడలోని ఇద్దరు ఐపీఎస్లు వ్యవహరించిన తీరు మహా దారుణంగా ఉందని ఆంధ్రప్రదేశ్ పోలీస్ వ్యవస్థకు మాయని మచ్చగా ఈ పరిణామం సూచిస్తుందని తెలుగు దేశం పార్టీ అనకాపల్లి పార్లమెంట్ మీడియా కోఆర్డినేటర్ కొణతాల వెంకటరావు ఐపీఎస్ వ్యవహార శైలిపై ధ్వజమెత్తారు. ముంబై పారిశ్రామికవేత్త సజ్జన్ జిందాలపై సినీనటి కాదంబరి ముంబైలో అతనపై కేసును పెట్టిన విషయం జగన్ దృష్టికి తీసుకురావడంతో ఆనాటి సకల శాఖ మంత్రికి కుక్కల విద్యాసాగర్ ఎపిసోడ్ ని తీసుకొచ్చి విజయవాడ పోలీస్ కమిషనర్ కాంతి రానా టాటా డీసీపీ విశాల్ గున్ని ఇద్దరినీ రంగప్రవేశంలోకి దించి ముంబై వెళ్లి కాదాంబరిని బెదిరించి చంద్రబాబు నాయుడుని అరెస్టు చేశా నువ్వు ఎంత అని ఆమెపై విరుచుకుపడి వారి తల్లిదండ్రులతో కలిపి విజయవాడ తీసుకువచ్చి అక్రమ కేసులు బనాయించి వేధించి మూడు రోజులు పాటు గెస్ట్ హౌస్లో ఉంచి ఏపీలో ఎంత పెద్ద వారైనా వైసీపీ నేతలతో పెట్టుకుంటే జైలుకు వెళ్ళవలసిందేనని మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పరిస్థితి చూశారా అని సినీనటి తల్లి ఆశ జత్వానినీ కాంతి రాణా టాటా విశాల్ గున్ని హెచ్చరించారని వెంకట రావు తెలిపారు. ఆనాటి ముఖ్యమంత్రి జగన్ రెడ్డి మౌఖిక ఆదేశాలతో సజ్జల రామకృష్ణారెడ్డి గుట్టుచప్పుడు కాకుండా గూడుపుఠాణి వ్యవహారాన్ని పూర్తి చేశారని, కేసును మాఫీ చేసేందుకే ఇలాంటి విద్రోహక చర్యలకు పాల్పడ్డారని వెంకటరావు అన్నారు. జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత జగన్ రెడ్డికి పోలీసులు ప్రైవేట్ సైన్యంలా పనిచేసి తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలపై అక్రమ కేసులు పెట్టి వేధించి జైలుకు పంపారని, ఐపీఎస్లు రౌడీల్లా చట్టాన్ని చేతుల్లోకి తీసుకొని తొత్తుల పని చేసిన ఐపీఎస్ లపై విచారణ చేయించి చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని, 78 సంవత్సరాల స్వతంత్ర ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోగాని, 14 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా చంద్రబాబు హయాంలో కానీ పోలీసులు, ఐపీఎస్లు ఏనాడు ఈ విధంగా వ్యవహరించలేదని ఐపీఎస్కు అర్థం లేకుండా గత వైసిపి ప్రభుత్వ హయాంలో 18 మంది ఐపీఎస్లు వ్యవహార శైలిపై విచారణ చేసి చట్టపరంగా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ హోం శాఖ మాత్యులు వంగల పూడి అనిత విచారణకు ఆదేశించాలని వెంకట రావు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పార్లమెంటు కార్యదర్శి మల్ల గణేష్ ఆర్గనైజింగ్ కార్యదర్శి కుప్పిలి జగన్ తదితరులు పాల్గొన్నారు.

# ఎలక్ట్రిక్ షాక్‌తో మృతి చెందిన బోయిన రామరాజు

**కుటుంబ సభ్యులు ఎన్టీఆర్ ఆసుపత్రి ముందు ఆందోళన**



అనకాపల్లి.ఆగస్టు 29 (ఆంధ్రపత్రిక): ఎలక్ట్రిక్ షాకుతో మృతి చెందిన బోయిన రామరాజుకు న్యాయం చేయాలంటూ కుటుంబ సభ్యులు. గ్రామస్తులు ఎన్టీఆర్ హాస్పిటల్ వద్ద ఆందోళన చేస్తున్నారు. బోయిన రామరాజు మృతదేహం ఎన్టిఆర్ హాస్పిటల్ వద్ద మార్చిలో ఉన్నది ఆర్ఎఆర్ఎస్ ఎలక్ట్రిసిటీ డిఈ వచ్చి జగన్నాధపురం సంఘటన స్థలానికి వెళ్లి పరిశీలించి వస్తానని మూడు గంటల వరకే రాలేదు సాయంత్రం మూడు గంటలకు వచ్చిన డిఈ ముద్ర కుటుంబ సభ్యులకు సంస్థ ద్వారా రావలసిన 15 లక్షలు తప్ప అదనంగా ఏమి మేము ఇవ్వలేమని చెప్పడంతో మృతిని కుటుంబ సభ్యులు అగ్రహవేశలతో ఆందోళన చేస్తున్నారు. అధికారులు సరైన సమాధానం చెప్పలేదని మృతిని బంధువులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు స్థానిక ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ ఐదు లక్షలు, మృతుని కుటుంబ సభ్యులకి కల్పించే విధంగా కృషి చేస్తాం చెప్పి వెళ్లిపోవడం జరిగింది . రెవిన్యూ పోలీస్ అధికారులు ఎవరూ ఈ సంఘటనపై సక్రమంగా స్పందించలేదు దీనితో కుటుంబ సభ్యులు మరింత ఆందోళన చెందుతూ హాస్పిటల్ ఆవరణలో ఆందోళన చేయడం జరిగింది. దీంతో హాస్పిటల్ ఆవరణ ఉద్రిక్త ఏర్పడింది ఈ సందర్భంగా సిఐటి జిల్లా అధ్యక్షులు ఆర్ శంకర్రావు, సిపిఎం మండల కార్యదర్శి గంటా శ్రీరామ్ ఈ ఆందోళనకి సంఘీభావం కలపడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం అధికారులు నిర్లక్ష్యంగా ఉన్నారని అన్నారు వెంటనే జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకొని సంస్పర్శరించాలని కోరారు లేదంటే ఆమన నిరాహార దీక్షల్లు చేస్తానని హెచ్చరించారు అంతవ రకు మృతిదేహాన్ని హాస్పటల్ నుండి తీసుకెళ్లమని హెచ్చరించారు. అధికారులు స్పందించకపోవడంతో హాస్పిటల్ గేటు వద్దకు వచ్చి ఆందోళన కొనసాగిస్తున్నారు.

## సెప్టెంబర్ నెల ఎన్టీఆర్ సామాజిక పెన్షన్లు

# ఆగస్టు 31నే పంపిణీ చెయ్యాలి

**ఎంపీడీవో**



అయినవిల్లి, ఆగస్టు 29 (ఆంధ్రపత్రిక): పెన్షన్లు పంపిణీపై అయినవిల్లి ఎంపీడీవో తాడి శ్రీ వెంకటాచార్య పంచాయతీ కార్యదర్శులు, గ్రేట్ 5 కార్యదర్శులు, సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేసి సెప్టెంబర్ 1న ఆదివారం సెలవు కావడంతో ఒక రోజు ముందుగానే పెన్షన్లు పంపిణీ చేయాలని ప్రభుత్వం నిర్ణయం అని చెప్పినారు. ప్రతి నెలా 1వ తేదీన పంపిణీ చేసే ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను ఈనెల 31వ తేదీనే (శనివారం) పంపిణీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు నేడు ప్రకటన విడుదల చేసింది అని, సెప్టెంబర్ 1వ తేదీన ఆదివారం కావడం, ఆ రోజు ఉద్యోగులకు సెలవు దినం కావడంతో, ఈ నిర్ణయం తీసుకుంది అని, గ్రామాల్లో లేకపోవడం వల్ల సామాజిక పెన్షన్లు ఆగస్టు 31వ తేదీన తీసుకోని వారికి తరువాత పింఛను అందిస్తారు. ఏ కారణం చేతనైనా 31వ తేదీన పెన్షన్లు అందకపోతే సెప్టెంబర్ 2వ తేదీన (సోమవారం) అందరికీ అందించేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు చేసినదని, 30వ తేదీన ఎన్టీఆర్ భరోసా పెన్షన్ బ్యాంకుల నుంచి తీసుకుని ,పెన్షన్లు పంపిణీ చేసే ఉద్యోగస్తులకు సొమ్ము ఇవ్వాలని, 31-08-2024 తేదీ ఉదయం 6 గంటల నుండి ప్రతి ఇంటికి వెళ్లి పెన్షన్ పంపిణీ చేయాలని, మరుసటి రోజు ఆదివారం కావున సోమవారం పూర్తిగా పెన్షన్లు పంపిణీ చేయాలని, పంపిణీ బట్వాడలో ఎవరన్నా నిర్లక్ష్యంగా ఉంటే ప్రభుత్వం నిబంధన మేరకు తగిన చర్యలు తీసుకొనబడతాయని, అందరూ కూడా తమ తమ గ్రామాల్లో పూర్తిస్థాయిలో పెన్షన్ పట్వాడా స్థానిక ప్రజాప్రతినిధులు సమక్షంలో పంపిణీ చేయాలని ఎంపీడీవో శ్రీ వెంకటాచార్య తెలిపినారు. ఈ సమావేశంలో పంచాయతీ విస్తరణ అధికారి వాణిశ్రీ, కార్యాలయం పరిపాలనాధికారి దీక్షితులు, పంపిణీ పర్యక్షణాధికారులు, పంచాయతీ కార్యదర్శులు సచివాలయం సిబ్బంది, పాల్గొన్నారు.

## తెలుగు భాష వారసత్వాన్ని పెంచే

# బాధ్యత విద్యార్థులపైనే ఉంది

**- కౌముది గ్లోబల్ పాఠశాల ప్రిన్సిపాల్ శాంతి మహంతి**



వేపాడ, ఆగస్టు 29(ఆంధ్రపత్రిక):విద్యార్థులు తెలుగు భాష వారసత్వాన్ని పెంచేందుకు పాటుపడాలని కౌముది గ్లోబల్ పాఠశాల ప్రిన్సిపాల్ శాంతి మహంతి తెలిపారు.పట్టణంలో గల కౌముది గ్లోబల్ పాఠశాలలో గురువారం ఉదయం తెలుగు భాషా దినోత్సవ వేడుకలను ప్రిన్సిపాల్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా గిడుగు రామమూర్తి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. విద్యార్థులు ఈ వేడుకలలో పాల్గొని పలు రకాల వేషధారణలతో చూపరులను ఆకట్టుకున్నారు. ఈ తెలుగు భాషా కార్యక్రమం ద్వారా విద్యార్థులు తెలుగు భాషా ప్రాముఖ్యతను గుర్తించడానికి, మాతృభాషపై గౌరవాన్ని, ప్రేమను పెంపొందించుకోవడానికి ఒక మంచి వేదికగా నిలిచిందని ప్రిన్సిపాల్ అన్నారు. అలాగే విద్యార్థులు తెలుగు కవితలు, పాటలు,నాటికలు ప్రదర్శించి బాష పై తమకున్న అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ శాంతి మహంతి మాట్లాడుతూ తెలుగు భాష దినోత్సవం వంటి కార్యక్రమాలు మన పిల్లలకు వారి బాష పై గౌరవాన్ని పెంచుతాయన్నారు.తెలుగు భాషకు ఉన్న గొప్పతనాన్ని విద్యార్థులు తెలుసుకోవాలన్నారు.అలాగే తెలుగు భాష వారసత్వం అనేది ఒక అపారమైన సంపదని ఆమె తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది,విద్యార్థులు,తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## మోడల్ స్కూల్లో వైభవంగా

# తెలుగు భాషా, జాతీయ క్రీడా దినోత్సవాలు



వేపాడ, ఆగస్టు 29 (ఆంధ్రపత్రిక):మండల కేంద్రం వేపాడ శివారు బక్కు నాయుడుపేట గ్రామంలో గల మోడల్ స్కూల్లో పాఠశాల ప్రిన్సిపాల్ రావాడ ఈశ్వరరావు ఆధ్వర్యంలో తెలుగు భాషా దినోత్సవంతో పాటు జాతీయ క్రీడా దినోత్సవాలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా గిడుగు రామమూర్తి పంతులు చిత్రపటానికి పూలాభిషేకం చేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. అదే విధంగా పాటలు,పద్యాల పోటీలతో పాటుగా కథల పోటీలను నిర్వహించి ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రిన్సిపాల్ ఈశ్వరరావు ప్రోత్సకాలను అందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## సోంపురం జడ్పీ హైస్కూల్లో

# ఘనంగా తెలుగు భాషా దినోత్సవ వేడుకలు



వేపాడ, ఆగస్టు 29 (ఆంధ్రపత్రిక):మండలంలోని సోంపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలుగు పండితులు వి.జగన్నాథం ఆధ్వర్యంలో గురువారం తెలుగు భాషా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.అలాగే పీ.డీ ఎస్.గోవిందరావు ఆధ్వర్యంలో జాతీయ క్రీడా దినోత్సవ వేడుకలు వైభవం నిర్వహించారు.ముందుగా గిడుగు రామమూర్తి,ద్యాన్ చంద్ చిత్ర పఠాలకు ప్రధానోపాధ్యాయులు బి.పి.ఏ రాజు ఆధ్వర్యంలో పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్బంగా భువన విజయం అనే నాటకాన్ని విద్యార్థులతో ప్రదర్శింపజేశారు.విద్యార్థులతో టి.ఎల్.ఎం తయారు చేయించారు.అదే విదంగా విద్యార్థులు డిడుగు రామ మూర్తి వేషదారణలో పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది.అదే విదంగా విద్యార్థులకు పలు క్రీడా పోటీలను నిర్వహించి,గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు.ఈ సందర్బంగా ప్రధానోపాధ్యాయులు రాజు మాట్లాడుతూ విద్యార్థులకు తెలుగు భాషా ప్రాముఖ్యత, విలువలను, తెలుగు భాష కీర్తిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# బాధ్యతలు స్వీకరించిన అయినవిల్లి తాసిల్దార్



అయినవిల్లి, ఆగస్టు 29 (ఆంధ్రపత్రిక):అయినవిల్లి మండలం నూతన తహశీల్దారుగా సిహెచ్ నాగ లక్ష్మమ్మ బాధ్యతలు స్వీకరించినారు. గతంలో పనిచేసిన పల్లవి పి.గన్నవరం మండలం బదిలీపై వెళ్లడం జరిగింది. నూతన తాసిల్దార్గా విధులు స్వీకరించిన నాగ లక్ష్మమ్మనీ కార్యాలయం రెవిన్యూ ఇన్స్పెక్టర్ అర్జున్ రావు మరియు సిబ్బంది, గ్రామ రెవెన్యూ అధికారులు, చౌక ధరల డిపోల డీలర్స్, గ్రామ రెవెన్యూ సహాయకులు అభినందనలు తెలిపినారు.

## ఘనంగా తెలుగు భాషా దినోత్సవం,

# జాతీయ క్రీడా దినోత్సవం



ఆగిరిపల్లి, ఆగస్టు 29 (ఆంధ్రపత్రిక):ఆగిరిపల్లి స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో, మండలంలోని చౌప్పరి మెట్ల, సింహాద్రి అప్పారావుపేట, సీతారామపురం గ్రామాలలోని ఎంపీయూపీఎస్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఈరోజు తెలుగు భాషా దినోత్సవం జాతీయ క్రీడా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులకు వారి జీవిత చరిత్రలను గురించి వివరించి ఈ రోజంతా తెలుగులోనే మాట్లాడాలని సూచించారు. మధ్యాహ్నం నుండి ఆటలు పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యా కమిటీ చైర్మన్ పాల్గొన్నారు.

# భావితరాలకు తెలుగు భాష గొప్పతనాన్ని తెలియజేయాలి

**- కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్**



**విశాఖపట్నం, ఆగస్ట్ 29 (ఆంధ్రపత్రిక):**భావి తరాలకు తెలుగు భాష గొప్ప తనాన్ని తెలియజేయాల్సిన బాధ్యత మనందరిపై ఉందని, కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ జిల్లా ప్రజలకు పిలుపు నిచ్చారు. ప్రతి ఇంటిలో అమ్మా, నాన్న పిలుపుతో తెలుగు భాష అమలు కావాలని కలెక్టర్ ఆకాంక్షించారు. గిడుగు వెంకట రామమూర్తి జయంతి వేడుకలు గురువారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ఘనంగా జరిగాయి.

ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి జిల్లా కలెక్టర్ పూలమాలను వేసి నివాళులు అర్పించారు. అనంతరం మాట్లాడుతూ, తెలుగు వాడుక భాషా ఉద్యమ పితామహుడు, నిత్య వ్యవహార భాషలో ఉన్న అందాన్ని తెలియజేసిన మహనీయుడు గిడుగు రామమూర్తి అని కొని యాడారు. గ్రాంథిక భాషలో ఉన్న తెలుగు వచనాన్ని ప్రజల వాడుక భాషలోకి తీసుకు వచ్చిన ఘనత ఆయనదన్నారు. గిడుగు ఉద్యమం వల్ల ఏ కొద్దిమందికో పరిమితమైన చదువు వ్యవహారిక భాషలో సాగి, అందరికీ అందుబాటు లోకి వచ్చిందని కలెక్టర్ గుర్తుచేశారు. తెలుగు భాష పట్ల చేసిన కృషికి గుర్తుగా ఆయన జయంతిని తెలుగు భాషా దినోత్సవంగా జరుపు కుంటున్నట్లు చెప్పారు. రాబోయే రోజుల్లో కూడా తెలుగు భాష గొప్పతనాన్ని భావితరాలకు తెలియ జేసేందుకు మన వంతు కృషి చేయాలని కలెక్టర్ ఆకాంక్షించారు. తొలుత తెలుగు భాషా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి కె.మోహన్ కుమార్, కలెక్టరేట్ పరిపాలన అధికారి కె.వి.ఈశ్వరరావు, వివిధ విభాగాల పర్యవేక్షకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### కేంద్ర మంత్రి రాజ్ నాథ్ సింగ్‌కు
## కలెక్టర్ హరేంధిర ప్రసాద్ స్వాగతం

**విశాఖపట్నం, ఆగస్టు 29 (ఆంధ్రపత్రిక):** విశాఖపట్నం వచ్చిన కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్‌ను, కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్, నగర పోలీస్ కమిషనర్ డాక్టర్ శంఖబ్రత బాగ్చీ, ఐఎన్ఎస్ డేగాలో కలిసి పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికిన వారిలో ఉన్నారు.



## ఘనంగా తెలుగు భాషా దినోత్సవం వేడుకలు



**మునగపాక, ఆగస్టు 29 (ఆంధ్రపత్రిక):**ఏపీ మోడల్ స్కూల్ పాటిపల్లి నందు గురువారం తెలుగు భాషా దినోత్సవం వేడుకలు ఎస్.ఎం.సి మెంబర్స్, ప్రిన్సిపాల్ పీల ఆశ, తెలుగు ఉపాధ్యాయులు శ్రీమతి పెంటకోట పద్మ రాగమని, బుద్ధ దేవ జగదంబ మరియు బోధన బోధ నేతర సిబ్బంది ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమమును పురస్కరించుకొని ఎమ్.ఈ.ఓ లు వేణుగోపాల్, శివ నాయుడు ఆధ్వర్యంలో ఇంటర్మీడియట్ ప్రథమ ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు తెలుగులో వంద మార్కులకు 99 మార్కులు సంపాదించుకున్న 34 మందికి వాళ్ల చేతుల మీదుగా పెద్ద బాలశిక్ష మరియు సర్టిఫికెట్ ఫైల్స్ లను బహుమతిగా ఇవ్వడం జరిగింది. అంతేకాక ఈ రోజున పురస్కరించుకొని తెలుగు విద్యార్థులకు వ్యాసరచన పోటీలు, వక్తృత్వ పోటీలు ,క్విజ్ కాంపిటేషన్ పెట్టడం జరిగింది. అందరికీ బహుమతులను ఇవ్వడం జరిగింది. సాంస్కృతిక కార్యక్రమాలతో ఈ కార్యక్రమం ఘనంగా ముగిసింది.

# వస్తువుల పునర్వినియోగం

**వ్యర్థాల నిర్వహణతో సుస్థిర అభివృద్ధి సాధ్యం..**

**సరికొత్త ఆర్థిక ఫలాలు లభిస్తాయి..**

**యువతకు ఉద్యోగ అవకాశాలు పెరుగుతాయి**

**జాతీయ స్థాయి వర్క్ షాప్‌లో మినిస్ట్రీ ఆఫ్ ఎన్విరాన్‌మెంట్ ఫారెస్ట్, క్లైమేట్ చేంజ్ కార్యదర్శి లీనా నందన్**



**విశాఖపట్టణం, ఆగస్టు 29 (ఆంధ్రపత్రిక):**వస్తువుల పునర్వినియోగం, వ్యర్థాల నిర్వహణతో సుస్థిర అభివృద్ధి సాధ్యమవుతుందని, సరికొత్త ఆర్థిక ఫలాలు చేకూరుతాయని, మినిస్ట్రీ ఆఫ్ ఎన్విరాన్‌మెంట్ ఫారెస్ట్, క్లైమేట్ చేంజ్ కార్యదర్శి లీనా నందన్ పేర్కొన్నారు. భవిష్యత్తులో యువతకు మెరుగైన ఉపాధి అవకాశాలు లభిస్తాయని అన్నారు. దీనికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఊతం ఇవ్వాలని, సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు. 4వ చీఫ్ సెక్రటరీస్ జాతీయ కాన్ఫరెన్స్‌లో భాగంగా గురువారం విశాఖపట్టణంలోని నోవొటెల్ హోటల్లో నిర్వహించిన సర్క్యులర్ ఎకానమీ – పాలసీ టు ఇంప్లిమెంటేషన్ జాతీయ వర్క్ షాప్ లో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. పారిశ్రామిక ప్రోత్సాహకాలు, ఔత్సాహికులకు చేయూత, ఉపాధి కల్పన, నైపుణ్యాభివృద్ధి, డెమోగ్రాఫిక్ డివిడెండ్, వ్యర్థాల నిర్వహణ, వస్తువుల రీసైక్లింగ్, పునర్వినియోగం తదితర అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ క్రమంలో దేశంలోని అన్ని కేంద్రపాలిత ప్రాంతాలు, రాష్ట్రాల నుంచి అధికార ప్రతినిధులు వ్యర్థాల నిర్వహణకు సంబంధించి అవలంబిస్తున్న విధానాలపై సమగ్ర విరాలను అందిస్తూ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ చేశారు. వర్క్ షాప్ లో భాగంగా లీనానందన్ వివిధ అంశాలపై మాట్లాడారు. భవిష్యత్తులో చేపట్టాల్సిన కార్యకలాపాలపై, తీసుకోవాల్సిన నిర్ణయాలపై మేధోపరమైన చర్చ జరగాల్సి ఉందని పేర్కొన్నారు. ఆచరణాత్మకమైన ప్రణాళికలు రచించి వాటిని కొనసాగించాలని, అప్పుడే ఆశించిన ఫలితాలు వస్తాయని అభిప్రాయపడ్డారు. ఉత్పత్తుల వినియోగం, రీసైక్లింగ్, రీయూజ్ అనే కాన్సెప్ట్‌లపై అందరూ ప్రత్యేక దృష్టి సారించాలని హితవు పలికారు. ఈ మూడు అంశాలకు ప్రాధాన్యత ఇస్తూ యాక్షన్ ప్లాన్ రూపొందించాలని, ఆచరించాలని చెప్పారు. వ్యర్థాల నిర్వహణకు సంబంధించి యువతకు శిక్షణ ఇప్పించాలని, సర్టిఫికేషన్ కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. స్థానిక సంస్థలను భాగస్వామ్యం చేస్తూ వస్తువుల పునర్వినియోగం, వ్యర్థాల నిర్వహణను కొనసాగించాలని, వాటి ప్రయోజనాలను వివరిస్తూ అందరిలో అవగాహన కల్పించాలని, భవిష్యత్తులో సరికొత్త ఆర్థిక ఫలాలు అందుకునేలా కార్యాచరణ రూపొందించాలని ఆమె పేర్కొన్నారు. ఎక్కడికక్కడ రీసైక్లింగ్ యూనిట్స్ ఏర్పాటు చేయాలని, క్షేత్ర స్థాయిలో ఉత్తమ ఫలితాలు సాధించేలా కృషి చేయాలన్నారు. వివిధ రాష్ట్రాల్లో ఇప్పటికే అమలు చేస్తున్న ఉత్తమ విధానాలను గుర్తించాలని, అడాప్ట్ చేసుకోవాలని సూచించారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి వేస్ట్ మేనేజ్మెంట్ చేయాలని, తద్వారా ఉత్తమ ఆర్థిక ఫలాలు సాధించాలని పేర్కొన్నారు. ప్రధానంగా ప్రజలను, స్థానిక సంస్థలను భాగస్వామ్యం చేయాలని చెప్పారు. సర్క్యులర్ ఎకానమీ అనే విధానంలో అనుసరించే ప్రక్రియలు, కార్యకలాపాల వల్ల భవిష్యత్తులో యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని ఆమె పేర్కొన్నారు.

**సన్ రైజ్ సెక్టార్లలో 2047 నాటికి ఏపీ టాప్లో ఉంటుంది: కలెక్టర్ హరేంధిర ప్రసాద్**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అనుసరిస్తున్న విధానాలు, పారిశ్రామిక రంగ ప్రోత్సాకాలు, ఇక్కడ యంత్రాంగం చేసే కృషికి ఫలితంగా సర్క్యులర్ ఎకానమీ కాన్సెప్ట్ లో పేర్కొన్న విధానాలు, నిర్దేశిత లక్ష్యాలకు అనుగుణంగా 2047 నాటికి టాప్ స్థానంలో నిలుస్తుందని విశాఖపట్టణం జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ పేర్కొన్నారు. ఇలాంటి జాతీయ స్థాయి సదస్సు విశాఖ వేదికగా నిర్వహించటం గర్వంగా ఉందన్నారు.

**ఉత్తమ విధానాలు అవలంబిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నాం.. జీవీఎంసీ కమిషనర్ సంపత్ కుమార్:**

విశాఖపట్టణం గ్రేటర్ మున్సిపాలిటీ పరిధిలో వ్యర్థాల నిర్వహణ, వస్తువుల పునర్వినియోగంలో ఆధునిక పద్ధతులను అవలంబిస్తున్నామని, ఉత్తమ ఆర్థిక ఫలితాలు సాధిస్తున్నామని జీవీఎంసీ కమిషనర్ పి. సంపత్ కుమార్ పేర్కొన్నారు. జీవీఎంసీ నుంచి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చిన ఆయన స్థానికంగా అమలు చేస్తున్న విధానాలను వివరించారు.

పారిశుద్ధ్య ప్లాంట్ నిర్వహణ, తాగునీటి శుద్ధి నిర్వహణ తదితర ప్రాజెక్టుల వల్ల రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా ఆదాయం పొందుతున్నామని పేర్కొన్నారు.

సర్క్యులర్ ఎకానమీ విధానాలకు అనుగుణంగా భవిష్యత్తులో మరిన్ని కొత్త పనులు, ప్రాజెక్టులు చేపతామని తెలిపారు. సదస్సులో జాయింట్ కలెక్టర్ కె.మయూర్ అశోక్, వివిధ విభాగాల జిల్లా స్థాయి అధికారులు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి ఉన్నతాధికారులు, వివిధ సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ క్రీడల దినోత్సవ వేడుకలు




**అచ్యుతాపురం, ఆగస్టు 29 (ఆంధ్రపత్రిక):**హాకీ మాంత్రికుడు ధ్యాన్ చంద్ జయంతి సందర్భంగా జాతీయ క్రీడల దినోత్సవం వేడుకలు గురువారం ఘనంగా హరిపాలెం జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో క్రీడా పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా గెలుపు గెలుపొందిన విద్యార్థులకు ప్రధానోపాధ్యాయులు శ్రీపాద రవి బహుమతి ప్రధానం చేశారు. అలాగే తెలుగు భాష దినోత్సవం సందర్భంగా విద్యార్థులు వివిధ కవుల వేషధారణలో పాఠశాలకు విచ్చేసి పలు రకాల నాటికలు సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఫిజికల్ డైరెక్టర్ ధర్మిరెడ్డి రాజు, గాంధీ, భాషా, పట్నాయక్, కుమార్, రమణి, హైమావతి అమ్మాజీ నూర్ నీషా విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా మాతృభాషా దినోత్సవం




**ఎ. కొండూరు ఆగస్టు 29 (ఆంధ్రపత్రిక):** ఎ.కొండూరు మండలంలోనిపోలిశెట్టిపాడుజిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం మాతృభాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులకు గిడుగు వెంకట రామమూర్తి పంతులు గారి జీవిత విశేషాలపై వ్యాసరచన పోటీ, తెలుగు అంశాలపై క్విజ్ పోటీ, ఆటల పోటీలు, ఉత్తమ చేతి రాత పోటీ మరియు ఆంగ్ల పదం లేని తెలుగు మాట్లాడే పోటీలను నిర్వహించటం జరిగిందని పాఠశాలప్రధానోపాధ్యాయులు ఎ.రవికుమార్.బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ గిడుగు వెంకట రామమూర్తి పంతులువ్యవహారిక భాష ఉద్యమ పితామహులు అని, సవర భాష అభివృద్ధికి నిఘంటువును రూపొందించారని, వారి కృషి ఫలితంగానే పాఠ్యపుస్తకాలు గ్రాంథిక భాష నుండి వాడుక భాషలోకి ముద్రిస్తున్నారని వారి సేవలను కొనియాడారు. మాతృభాష దినోత్సవం ఘనంగా నిర్వహించిన తెలుగు ఉపాధ్యాయులు ఇందిరా ప్రియదర్శిని , సుధాకర్ ను అభినందించారు. వ్యాసరచన విభాగంలో కె. దీపిక (పదవ తరగతి), ఆంగ్ల పదం లేని తెలుగు మాట్లాడే పోటీ నందు జె. అక్స (8 వ తరగతి), పద్యాల పోటీలలో కీర్తన(7 వ తరగతి), ఆదిత్య (6 వ తరగతి),కె. దీపిక (పదవ తరగతి) ప్రథమ స్థానంలో గెలుపొందారు. వీరికి ఉపాధ్యాయ సిబ్బంది ప్రోత్సాహక బహుమతులు అందించి అభినందించారు అంతకుముందు గిడుగు వెంకట రామమూర్తి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు

## ఉన్నత పాఠశాలలో క్రీడా,తెలుగు భాషా దినోత్సవాలు



**కె.కోటపాడు, ఆగస్ట్ 29 (ఆంధ్రపత్రిక):**ఇక్కడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం తెలుగు వ్యవహారిక భాషా ఉద్యమ పితామహుడు కీ.శే.గిడుగు వెంకట రామ మూర్తి జయంతి సందర్భంగా తెలుగు భాషా దినోత్సవం, హాకీ క్రీడాకారుడు జ్ఞాన్ చంద్ జయంతిని పురస్కరించుకొని జాతీయ క్రీడా దినోత్సవంను పాటించారు. ఈ సందర్భంగా వారి చిత్ర పటాలకు ఉపాధ్యాయులు పూల మాలలు వేసారు. ప్రధానోపాధ్యాయురాలు ఎస్.వి.పద్మావతి అధ్యక్షతన, తెలుగు ఉపాధ్యాయులు మండల మురళీకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో విద్యార్థులకు నిర్వహించిన వివిధ పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందచేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బోకం ఎర్రునాయుడు, మల్లాది కామేశ్వరరావు, పి.నారాయణ, కె.ఈశ్వరరావు, వ్యాయామ ఉపాధ్యాయురాలు ఆర్. లక్ష్మి, బి.వి.రామలక్ష్మి, కె.విజయలక్ష్మి, ఎన్.పద్మావతి, కె.సుజాత తదితరులు పాల్గొన్నారు.

## రాయవరపు శ్రీనుకి ఎమ్మెల్యే నెహ్రూ పరామర్శ



**గోకవరం, ఆగస్టు 29 (ఆంధ్రపత్రిక):** టిడిపి సీనియర్ నాయకులు గోకవరం మండల బీసీ సెల్ అధ్యక్షులు రాయవరపు శ్రీనివాసరావు ఇటీవల అస్వస్థకు గురవ్వడంతో జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ గురువారం సాయంత్రం ఆయనతో మాట్లాడి, క్షేమ సమాచారం అడిగి తెలుసుకున్నారు. గోకవరంలో ఇంటికి వెళ్లిన జ్యోతుల నెహ్రూ రాయవరపు శ్రీను ఆరోగ్య పరిస్థితిపై కొద్దిసేపు ఆయనతో మాట్లాడారు. ఈ కార్య క్రమంలో మండల టిడిపి అధ్యక్షులు మంగరౌతు రామకృష్ణ, సీనియర్ నాయకులు సొసైటీ మాజీ ఛైర్మన్ దాసరి తమ్మన్న దొర, సొసైటీ మాజీ ఛైర్మన్ గాజింగం సత్తిబాబు, మాజీ ఎంపిటిసి పులపర్తి బుజ్జి, టౌన్ కన్వీనర్ పోసిన ప్రసాద్, మండల రైతు అధ్యక్షులు చింతల రామకృష్ణ, గళ్ళ రాము, మండిగ గంగాధర్, బద్దిరెడ్డి బాబి, మింది నరేంద్ర, చోటిశెట్టి గోపీనాథ్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

### జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు
## ఆక్వా రైతులకు అవగాహన సదస్సు




**మొగల్తూరు, ఆగస్టు 28 (ఆంధ్రపత్రిక):**మొగల్తూరు మండల ప్రజా పరిషత్ కార్యాలయము నందు జిల్లా కలెక్టర్ వారి ఆదేశాల మేరకు మత్స్య శాఖ మరియు ఎంపెడా వారి సంయుక్త ఆధ్వర్యంలో ఏపీఎస్ఏడిఏ.అనుమతులు ఎంపేడా ఎన్రోల్మెంట్‌పై అవగాహన సదస్సు బుధవారం ఉదయం ఆక్వా రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. మత్స్యశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ సి.హెచ్. వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఏపీ ఎస్ఎడిఎ అనుమతులు తప్పనిసరి అని, అనుమతులు లేని ఆక్వా రైతులు త్వరితగతిన అనుమతులు పొందాలని కోరారు., ఎంపెడ ఏ.డి.దుర్గారావు మాట్లాడుతూ ఎంపేడ వారు మన జిల్లా నుంచి ఎగుమతి అయ్యే ఆక్వా ఉత్పత్తుల కోసం వారి వద్ద నమోదు చేసుకోవాలని, ధరలు ఆటుపోట్లు, మార్కెట్ పరిస్థితులను ఎప్పటికప్పుడు అంచనా వేసుకుని సాగు చేసుకోవాలన్నారు. ఈ సమావేశంలో మొగల్తూరు మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఉండ్రు బాబ్జి రాజు ఈ సమావేశంలో మొగల్తూరు మండల మత్స్యశాఖ అధికారి, మొగల్తూరు మండలంలోఆక్వా రైతులు మరియు ఆక్వా డీలర్లు, సాగరమిత్రలు, తదితరులు పాల్గొన్నారు.

### తుఫాను కారణంగా అధికారులు
# అప్రమత్తంగా ఉండాలి

**- జివిఎంసి కమిషనర్ పి. సంపత్ కుమార్**



**విశాఖపట్నం, ఆగస్టు-29 (ఆంధ్రపత్రిక):**నగరంలో తుఫాను కారణంగా భారీ వర్షాలు పడుతున్న దృష్ట్యా నగర ప్రజలకు ఎటువంటి ప్రాణ, ఆస్తి నష్టం వాటిల్లకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని, జీవీఎంసీ కమిషనర్ పి.సంపత్ కుమార్ అధికారులను ఆదేశించారు. విశాఖలో విస్తృతంగా వర్షం పడుతున్న దృష్ట్యా నగర ప్రజల ప్రాణాలకు, ఆస్తులకు ఎటువంటి నష్టం వాటిల్లకుండా విభాగాదిపతులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. నగరంలో ప్రస్తుతం భారీ వర్షాలు పడుతున్నందున జీవీఎంసీ అడిషనల్ కమిషనర్-1 పర్యవేక్షణలో జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలోని సిటీ ఆపరేషన్ సెంటర్లో 24 గంటలు కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఇంజినీరింగ్ విభాగాదిపతులు, టౌన్ ప్లానింగ్ అధికారులు, సిబ్బంది సమన్వయంతో కొండవాలు ప్రాంత ప్రజలను అప్రమత్తం చేయాలని, నిరంతరం తాగునీటికి అంతరాయం కలుగకుండా చూడాలని, ఓవర్ హెడ్ ట్యాంకులు, సర్వీస్ రిజర్వాయర్లలో గరిష్ట స్థాయిలో నీటి నిలువలు ఉంచుకోవాలని, నీటి వనరుల వద్ద క్లోరినేషన్ నిర్వహించడం, గెడ్డలు, కాలువలు లలో వ్యర్థాలు నిల్వ లేకుండా చూడాలని, అవాంఛనీయమైన సంఘటనలు జరుగకుండా ముందస్తుగా మ్యాన్ హోల్ పై మూతలు సరిచేయాలని ఆదేశించారు. ప్రజారోగ్యవిభాగాధికారులు కాలువలు శుభ్రం చేసేందుకు తగిన పనిముట్లను సిద్ధం చేసుకోవాలని, ఇంజనీరింగ్, టౌన్ ప్లానింగ్ సిబ్బంది సమన్వయం తో కాలువలు, గెడ్డలు, కల్వర్టులలో వ్యర్థాలు తొలగింపు, ఏ.ఎమ్.ఓ.హెచ్ లు 24 గంటలు పారిశుద్ధ్య సిబ్బంది విధులను పర్యవేక్షించాలని, అంటూ వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు వహించాలని ఆదేశించారు. పట్టణ ప్రణాళిక విభాగం అధికారులు శిధిలవ్యవస్థలో ఉన్న పురాతన ప్రభుత్వ, ప్రైవేట్ భవనాలలో నివశిస్తున్నవారిని గుర్తించి వారి కొరకు యు.సి.డి విభాగం సమన్వయం తో తాత్కాలిక ఆశ్రయాలను, పునరావాస కేంద్రాలను, అనుకూల భవనాలను గుర్తించాలన్నారు. యు.సి.డి అధికారులు, పట్టణ ప్రణాళిక అధికారులతో సమన్వయం చేసుకొని పునరావాస కేంద్రాలను ఏర్పాటు, అలాగే కమ్యూనిటీ హాలు, కళ్యాణ మండపాలను గుర్తించి జోనల్ కమిషనర్ల సహకారం తో విపత్తులు సంభవించినప్పుడు బాధితులను పునరావాస కేంద్రాలకు తరలించాలని, మురికివాడలోని ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ మహిళా సంఘాలతో సమావేశాలను ఏర్పాటు చేయాలన్నారు. మొక్కల విభాగపు అధికారులు చెట్లు కూలిన వెంటనే పవర్ రంపాలతో సిద్ధంగా ఉండి వెంటనే చెట్లు తొలగింపుకు సిద్ధంగా ఉండాలన్నారు. జోనల్ కమిషనర్లు నిరంతరం సంసిద్ధంగా ఉండి వార్డుల వారీగా టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేసుకొని 3 షిఫ్ట్ లలో నిరంతర పర్యవేక్షణలో ఉండాలన్నారు. అలాగే పునరావాస కేంద్రాల వద్ద బాధితులకు ఆహారము, నీరు ఏర్పాటుకు నివాస సంక్షేమ సంఘాల వారి సహకారం తీసుకోవాలన్నారు. సిటీ ఆపరేషన్స్ సెంటర్ లో వచ్చిన ఫిర్యాదులను వెంటనే అధికారులకు తెలియపరిచి తక్షణ చర్యలు తీసుకునేందుకు జోనల్ కమిషనర్లు యు.ఎన్.డి.పి సిబ్బంది సమన్వయంతో సహాయక చర్యలలో నిశితంగా పర్యవేక్షించాలని విభాగాధిపతులకు కమీషనరు విధులను కేటాయిస్తూ రక్షణ చర్యలకు సంసిద్ధం కావాలని ఆదేశించారు. నగర ప్రజలు సహాయక చర్యలు కొరకు జివిఎంసి ప్రధాన కార్యలయం నందు 29.08.2024 నుండి 31.08.2024 వరకు 24 గంటలు కంట్రోల్ రూమును ఏర్పాటు చేయడమైనదని కమీషనరు తెలిపారు.




విజయవాడ స్కైలైన్‌ని ఆవరించిన రంగురంగుల మేఘాలు...



సైబర్ క్రైమ్, రోడ్డు ప్రమాదాలపై అవగాహన ర్యాలీ చేపట్టిన విజయవాడ పోలీసు సిబ్బంది...



## ఎంపాక్స్ కిట్‌ను ఆవిష్కరించిన సీఎం చంద్రబాబు

**అమరావతి, ఆగస్టు 29 (ఆంధ్రపత్రిక):** ఎంపాక్స్ (మంకీపాక్స్) వ్యాధి నిర్ధారణకు ఏపీ మెడ్‌టెక్ జోన్ అభివృద్ధి చేసిన ఆర్టీ–పీసీఆర్ కిట్ 'ఎర్బాఎండీఎక్స్'ను ఏపీ సీఎం చంద్రబాబు ఆవిష్కరించారు. మెడ్‌టెక్ తమ భాగస్వామి ట్రాన్సేషియా డయాగ్నస్టిక్స్ ప్రైవేట్ లిమిటెడ్‌తో కలిసి దీన్ని తయారు చేసింది. ఈ విషయాన్ని సీఎం తెలియజేశారు. మంకీపాక్స్ ఆర్టీ–పీసీఆర్ కిట్.. ప్రపంచవేదికపై 'మేక్‌ఇన్ ఏపీ' ఖ్యాతిని ఘనంగా చాటుతోందన్నారు. ఈ కిట్ తయారీ బృందాన్ని సీఎం అభినందించారు. కిట్‌లోని లయో ఫయలైజ్డ్ కాంపోనెంట్స్ రవాణాకు అనుకూలంగా ఉన్నాయని, అంటువ్యాధుల్ని సమర్థంగా ఎదుర్కోవడంలో ప్రభుత్వ సన్నద్ధతను ఈ కిట్ చాటుతోందని పేర్కొన్నారు.



జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా ర్యాలీ నిర్వహించిన విద్యార్థులు.. పాల్గొన్న మంత్రి రాంప్రసాద్..



## విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాల్సిందే..

- నూజివీడు ట్రిపుల్ ఐటిలో విద్యార్థుల అస్వస్థత
- నాసిరకం ఆహారంతో వాంతులు విరేచనాలు
- ఘటనపై విచారణకు ఆదేశించిన మంత్రి లోకేశ్
- క్యాంపస్‌ను సందర్శించిన మంత్రి పార్థసారథి
- రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి
- బుధవారం రాత్రి 8.15 నుండి 1.30 వరకు క్యాంపస్ మొత్తం విస్తృతంగా తనిఖీ చేసి, విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకుని, అధికారులతో చర్చించిన మంత్రి కొలుసు పార్థసారథి



**నూజివీడు ఆగష్టు, 29 (ఆంధ్రపత్రిక):** ట్రిబుల్ ఐటీలో విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాల్సిందేనని, ఈ విషయంలో ఎటువంటి రాజీ పడే ప్రసక్తే లేదని రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖా మంత్రి కొలుసు పార్థసారథి స్పష్టం చేశారు. స్థానిక ట్రిబుల్ ఐటీలో బుధవారం రాత్రి 8,15 నుండి సుమారు మధ్యరాత్రి 1.30 వరకూ క్యాంపస్‌లోని ఫుడ్ కోర్ట్, మెస్, కిచెన్, ఆహార తయారీకి వినియోగించే పదార్థాలు, వంట పాత్రలు, డైనింగ్ హాల్స్, విస్తృతంగా తనిఖీ చేసి, విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలను మంత్రి అడిగి తెలుసుకున్నారు. అనంతరం సంస్థ డైరెక్టర్, ఫ్యాకల్టీలు, పాలనా సిబ్బందితో చర్చించి సమస్యల పరిష్కారానికి తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి పార్థసారథి మాట్లాడుతూ ట్రిబుల్ ఐటీలో విద్య నభ్యసించి ఎంతో మంది ఉన్నత స్థానాలు పొందారని, ప్రస్తుతం జరుగుతున్న పరిస్థితులను చూస్తే అది గత చరిత్రలాగా మిగిలి పోకుండా ఉండాలన్న ఉద్దేశ్యంతో విద్యార్థుల అనారోగ్య పరిస్థితులకు కారణాలను పరిశీలించవలసిందిగా మంత్రి నారా లోకేష్ తనకు చెప్పారని మంత్రి అధికారులకు తెలియజేసారు. నూజివీడు ట్రిబుల్ ఐటీ రాష్ట్రంలోనే అత్యంత ప్రతిష్టాత్మకమైన విద్యా సంస్థ అని, అటువంటి విద్యా సంస్థ ప్రతిష్టకు ఎటువంటి భంగం కలకుండా చూడాల్సిన బాధ్యత సంస్థ అధికారులపై ఉందన్నారు. ఆహారం నాణ్యత సరిగ్గా లేదని, వంటకు నాణ్యమైన సరుకులు వాడడంలేదని, పురుగులు పట్టిన సరుకులు వాడుతున్నారని, పోష్టికాహారంతో కూడిన మెనూ పాటించడం లేదని, కిచెన్, మెస్ లలో అస్సలు పారిశుధ్యం లేదని, తదితర సమస్యలను విద్యార్థులు మంత్రి దృష్టికి తీసుకువచ్చారని, తన పరిశీలనలో కూడా అది తేలిందని మంత్రి చెప్పారు. వీటిపై ట్రిబుల్ ఐటీ అధికారులతో మంత్రి చర్చించారు. గత ప్రభుత్వం మెస్ చార్జీలను చాలా ఆలస్యంగా చెల్లించినందువల్ల ఎటువంటి పరిస్థితి తలెత్తిందని, మెస్ కాంట్రాక్టర్ నాణ్యమైన భోజనం అందించడం లేదని ఇది సరైన పద్ధతి కాదన్నారు. ట్రిబుల్ ఐటీ క్యాంపస్ లో సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలని, భోజనం నాణ్యత పెంచి, పారిశుధ్య పరిస్థితులు పర్యవేక్షణకు ఒక ప్రత్యేక అధికారిని నియమించాలని మంత్రి సూచించారు. విద్యార్థుల సంఖ్యకు తగ్గట్టుగా మెస్‌లు, డైనింగ్ హాల్స్ పెంచాలని, మెస్, కిచెన్, డైనింగ్ హాల్స్‌లో పారిశుధ్యం పరిశీలించేందుకు విద్యార్థులకు అందించే భోజనం నాణ్యతను, మెనూను, పరిశీలించేందుకు ఫుడ్ టెక్నాలజీ నిపుణులను అవుట్ సోర్సింగ్‌లో నియమించాలన్నారు. ట్రిబుల్ ఐటీలో విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించడం, నిబంధనలు పాటించే విషయంలో ఎటువంటి అలసత్వాన్ని సహించేది లేదని మంత్రి స్పష్టం చేశారు. ట్రిబుల్ ఐటీలో మెస్, కిచెన్లలో పారిశుధ్యం,, వంట సరుకుల నాణ్యత, భోజనం నాణ్యతలను ఇప్పటికే జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారితో



కూడిన బృందం పరిశీలించింది, తానూ కూడా పరిశీలించానని మంత్రి చెప్పారు. విద్యార్థులకు భోజనమును సక్రమంగా అందించని కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలని మంత్రి అధికారులకు సూచించారు. ట్రిబుల్ ఐటీలో నేర నేపథ్యం లోని వారిని నియమించేలా చూడాలని, ఈ విషయంలో పోలీసు శాఖాధికారుల సహకారం తీసుకోవాలని మంత్రి కాలేజ్ అధికారుల కు సూచించారు. దొంగతనాలు వంటి అసాంఘిక కార్యక్రమాలు జరగ కుండా ట్రిబుల్ ఐటీ క్యాంపస్‌లో సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు. ఉపాధ్యాయులు, విద్యార్థుల మధ్య సత్సంబంధాలు ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు ట్రిబుల్ ఐటీలో సమస్యలు పరిష్కారం చేసి, సమూలమైన మార్పులు తీసుకు వస్తామని మంత్రి చెప్పారు.



ప్రకాశం జిల్లాలోని సురారెడ్డిపాలెం వద్ద నున్న ఐఒసి డిపోని కొనసాగించవలసినదిగా ఢిల్లీలో పెట్రోలియం అండ్ న్యాచురల్ గ్యాస్ సెక్రటరీ పంకజ్ జైన్‌ని కలిసి కోరిన ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి..



## తెలుగు భాషను కాపాడతా..

### సీఎం చంద్రబాబు

**విజయవాడ,ఆగస్టు 29 (ఆంధ్రపత్రిక):** మాతృభాషలో అధ్యయనం చేస్తేనే విజ్ఞానం వస్తుందని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. తెలుగుభాషా దినోత్సవం సందర్భంగా విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో ఏర్పాటు చేసిన సభలో సీఎం ప్రసంగించారు."భాషను మరిచిపోతే.. జాతి కనుమరుగు అవుతుంది. కూచిపూడి తెలుగు జాతి వారసత్వ సంపద. కూచిపూడిని కాపాడే బాధ్యతను తీసుకుంటా. పరిజ్ఞానం రావాలంటే మాతృభాషలో ప్రాథమిక విద్య కొనసాగాలి. తెలుగు భాషను కాపాడతామని హామీ ఇస్తున్నా. జీతం కోసం ఆంగ్లం.. జీవితం కోసం తెలుగు నేర్పిస్తాం. 2047 నాటికి దేశంలోనే ఏపీ ప్రథమస్థానంలో ఉండాలని కృషి చేస్తున్నాం. నేను తెలుగు వాడిని అని గర్వంగా చెప్పే రోజు వస్తుంది. జీవో నెంబరు 77పై అధ్యయనం చేస్తాం" అని సీఎం తెలిపారు.

## సాగర్‌కు కొనసాగుతున్న వరద



### 18 గేట్లు ఎత్తి నీటి విడుదల

**నాగార్జునసాగర్, ఆగస్టు 29 (ఆంధ్రపత్రిక):** నాగార్జున సాగర్ ప్రాజెక్టుకు మరోసారి జల ప్రవాహం కొనసాగుతోంది. ఈ క్రమంలో అధికారులు 18 గేట్లను ఎత్తి నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. బుధవారం రాత్రికి సాగర్ వద్ద ఇన్ ఫ్లోలో, అవుట్ ఫ్లోలో 1,94,758 క్యూసెక్కులుగా ఉంది. ప్రాజెక్ట్ పూర్తి స్థాయి నీటిమట్టం 590 అడుగులు కాగా.. ప్రస్తుత నీటిమట్టం 590 అడుగులుగానే ఉంది. జలాశయ పూర్తి స్థాయి, ప్రస్తుత నీటి నిల్వ సామర్థ్యం 312 టీఎంసీలుగా ఉంది. ప్రాజెక్ట్ వద్ద విద్యుత్ కాంతులతో జల ప్రవాహం కనువిందు చేస్తోంది. మరోవైపు, శ్రీశైలం జలాశయంలోనూ వరద కొనసాగుతోంది. అధికారులు 6 గేట్లను ఎత్తి నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. ఇన్ ఫ్లో 3,11,953 క్యూసెక్కులు కాగా.. ఔట్ ఫ్లో 1,81,008 క్యూసెక్కులుగా ఉంది. ప్రాజెక్ట్ పూర్తి స్థాయి, ప్రస్తుత నీటి మట్టం 885 అడుగులుగా ఉంది. పూర్తి స్థాయి, ప్రస్తుత నీటి నిల్వ 215.8070 టీఎంసీలుగా ఉంది. ప్రాజెక్ట్ వద్ద జలకళతో కుడి, ఎడమ జల విద్యుత్ కేంద్రాల్లో విద్యుత్ ఉత్పత్తి కొనసాగుతోంది. విద్యుత్ ఉత్పత్తి అనంతరం 68,807 క్యూసెక్కుల నీటిని దిగువకు వదులుతున్నారు.



ఢిల్లీలోని పార్లమెంట్ భవనంలో ప్రజా పద్దుల కమిటీ చైర్మన్ కెసి.వేణుగోపాల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో పాల్గొన్న కమిటీ మెంబెర్ ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి, ఇతర కమిటీ సభ్యులు



## కన్నయ్య నాయుడుకి కీలక పదవి

**అమరావతి,ఆగస్టు 29 (ఆంధ్రపత్రిక):** జలవనరులశాఖ మెకానికల్ విభాగం సలహాదారుగా కన్నయ్య నాయుడుని నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. ఇరిగేషన్ ప్రాజెక్టుల హైడ్రాలిక్ గేట్లు, హ్యాండ్లింగ్ ఎక్విప్‌మెంట్ విషయాల్లో ఆయన సలహాదారుగా ఉంటారు. ఇటీవలే తుంగభద్ర ప్రాజెక్టు గేట్ ఏర్పాటు ప్రక్రియలో కన్నయ్య నాయుడు కీలకపాత్ర పోషించారు. ఏపీలోని ఇరిగేషన్ ప్రాజెక్టుల గేట్ల విషయమై ప్రభుత్వం ఆం దోళన లో ఉంది. ప్రాజెక్టు గేట్ల మరమ్మతులు సహా గేట్ల నిర్వహణ విషయంలో కన్నయ్య సలహాలను ప్రభుత్వం స్వీకరించనుంది. తుంగభద్ర ప్రాజెక్టు గేట్ బిగింపునకు కన్నయ్య అందించిన సేవలను గుర్తించి సీఎం సన్మానించారు.

Printed and Published by KANCHARLA RAMAIAH on behalf of Nageswara Rao Estates Private Limited,Printed at Jagati Publications Limited, Sakshi Press, SY.No.481, Phase-2, Jawahar Autonagar, Vijayawada-520007 Andhra Pradesh, and Published from D.NO.29-28-34, Dasari vari street, Suryaraopeta,Vijayawada-520002, KRISHNA DISTRICT-ANDHRA PRADESH, Editor : KANCHARLA RAMAIAH. Excutive editor V.VIJAYALAKSHMI. RNI no. 10721/65 Mobile:9849998069, Email:andhrapatrikadaily@gmail.com